నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 8 ఫిబ్రవరి 2019 | హైదరాబాద్

సంపుటి 12 | సంచిక 100

| పేజీలు 12+8+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : తదియ, ఉ. 7.33, పూర్వభాద్ర మ.12.41, వర్జ్యం రా.11.04 నుంచి 12.48 వరకు

రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.44 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా.6.00



కుల ఆధారిత జనగణనకు ప్రధాని మోడీ సై

చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్లు పరిశీలిస్తా : మోడీ

నరేంద్ర మోడీతో భేటీ అయిన సూర్య అధినేత నూకారపు

కుల ఆధారిత జనాభా గణనను చేపట్టడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సుముఖత వ్యక్తంచేశారు. అదే సందర్భంలో చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీ మాదిరిగా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. సూర్య-ఎస్‌పీఆర్ గ్రూప్ అధినేత నూకారపు సూర్యప్రకాశరావు న్యూఢిల్లీలో గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోడీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓబీసీ రిజర్వేషన్లతోపాటు ఇతర బీసీల సమస్యలపై మోడీకి నూకారపు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

- ఓబీసీ, బీసీ సమస్యలపై వినతిపత్రం అందజేత
- క్రీమీలేయర్ నుంచి ఓబీసీలను మినహాయించాలి
- క్రీమీలేయర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి
- కేంద్రంలోని బ్యాక్‌లాగ్ పోస్టులను ఓబీసీలతో భర్తీచేయాలి
- ఇతర వెనుకబడిన తరగతులను ఇతర వెనుకబడిన కులాలుగా మార్చాలి
- మీ డిమాండ్లు సహేతుకంగా ఉన్నాయి
- తప్పకుండా పరిశీలిస్తానని నరేంద్ర మోడీ హామీ

(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): బడుగులు, అణగారిన వర్గాలు, విస్మరించిన, ఇతర వెనకబడిన తరగతులకు చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఓబీసీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. జనాభాను లెక్కించేటప్పుడు కులాలను ప్రాతిపదికగా తీసుకొని శీఘ్రంగా గణన చేపట్టాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల మాదిరిగా ఇతర వెనకబడిన తరగతులను(ఓబీసీ) ఇతర వెనకబడిన కులాలుగా మార్చాలని విజ్ఞప్తిచేశారు. ఓబీసీలకు ఇస్తున్న 27శాతం రిజర్వేషన్లను 52శాతానికి పెంచాలని కోరారు. ఓబీసీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ విధానాన్ని కేంద్రంలో తక్షణం అమలుచేయాలని నూకారపు ప్రధాన మంత్రికి విజ్ఞప్తిచేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలను ఓబీసీలకు రిజర్వుచేసిన 27శాతంలో భర్తీచేయాలని విన్నవించారు. చట్టసభలలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ పదవులకు ఓబీసీ రిజర్వేషన్లను అమలుచేయాలని నూకారపు కోరారు. తాను చేసిన ఈ సూచనలను మానవీయ దృక్పథంతో పరిశీలించి పరిగణనలోనికి తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీని నూకారపు విజ్ఞప్తిచేశారు.



రుణ గ్రహీతలు, రైతులకు శుభవార్త

తగ్గిన వడ్డీ రేట్లు

- 25 బేసిస్ పాయింట్లు తగ్గిన రెపో రేటు
- వ్యవసాయ రుణాల పరిమితి పెంపు
- హామీ లేని వ్యవసాయ రుణాల పరిమితి పెంపు నిర్ణయం
- రూ.లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంపు
- ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు నోటీసులు
- రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి
- 2019-20 జీడీపీ వృద్ధి 7.4 శాతం
- ద్రవ్యోల్బణం 3.4 శాతానికి లోపే
- అంచనా వేసిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

6లో

రాజకీయాలు ప్రజల కోసమే

- ఈ పదవి కావాలని ఆశించలేదు
- సత్తెనపల్లిని స్వచ్ఛనపల్లిగా మార్చా
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా
- సభాపతిగా చిత్తశుద్ధితో బాధ్యతలు నెరవేర్చా
- సభ్యులంతా హాజరైతేనే సభకు సార్థకత
- ప్రతి సమావేశానికీ ముందు ప్రతిపక్షం హాజరు కావాలని కోరా
- ఈ అంశంలో అధికార, ప్రతిపక్ష ఆరోపణలకు నేను సమాధానం చెప్పలేదు
- కోటప్ప కొండ, తారకరామ సాగర్ అద్భుతమైన ప్రాజెక్టులు
- అందరూ వీటిని ఆదర్శంగా తీసుకోవాలి
- 'సూర్య' ప్రత్యేక ఇంటర్వ్యూలో శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు



వానాకాలం నాటికి

ఎస్ఆర్ఎస్పీ జలాలు

- 14.40 లక్షలకు సాగునీరు అందాలి
- జూన్‌నాటికే కాల్వలు, తూముల నిర్మాణం
- అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిం ఈ ఏడాది వర్షాకాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 14.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి అనువుగా జూన్ నాటికే కాల్వలు, తూముల నిర్మాణం, లైనింగ్ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మేడిగడ్డ బ్యారేజి నుంచి ఈ వర్షాకాలంలో నీటిని ఎత్తిపోయడం ప్రారంభమవుతుందని ఆ నీటిని మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాములకు తరలిస్తామన్నారు. ఈ రెండు డ్యాముల్లో కలిపి 50 టిఎంసిల నిల్వ సామర్థ్యం ఉంటుందని, ఆ నీటితో ఎస్.ఆర్.ఎస్.పి. కాల్వల ద్వారా అన్ని చెరువులను నింపాలని ఆదేశించారు. ప్రాజెక్టుల ద్వారా నీళ్లొస్తున్నాయి, పనులు చేయడానికి నిధులిస్తున్నాం, అయినా పంట పొలాలకు నీరందించకుంటే పాపం చేసిన వారమవుతామని సిఎం వ్యాఖ్యానించారు. ఎస్.ఆర్.ఎస్.పి. ఆయకట్టు పరిధిలోని ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, సిఎస్



స్పీకర్ పోచారం తల్లి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్

ఎస్.కె.జోషి, సిఎంఓ కార్యదర్శి స్మితా సభర్వాల్, ఓఎస్డి శ్రీధర్ దేశ్ పాండే, నీటి పారుదల ఇ.ఎన్.సి.లు మురళీధర్, అనిల్ కుమార్, నాగేందర్, సిఇలు శంకర్, శ్రీనివాస్ రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపిలు జె.సంతోష్ కుమార్, సీతారామ్ నాయక్, ఎమ్మెల్యేలు ఈటల రాజెందర్, డి.ఎస్. రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బాల్క సుమన్, సుంకె రవిశంకర్, సంజయ్ కుమార్, కోరుకంటి చందర్, కల్వకుంట్ల మిగతా 6లో



మేమొస్తే తలాక్ బిల్లును ఉపసంహరిస్తాం



- కేవలం ఐదు నిమిషాలే చర్చకు సిద్ధమా?
- మోడీకి రాహుల్ గాంధీ సవాల్
- దేశ భద్రత, రాఫెల్ డీల్‌పై చర్చకు సిద్ధమా?
- 56 అంగుళాల ఛాతీ ఉందని మోడీ చెప్పుకున్నారు
- మోడీ పిరికివాడనే విషయాన్ని నేను గుర్తించాను

6లో

రెండో రోజు ఈడీ ముందుకు వాద్రా

- న్యూఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారణ
- ఐదు గంటలకు పైగా సాగిన ప్రశ్నల వర్షం
- ప్రశ్నలకు జవాబులను రాయించుకున్న అధికారులు
- 40కి పైగా ప్రశ్నలకు సమాధానాలు



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు చావు దెబ్బ

- 10 మందిని కాల్చిచంపిన భద్రతా బలగాలు
- బీజాపూర్‌లోని బైరాన్‌గఢ్‌లో ఘటన
- గాలిస్తుండగా ఎదురుపడ్డ మావోలు
- 11 తుపాకులు, భారీగా మందుగుండు స్వాధీనం



అంతే ఇంతే



ధైర్యవంతులెవరో వచ్చే ఎన్నికల తర్వాతే తేలుతుందంటున్నారు.


బీసీలకు కాంగ్రెస్ ప్రాధాన్యం

31 డీసీసీ అధ్యక్ష పదవుల్లో 12 బడుగులకు

- బీసీ కులాల అభ్యర్థులకు పెద్దపీట
- బ్రాహ్మణ 2, ఎస్సీ 2, ఎస్టీ 2, వెలమ 1, కమ్మ1, రెడ్డిలు 9, ముస్లిం 1, 3మహిళలు
- సంగారెడ్డి డీసీసీ అధ్యక్షపదవి జగ్గారెడ్డి సతీమణికి




హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్టాన వర్గం తెలంగాణాలోని 31 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను పీసీసీ నియ మించింది. గత ఏడాదికాలంగా నాన్చుతూ వ చ్చిన అధిష్టానవర్గం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని డీసీసీ అధ్యక్షులను నియామకానికి శ్రీకారం చుట్టింది. డీసీసీ అధ్యక్షుల నియామకంలో సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకు న్నారు. గతంకంటే అధికంగా డీసీసీ అధ్యక్షుల ఎంపికలో బీసీలకు పెద్దపీట వేయారు. ఏకంగా 12మంది బీసీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజిక వర్గాలను పరిశీలిస్తే బ్రహ్మణ.2, ఎస్సీ 2,ఎస్టీ 2,వెలమ 1,కమ్మ1, రెడ్డిలు 9, ముస్లీం 1, 12మంది బీసీలున్నారు. ఈసారి డీసీసీ అధ్యక్షులుగా 3మహిళలు నియమించారు. ఇందులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణిని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తే, మరో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భార్యను భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలిగా మిగతా 6లో



దేవుడే మిమ్మల్ని కాపాడాలి

- మాతోనే ఆడుకుంటారా?
- సీబీఐ నాగేశ్వరరావుపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ఏకే శర్మను బదలీ చేయవద్దని చెప్పినా బదలీ చేస్తారా?
- మా ఆదేశాలను కాదని కేంద్రం ఎలా బదలీ చేస్తుంది?
- కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారు
- వివరణ ఇవ్వాలన్న ధర్మాసనం





న్యూఢిల్లీ : సీబీఐ మాజీ తాత్కాలిక డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావుపై సుప్రీం కోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము ఇచ్చిన ఉత్తర్వులను ఖాతరు చేయకుండా తమతోనే ఆడుకుంటారా అంటూ కన్నెర్రజేసింది. దేవుడే మిమ్మల్ని కాపాడాలని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బీహార్‌లోని షెల్టర్ హోమ్స్‌లో బాలికలపై జరిగిన అత్యాచారాల విచారణకు సంబంధించిన పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు... కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని అంటూ, దీనిపై వివరణ ఇవ్వాలని నాగేశ్వరరావును ఆదేశించింది. కేసు మిగతా 6లో

అత్యంత విషమంగా మధులిక

హైదరాబాద్, మేజర్‌న్యూస్: బర్కత్‌పురాలో ప్రేమోన్మాది పాశవికదాడిలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థిని మధులిక పరిస్థితి అత్యంత విషమంగా ఉందని యశోదా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. నిన్నటికన్నా గురువారం రోజు ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నా.. ఇంకా ఆందోళనకరంగానే ఉందని, మరో 48 గంటలు గడిస్తేకానీ పరిస్థితి గురించి చెప్పలేమని యశోదా ఆస్పత్రి వైద్యులు గురువారం వెల్లడించారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై మధులికకు చికిత్స అందిస్తున్నామని, ఆమె మెదడుకు తీవ్ర గాయాలయ్యాయని, ఆమె కొంత కుదుటపడిన తర్వాత బ్రెయిన్ సర్జరీలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆమె శరీరంపై 14 బలమైన కత్తి పోట్లు ఉన్నాయని తెలిపారు. (పుర్రె చీలిపోయి.. నరాలు తెగిపోయి..)బుధవారం ఆస్పత్రికి తరలించే సమయానికి ఆమె పల్స్‌రేటు పడిపోయిందని, బీపీ లెవెల్స్ కూడా తక్కువగా ఉన్నాయని వైద్యులు చెప్పారు. భరత్ విచక్షణారహితంగా పొడిచిన కత్తిపోట్లకు బాధితురాలి తలపై భాగంలో పుర్రె రెండుగా చీలిందని, మెదడులోకి కీలక నరాలు తెగిపోయాయని వైద్యులు వెల్లడించారు. అంతర్గత రక్తస్రావం ఎక్కువగా ఉందని, మెడపై కూడా తీవ్రమైన గాయం ఉందని చెప్పారు. దవడపై, రెండు చేతుల మణికట్లపై రెండు సెంటీమీటర్ల మేర గాయాలు ఉన్నాయని, ఎడమ చేవేలు పూర్తిగా తెగిపోయిందని చెప్పారు. రక్తస్రావం ఆగి, బీపీ, పల్స్‌రేట్.. సాధారణ పరిస్థితికి వచ్చిన తర్వాతే ఆమెకు సర్జరీ చేస్తామని చెప్పారు.

పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు : మరోవైపు ఈ కేసు దర్యాప్తులో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మధులికపై దాడి చేయడానికి రెండు రోజులముందే భరత్ పక్కా ప్లాన్ రూపొందించుకున్నాడని పోలీసులు తమ దర్యాప్తులో కనుగొన్నారు. ఇందుకోసం బర్కత్‌పురాలో కొబ్బరిబోండం కొట్టే కత్తిని అతను దొంగిలించి.. తల్లిదండ్రులకు కనిపించకుండా ఇంట్లోనే ఆ కత్తిని దాచి పెట్టాడని పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం ఒంటరిగా నడుచుకుంటూ వస్తున్న మధులికపై అదను చూసి భరత్ దాడి చేశాడు, దాడి అనంతరం తిరిగి తన ఇంట్లో ఎక్కడ నుంచైతే కత్తి తీశాడో అక్కడే దాచి పెట్టాడని పోలీసులు గుర్తించారు.

మాకు న్యాయం జరగలేదు : మధులిక తల్లిదండ్రులు

మరోవైపు జనవరి 7నుంచీ తమ కూతురును భరత్ వేధిస్తున్నాడని, అతని వేధింపులపై షీ టీమ్స్ కౌన్సిలింగ్‌ను ఆశ్రయించినా తమకు న్యాయం జరగలేదని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భరత్ బాబాయి మాజీ పోలీసు ఉద్యోగి అని, అందుకే భరత్‌కు అనుకూలంగా కౌన్సిలింగ్ చేశారని వారు ఆరోపిస్తున్నారు.

గిట్టుబాటు ధర లభించక కష్టాల్లో పసుపు రైతు

- ఏటేటా పెరుగుతున్న పంట ఖర్చు
- ఏటేటా క్షీణిస్తున్న ధరలు
- పసుపుబోర్డు ఏర్పాటుతోనే రైతాంగానికి మేలు
- బోర్డు ఏర్పాటు కోసం ఎంతో కృషి చేస్తున్న ఎంపీ కవిత



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టి, తొమ్మిది నెలలు కష్టపడి పంట పండిస్తున్న పసుపు రైతుకు కన్నీరే మిగులుతోంది. పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్నా ధర క్రమంగా పతనమవుతోంది. అదేం విచిత్రమో కానీ, పంట సాగు ఖర్చు ఏటేటా పెరుగుతుంటే, ధర మాత్రం దిగజారుతుండడం పసుపు రైతుల్ని కలవరపెడుతోంది. పదేళ్ల క్రితం పసుపు క్వింటాల్ ధర రూ.16 వేలు ఉంటే, ప్రస్తుతం రూ.6 వేలకు మించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వాల నుంచి మద్దతు లేకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం నష్టపోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పసుపు సాగు కోసం రైతులు పెడుతున్న పెట్టుబడులు ఏటేటా పెరుగుతున్నా పంటకు ఆశించిన ధర లభించక రైతులు తీవ్ర నష్టాలను మూటగట్టుకుని, అప్పులపాలవుతున్నారు. పదేళ్ల క్రితం అంటే 2009లో పసుపు ధర రూ. 12 వేల నుంచి రూ.16 వేల వరకు పలికింది. ప్రస్తుతం మార్కెట్‌లో పసుపు ధర కనిష్ఠంగా రూ.4 వేలు, గరిష్ఠంగా రూ.6 వేలు పలుకుతోంది. ఈ పదేళ్లలో పంట సాగు వ్యయం రెట్టింపు కాగా, అదే స్థాయిలో పెరగాల్సిన ధర 60 శాతం మేర దిగజారి పోవడం విశేషం. ఎకరా విస్తీర్ణంలో పసుపు సాగుకు రైతులకు రూ. 1.20 లక్షలకు పైగా పెట్టుబడి పెడుతున్నారు. అయితే, ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం రైతులకు పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదు సరికదా వారు చేస్తున్న శ్రమకు ఫలితం లభించడం లేదు.

డిమాండ్ ఉన్నా ధర సున్నా

వాస్తవానికి పసుపు పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. పసుపు ఉత్పత్తులను వివిధ రకాల ఔషధాలు, కాస్మోటిక్స్, ఆహార పదార్థాల్లో వినియోగిస్తుంటారు. దీంతో పసుపు పంటకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. పసుపు పంట దేశ వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లోనే పండిస్తారు. అందులో నిజామాబాద్ జిల్లాలోనే ఎక్కువగా పంట సాగవుతుంది. బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో పసుపు ఎక్కువగా పండిస్తుంటారు. అయితే, మార్కెట్‌లో పసుపు ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా రైతుకు మాత్రం మద్దతు ధర దక్కడం లేదు. ఎకరా విస్తీర్ణంలో సాగుకు రూ. 1.20 లక్షలకు పైగా ఖర్చు చేస్తుంటే ఆ పెట్టుబడి కూడా రావడం లేదని రైతాంగం వాపోతున్నారు. పసుపు ధర క్వింటాల్‌కు కనీసం రూ.10 వేలు ఉన్నా లాభాలు రాకపోయినా, పెట్టుబడితో పాటు శ్రమకు ఫలితం దక్కుతుందని రైతులు పేర్కొంటున్నారు.

పసుపుబోర్డే ఏర్పాటే మార్గం

పసుపు రైతులకు గిట్టుబాటు ధర లభించాలంటే పసుపు బోర్డు ఏర్పాటే మార్గమంటున్నారు. ఈమేరకు నిజామాబాద్ ఎంపీ కవిత తనవంతు కృషి చేస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఆమె కేంద్రంతోపాటు, దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి చర్చించారు. నిజామాబాద్ జిల్లా పసుపు రైతుల్ని ఆదుకునేందుకు కవిత చేస్తున్న కృషి ఫలించి, స్థానిక పసుపు బోర్డు ఏర్పాటైతే గిట్టుబాటు ధర లభిస్తుందన్న ఆశాభావాన్ని స్థానిక పసుపు రైతులు వ్యక్తం చేస్తున్నారు.

మోడీ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



అమరావతి,సూర్యబ్యూరో: ప్రధాని మోదీ ఈ నెల 10న గుంటూరుకు రానున్న సందర్భంగా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం ఆయన గుంటూరులోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ గుంటూరులో మోదీ పర్యటనకు సంబంధించిన హోర్డింగ్‌లను ఏర్పాటు చేస్తుంటే మంత్రి లోకేశ్ కార్యాలయం నుంచి బెదిరింపులు రావటం దారుణమన్నారు. మోదీ పర్యటనను అడ్డుకునేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా బహిరంగ సభను విజయవంతం చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తుంటే డ్రామాలు ఆడటం దురదృష్టమని కనీసం ప్రధానికి స్వాగతం పలకలేని స్థితిలో సీఎం చంద్రబాబు ఉండటం సిగ్గు చేటని కన్నా విమర్శించారు. గుంటూరులో జరగబోయే బహిరంగ సభలో దేశానికి, రాష్ట్రానికి ఏం చేశామనేది ప్రధాని తన ప్రసంగంలో వివరిస్తారని కన్నా తెలిపారు.

స్పీకర్ పోచారానికి సీఎం కేసీఆర్ పరామర్శ



కామారెడ్డి : బాన్సువాడ మండలం పోచారంలో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరామర్శించారు. పరిగె తల్లి పాపవ్వ(107) మంగళవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నిన్న ఆమె అంత్యక్రియలు జరిగాయి. ఇవాళ సీఎం కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్‌లో బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బాన్సువాడ చేరుకుని అక్కడున్నంచి రోడ్డుమార్గం ద్వారా పోచారం వెళ్లారు. అనంతరం పోచారం నివాసం చేరుకున్న సీఎం కేసీఆర్.. స్వర్గీయ పాపవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన వారిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ, ఎంపీ కవిత, మండలి చైర్మన్ స్వామిగౌడ్, మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, గణేశ్ గుప్తా తదితలున్నారు.

తెలంగాణలో కూటమి మనుగడ ప్రశ్నార్థకమేనా ?



- అసెంబ్లీ ఎన్నికల తరువాత ఎవరి దారి వారిదే
- కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, టీజేఎస్ నేతల ఎడమొహం పెడమొహం
- టీడీపీతో పొత్తును విభేదిస్తున్న టి.కాంగ్ నేతలు
- లోక్‌సభ ఎన్నికలలో ఒంటరిపోరే మేలంటున్న నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల ఐక్యత ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికల సమయంలో పొడిచిన పొత్తు మరో ఎన్నికల వరకు కొనసాగే అవకాశం లేదనే చర్చ తెరమీదకు వస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగి రెండు నెలలు గడచినా ప్రజాకూటమి సమావేశం ఇప్పటి వరకూ జరగకపోవడంతో జోరుగా ఈ చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీతో కలసి పోటీ చేయటంతో భారీ మూల్యమే చెల్లించుకో వాల్సి వచ్చిందని భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇదే విషయాన్ని రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేయడంతో...కూటమి భవిష్యత్ ఏంటనే చర్చ జరుగుతోంది. దీంతోపాటుగా ఆయా పార్టీల నేతలు చేస్తున్న కామెంట్లు సైతం కూటమి భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేస్తున్నాయమని అంటున్నారు. ప్రజాకూటమి పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, టీజేఎస్ నేతలు ప్రస్తుతం ఎడమొహం పెడమొహంగానే వ్యవహరిస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా బలనిరూపణ కోసం కూటమి పార్టీలు విడి విడిగానే పోటీ చేసాయి. ప్రజాకూటమిలోని భాగస్వామ్య పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు జరగలేదని నాలుగు పార్టీలు భావిస్తున్నాయి. అందుకే రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పొత్తులపై ఎవరూ ఆసక్తి చూపటం లేదు. ప్రజాకూటమికి చైర్మన్ గా ఉన్న కోదండరాం కూడా జాతీయ స్థాయిలో జరిగిన ఒకటి రెండు సమావేశాల్లో పాల్గొనడం మినహా రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకూ ఇతర పార్టీల నేతలను కలవలేదు. కూటమి సమావేశం ఏర్పాటు చేయాలనే ప్రస్తావన కూడా జరగలేదు. ఈ సమావేశం అసలు జరుగుతుందా లేదా అనే అంశంపై కూడా ఎవరూ స్పష్టతనీయటం లేదు. తెలుగుదేశం పార్టీతో పొత్తు వల్లే తమకు నష్టం జరిగిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారంపై టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ స్పందిస్తూ ఎవరి అభిప్రాయం వారిదన్నారు. లోక్ సభ ఎన్నికల గురించి తమ పార్టీలో ఇంకా చర్చ జరగలేదని చెబుతున్నారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులకు సంబంధించి చంద్రబాబు నుంచి ఎటువంటి ఆదేశాలు లేవని వివరించారు. కాంగ్రెస్ నేతల ఫిర్యాదు నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి స్పందిస్తూ లోక్ సభలో కూటమి పార్టీల మధ్య పొత్తులు ఉంటాయో లేదో చెప్పలేమని అన్నారు. ఈ నెల 10 వ తేదీ తర్వాత దీనిపై పార్టీలో చర్చిస్తామన్నారు. వామపక్ష పార్టీల మధ్య ఐక్యత అవసరమేనని అందుకు తమ పార్టీ జాతీయ స్థాయిలో కూడా కృషి చేస్తున్నదని స్పష్టం చేశారు. పొత్తులు ఉన్నా లేకున్నా తమ పార్టీకి బలం ఉన్న ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గాల్లో రెండు స్థానాల్లో పోటీ చేస్తామని చాడ వెంకటరెడ్డి చెబుతున్నారు.

హైదరాబాద్‌కు జయరాం కేసు బదలీ



హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధి: ప్రముఖ ఎన్నారై చిగురుపాటి జయరామ్ చౌదరి హత్య కేసు ఏపీ పోలీసుల నుంచి హైదరాబాద్‌కు బదిలీ అయ్యింది. ఇటీవల జూబ్లిహిల్స్ పోలీసులకు పద్మ శ్రీ ఫిర్యాదు చేశారు. ఏపీ పోలీసులు న్యాయం చేయలేదని తెలంగాణ పోలీసులే కేసు దర్యాప్తు చేయాలని చిగురుపాటి సతీమణి పద్మ శ్రీ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. గురువారం రాత్రికి జూబ్లిహిల్స్ పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. కాగా.. కేసు బదిలీకావడంతో హైదరాబాద్ సీపీ కార్యాలయంలో ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. కేసు బదిలీకావడంతో హైదరాబాద్ సీపీ కార్యాలయంలో ఎలా ముందుకెళ్లాలి.? ఎవర్ని విచారించాలి..? అనే విషయాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా ఎస్పీ నుంచి జయరామ్ హత్యకేసు డైరీని అందుకున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ కేసులో లభించిన సాక్ష్యాధారాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

కేసు దర్యాప్తు అధికారిగా బంజారాహిల్స్ ఏసీపీ శ్రీనివాస్‌ను నియమించామని సీపీ చెప్పారు. పద్మ శ్రీ ఫిర్యాదు ఆధారంగా స్టేట్‌మెంట్ రికార్డు చేసి కొత్త కేసు రిజిస్టర్ చేసి.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు. మరీ ముఖ్యంగా పద్మశ్రీ ఫిర్యాదులో ఉన్నవారందర్నీ విచారిస్తామని సీపీ మీడియాకు వివరించారు. మాపై పద్మశ్రీకి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అంజనీకుమార్ చెప్పుకొచ్చారు.

నాయిూ బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సమాజానికి సేవ చేస్తున్న నాయిూ బ్రాహ్మణుల వృత్తికి ఆటంకం కలుగకుండా రక్షణ కల్పించాలని తెలంగాణ నాయిూ బ్రాహ్మణ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు చైతన్యపురిలో సంఘం నాయకులు నర్సింగ్, దయానంద్, చిట్టిబాబు, మల్లేష్,జి. అశోక్ తదితర సంఘం నాయకులు మాట్లాడుతూ బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతరులు తమ వృత్తికి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను తుంగలో తొక్కి నాయిూ సామాజిక వర్గానికి ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బ్యూటీ పార్లర్లు, సెలూన్ల పేరుతో ఇప్పటికే బడా బడా పారిశ్రామికవేత్తలు తమకు ఉపాదిగా ఉన్న వృత్తిని..దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ జంట నగరాల్లో సెలూన్ షాపుల మధ్య కనీసం 300ఫీట్ల దూరం ఉండాలని రాష్ట్ర సంఘం నిర్ణయించిందని, అందుకు భిన్నంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు సెలూన్ ప్రక్కనే మరో సెలూన్ షాపును ప్రారంభిస్తున్నారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు చైతన్యపురి కాలనీలోని సెలూన్ షాపులను బంద్ చేస్తున్నామని, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నాయిూ సామాజానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రోడ్డు భద్రత-సామాజిక బాధ్యత

రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ కృష్ణప్రసాద్, టీఎస్ ఆర్టీసీ ఎండీ సునీల్ శర్మ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మానవ తప్పిదం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనల్ని పాటిస్తూ అవగాహనతో డ్రైవింగ్ చేయడం ఉత్తమమని రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ, టీఎస్ ఆర్టీసీ సంయుక్తాధ్వర్యంలో గురువారం కళాభవన్‌లో రోడ్డు భద్రతా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ సునీల్ శర్మతో కలిసి కృష్ణప్రసాద్ ప్రమాద రహిత డ్రైవర్లకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రతా నిబంధనల్ని తప్పక పాటించినట్లైతే ప్రమాదాల నేటను గణనీయంగా తగ్గుతుందన్నారు. ప్రమాద రహిత ప్రయాణానికి టిఎస్ ఆర్టీసీ ప్రయాణీకుల పట్ల ఎంతో నమ్మకాన్ని చూరగొన్నదన్నారు. గత నాలుగేళ్లలో ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, అతి వేగం ప్రమాదాలను నివారించేందుకు మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రమాదాల రేటును తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండురంగా నాయక్, ఎం.రవీందర్, సి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ ఎంపీగా పోటీ చేస్తా : కోమటిరెడ్డి

నల్గొండ: త్వరలో నల్గొండ ఎంపీగా పోటీచేస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల అభినందన సభలో కోమటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. నల్గొండ నుంచి తనను ఎంపీగా గెలిపించే బాధ్యత మీదేనని సూచించారు. సర్పంచ్‌గా ఓడిపోయిన వారు మనోధైర్యం కోల్పోవద్దన్నారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం గ్రామజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టి నిధులు మాత్రం ఇవ్వలేదని ఆరోపించారు. అంతేకాకుండా కేంద్రం నుంచి గ్రామాలకు వచ్చే నిధులను కూడా పక్కదోవ పట్టించారని విమర్శించారు. ఈసారైనా ప్రభుత్వం నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

జగ్గన్న తగ్గుదలకు కారణమేంటీ !


- టీఆర్ఎస్ అంటేనే నిప్పులు
- ప్రస్తుతం టీఆర్ఎస్‌పై సాఫ్ట్
- రాష్ట్ర రాజకీయాల్లో విస్తృత చర్చ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముక్కుసూటి మనిషిగా...ఎదైనా నిక్కచ్చితంగా మాట్లాడుతాడంటూ పేరున్న కాంగ్రెస్ పార్టీలో మాస్‌లీడర్‌గా ఉన్న జగ్గారెడ్డి (తూర్పుజయప్రకాశ్‌రెడ్డి) తాజా వ్యవహారంపై...ఆయన మాటల తీరుపై రాష్ట్ర రాజకీయాల్లో విస్తృత చర్చ కొనసాగుతున్నది. టీఆర్ఎస్ అంటేనే నిప్పులు చెరిగే ఆయన... మెత కవైఖరి అవలంభిస్తున్నారా? ఆయన స్వరం ఎందుకు మారింది? సాఫ్ట్‌గా మాట్లాడటం వెనక మర్మమేంటి? టీఆర్ఎస్‌లోకి వెళ్తున్నారా? అంటూ రాష్ట్ర రాజకీయపార్టీలు, ప్రజల్లో చర్చకొనసాగుతున్నది. రాజకీయాలపై, నేతలపై ఎప్పటికప్పుడు హాట్‌హాట్ కామెంట్స్ చేస్తూ ఎప్పుడూ వార్తల్లో ఉండే వ్యక్తి జగ్గారెడ్డి. కేసీఆర్‌తో ఢీ అంటే ఢీ అన్న నేత, తాను చెప్పదలచుకున్న విషయాన్ని నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టినట్లు చెబుతారనే పేరుంది. ఇంతటి స్పీడున్న ఆయన ఇటీవల సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కాస్త వెనక్కితగ్గుతూ మాట్లాడంతోపాటు టీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా, ముఖ్యంగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడనని ప్రకటించిన ఆయన మనసులో ఉన్న మర్మమేమిటని ఇటు కాంగ్రెస్‌తో పాటు అటు టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైతం గుసగుసలాడుకొంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో, గత రెండు రోజుల కింద మీడియాతో ఇష్టాగోష్టిలో సైతం కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచిన ఆయన కాంగ్రెస్ అధిష్టానవర్గంపై కూడా ఆరోపించిన విషయం విధితమే!. ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్‌తో కయ్యం కన్నా..దోస్తానా చేస్తేనే నియోజకవర్గం అభివృద్ధి సాధించుకోవచ్చన్న నెపంతోనే కేసీఆర్ కుటుంబంపై ఆయన సాఫ్ట్‌గా మాట్లాడుతున్నాడని ఆయన అనుచరులు అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి గులాబిబాస్‌కు అనుకూలంగా మాట్లాడుతున్న జగ్గారెడ్డికి గులాబీ బాస్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే జగ్గన్న కారెక్కడం ఖాయమంటూ గత రెండు మాసాలుగా చర్చకొనసాగుతున్నది. పార్టీపై కొంత అసతృప్తిగా ఉన్న జగ్గారెడ్డిని శాంతింపచేయడంతో పాటు ఆయన కారు ఎక్కకుండా ఉండేందుకే ఆయన భార్య నిర్మలను సంగారెడ్డిడీసీసీ అధ్యక్షురాలిగా నియమించినట్లు భోగట్టా...!


వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం హర్షనీయం

- రైతుల పట్ల ఆర్‌బిఐ ప్రకటనను స్వాగతిస్తున్నాం
- రూ.1 లక్ష నుంచి రూ.1.60 లక్షలకు పెంచడం అభినందనీయం
- కేంద్రప్రభుత్వానికి, ఆర్‌బిఐకి బీజేపీ తెలంగాణ శాఖ ధన్యవాదాలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలోపెట్టుకొని చిన్న, సన్నకారు రైతులకు హామీ అవసరం లేకుండా ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ. 1.60లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించడం పట్ల బిజెపి తెలంగాణ శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు ప్రైవేట్ రుణాలు తీసుకోకుండా ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ రైతాంగం తరపున బిజెపి రాష్ట్ర శాఖ ఆర్బీఐకి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తోంది. కాగా..5 ఎకరాలలోపు సాగుభూమి ఉన్న రైతులను ఆదుకునేందుకు ఏడాదికి రూ.6 వేలు ఇచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ప్రవేశ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. దేశ రైతాంగానికి భరోసా కల్పించేందుకు ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని కొంతమంది ఉద్దేశపూర్వకంగానే తక్కువ చేసి చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ తమ ప్రచార ప్రసార సాధనాల ద్వారా తప్పుడు వార్తలు వార్చి ప్రజలను గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర. వాస్తవానికి ఈ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిపై విధివిధానాలు ఇప్పటి వరకు రూపొందించనే లేదు. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు, దేశవ్యాప్తంగా అర్హులైన రైతుందరికీ ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శుల అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి వచ్చి ఇక్కడి అధికారులతో చర్చించారు. అయితే ఈ పథకాన్ని తక్కువ చేసేలా కేంద్రం నిబంధనలను రూపొందిస్తుందన్నట్టు మీడియాలో కథనాలు రావడం ఆక్షేపనీయం. టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ రాష్ట్ర రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రభుత్వ అధికార వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ అర్హులైన రైతులకు కూడా ఈ పథకం వర్తించదన్న దుష్ప్రచారాన్ని లేవనెత్తుతోంది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలను రాష్ట్రంలో పక్కదారి పట్టిస్తోన్న ప్రయత్నాలను రాష్ట్ర బిజెపి శాఖ ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తోంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్నీ తెలంగాణలో అమలు చేయడం లేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఎరువుల పైన, విత్తనాల పైన, వ్యవసాయ యాంత్రీకరణ పైన, సూక్ష్మ సేద్యం పైన, ట్రాక్టర్లపైన సబ్సిడీలిస్తూ రైతును ఆదుకుంటోంది. దీనికి అదనంగా తాజాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని ప్రవేశపెట్టి రైతులకు మరింత ఉపశమనం కలిగించింది. కేంద్ర నిధులతో అమవుతున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా చెప్పుకోవడం దురదృష్టకరం. పంచాయతీరాజ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కుదించి టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది. దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసి రాజ్యాంగవిరుద్ధంగా వ్యవహరించింది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.1,15,000 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులను ఏం చేశారో చెప్పాని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బిజెపి డిమాండ్ చేస్తోంది.

జనసేన అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ వి.పొన్ రాజ్ నియామకం



అమరావతి,సూర్యబ్యూరో: జనసేన పార్టీ అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుడిగా డాక్టర్ వి.పొన్ రాజ్ ని నియమించారు. గురువారం ఈ మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్ రాజ్ ని అభినందించారు. అనంతరం పవన్ కల్యాణ్ ఆయన మాట్లాడుతూ, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ కు పొన్ రాజ్ అడ్వయిజర్ గా ఉండే వారని, అలాంటి వ్యక్తిని తమ పార్టీ అడ్వయిజరీ కౌన్సిల్ సభ్యుడిగా ఉండటం తనకు ఆనందాన్ని ఇస్తోందని అన్నారు. పవన్ కల్యాణ్ ని కలవడం తనకు చాలా సంతోషంగా ఉందని పొన్ రాజ్ అన్నారు. ఏపీపై ఉన్న ఆయన విజన్ ని చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. కేవలం, రాష్ట్రమే కాకుండా దేశం అభివృద్ధి చెందాలన్న ఆలోచన పవన్ ది అని, నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్న పవన్ తో కలిసే పనిచేస్తానని అన్నారు.

'వాహ్! మార్కెట్ యార్డు అద్భుతం'



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సిద్దిపేటలో సుమారు 20 కోట్ల వ్యయంతో సమీకృత మార్కెట్ బిల్డింగ్‌ను నిర్మించగా, మాజీమంత్రి హరీష్‌రావు బుధవారం ప్రారంభించారు. మార్కెట్ యార్డు ఫోటోలను ఆయన సామాజిక వేదిక ట్విట్టర్‌లో పోస్టు చేయగా, దానిపై నేడు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మార్కెట్ యార్డ్ అద్భుతంగా ఉన్నదని హరీశ్‌ను కేటీఆర్ మెచ్చుకున్నారు. సమీకృత మార్కెట్‌ను సుందరంగా తీర్చిదిద్దినందుకు ఇవే నా కాంప్లిమెంట్స్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. సిద్దిపేటలో సమీకృత మార్కెట్ యార్డును సీఎం కేసీఆర్ ఆలోచనలకు తగినట్టుగా నిర్మించినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకే చోట కూరగాయలు, మాంసాన్ని విక్రయించేందుకు భారీ మార్కెట్‌ను అత్యాధునికంగా నిర్మించారు. ప్రపంచస్థాయి వసతులతో మార్కెట్‌ను తీర్చిదిద్దారు. అనతికాలంలోనే సిద్దిపేట స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. బుధవారం మాజీ మంత్రి హరీశ్‌తో పాటు స్థానిక కలెక్టర్ కృష్ణభాస్కర్‌లు సమీకృత మార్కెట్‌ను ప్రారంభించారు.



హోం మంత్రిని చేస్తానంటే వద్దనా !

ఎన్‌టిఆర్ గారు నన్ను హోంమంత్రిని చేసేటప్పుడు నేనువద్దన్న నేను తిరిగి వైద్య వృత్తి ప్రాక్టీస్ చేసుకొంటా అన్నా. 1976లో నేను ప్రాక్టీసు ప్రారంభించా. 1983లో రాజకీయాల్లోకొచ్చా. అప్పుడు నేను తిరిగి వైద్య వృత్తి చేస్తానని ఎన్‌టిఆర్‌తో అన్నా. ఆయన నన్ను ఆశ్చర్యంగా చూశారు. ఈ పదవుల కోసం నాపై ఎన్నో ఒత్తిళ్ళు తెస్తున్నారు. పిలిచి పదవులిస్తే వద్దంటాడేంటితను అంటూ ఎన్‌టిఆర్ గారు నావైపు ఆశ్చర్యంగా చూశారు. అలాగే ఇప్పుడు చంద్రబాబు కూడా నన్ను స్పీకర్‌గా చేశారు. నేను స్పీకర్ అవుతానని గానీ స్పీకర్‌గా చేస్తారు అని గానీ నేను అనుకోలేదు. ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాలనేది నా బాధ్యత. అయితే ఏదో చేసేసి, గందరగోళం సృష్టించేసి పదవులు దక్కించుకోలేదు.

ఫలాన మంత్రి పదవి కావాలని మీకు అనిపించిందా ?

లేదు... అలా ఎప్పుడూ అనిపించలేదు. నేను ఇప్పటి వరకు చేపట్టిన మంత్రి పదవులన్నీ కీలకమైనవే. హోం, రెవిన్యూ, పంచాయతీరాజ్, సివిల్ సప్లయ్, రూరల్ డెవలప్‌మెంట్, హెల్త్ ఇలా అన్నీ కీలకమైన పదవులే చేశాను. ఇలా ఏది ఇచ్చిన నా బాధ్యత నిర్వర్తించాను.

స్పీకర్‌గా మీరు ప్రజలకు ఇచ్చే సందేశం ఏమైనా ఉంది ?

స్పీకర్‌గా అనే కంటే ఒక రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తిగా విభజన అనంతరం సమస్యల్లో ఉన్న రాష్ట్రం, కేంద్రం, పక్కరాష్ట్రం సహకరించని పరిస్థితుల్లో రాష్ట్రంవుంది. ఈ పరిస్థితుల్లో డెవలప్‌మెంట్ ఉంది. ఈ అభివృద్ధిని ప్రజలు కాపాడుకోవాలి. వాటిని కాపాడుకోవాలంటే మరోసారి సీఎంగా చంద్రబాబే రావాలి. అభివృద్ధి, సంక్షేమం ఇంకా ఏదైనా బాబు వస్తేనే మెరుగ్గా ఉంటుంది. అసలు 2014లో చంద్రబాబు గెలిచిందే ఆయన అభివృద్ధి చేస్తారన్న భావన ప్రజల్లో ఉండటంవల్లే. ఇప్పుడు ఇంకా ఎక్కువ.

నా రాజకీయాలు అన్నీ ప్రజల కోసమే



ఈ పదవి కావాలని ఆశించలేదు • సత్తెనపల్లిని స్వచ్ఛనపల్లిగా మార్చా

• వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా • సభాపతిగా చిత్తశుద్ధితో బాధ్యతలు నెరవేర్చా • సభ్యులంతా హాజరైతేనే సభకు సార్థకత • ప్రతి సమావేశానికీ ముందు ప్రతిపక్షం హాజరు కావాలని కోరా • ఈ అంశంలో అధికార, ప్రతిపక్ష ఆరోపణలకు నేను సమాధానం చెప్పలేదు • కోటప్ప కొండ, తారకరామ సాగర్ అద్భుతమైన ప్రాజెక్టులు • అందరూ వీటిని ఆదర్శంగా తీసుకోవాలి • 'సూర్య' ప్రత్యేక ఇంటర్వ్యూలో శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు

కోడెల శివప్రసాద రావు.. తెలుగు రాష్ట్రాలలో ఈ పేరు వినని వారుండరు. మూడున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నవ్యంధ్ర ప్రదేశ్‌కు తొలి శాసన సభాపతిగా వ్యవహరిస్తున్నారు. నేనేనాడూ ఏ పదవీ ఆశించలేదు. నాకీ పదవి కావాలని కోరుకోలేదు. వచ్చిన అవకాశాన్ని విడిచిపెట్టలేదు. 1983లో ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు ఆయన కోరిక మేరకు కోడెల ప్రత్యక్ష రాజకీయాలలోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి తనదైన ముద్రను వేస్తూ వస్తున్నారు. అభివృద్ధిపై కూడా ఆయనది చెరగని ముద్రే. సత్తెనపల్లి నియోజకవర్గంలో కోడెల చేపట్టిన కార్యక్రమాలు ఎమ్మెల్యేలందరికీ ఆదర్శనీయం. శాసన సభ చివరి సమావేశాలను పురస్కరించుకుని సూర్య ఎగ్జిక్యూటిక్ ఎడిటర్ సుబ్రహ్మణ్యం వివిఎస్ కూచిమంచికి కోడెల ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. తన మనసులోని మాటలను వెల్లడించారు. శాసన సభలో సభ్యుల తీరు నుంచి వివిధ అంశాలను ఆయన స్పృశించారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తాననీ, తన రిటైర్మెంట్ తరవాతే తన కుమారుడు రాజకీయ ప్రవేశం చేస్తారనీ అన్నారు. ఆ ముఖాముఖి వివరాలు యథాతథంగా...



పదవి గురించి.. ఎదురైన సవాళ్ళ గురించీ చెప్పండి : ప్రస్తుతం నేను నిర్వహిస్తున్న పదవి భిన్నమైనది. 35ఏళ్ళ పాటు వివిధ పదవులలో పనిచేశాను. ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు సేవచేసే అవకాశం నాకు దక్కింది. ఈ పదవి లో ఉన్నవారికి కోపతాపాలనూ, ఆవేశకావేశాలనూ ప్రదర్శించేందుకు అవకాశ ముండదు. పక్షపాతానికి అసలే తావుండదు. నిస్వార్థంగా పనిచేయాల్సిన పదవి ఇది. పార్టీకి అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. సభ్యులలో వివిధ టెంపర్‌మెంట్స్ ఉన్నవారుంటారు. అందరినీ సమానంగా చూస్తూ, బాధ్యతలను నెరవేర్చాల్సి ఉంటుంది. అప్పుడే ఆ పదవికి గౌరవం తెచ్చిపెట్టినవారమవు తాము. నాకూ మచ్చ తేకుండా ఉంటుంది. శాసన సభకు సైతం విలువ వస్తుంది. శాసన సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నాకు సాలా సంతో షంగా ఉంది. సభా వ్యవహారాలపై నాకు క్షుణ్ణమైన అవగాహన ఉంది కాబట్టి నేను చిత్తశుద్ధితో నా బాధ్యతలను నెరవేర్చాను. ముఖ్యమంత్రి దగ్గర నుంచి అంతా నాకు సహకరించారు. టైమివ్వడం లేదనీ, పక్షపాతంగా వ్యవహరిస్తున్నా ననీ నాపై ఆరోపణలు వచ్చాయి. ఇందుకు నా సమాధానం ఒక్కటే.. రికార్డులు చూసి, నిర్ణయానికి రండి అనేది. పార్టీకి ఉన్న సభ్యుల దామాషా ప్రకారం సమ యాన్ని కేటాయించడం పరిపాటి. నేను ప్రతిపక్షాలకు ఎక్కువ ప్రాధాన్యతని చ్చాను. ఒకే రోజులో నేను 40మందికి మాట్లాడే అవకాశమి చ్చాను. ఫిబ్రవరి ఆరో తేదీనే ఇది జరిగింది. సాధారణంగా ఇంతమందికి సభలో మాట్లాడే అవకాశం ఒకే రోజులో రాదు. ప్రతిపక్ష సభ్యులు సభలో ఉన్నప్పుడు వారికే ఎక్కువ అవకాశమిచ్చాను. ప్రతిపక్ష సభ్యులకు ఆ హక్కుంటుంది. వారికి హక్కు ఇవ్వడం వల్ల ప్రభుత్వం చేసే తప్పిదాలు ప్రజల దృష్టికి వెళ్ళే అవకాశముంటుం దనేది నా అభిప్రాయం. ప్రభుత్వానికి సూచనలూ, సలహాలూ ఇస్తే బాగుంటుం దని నేను వారికి అవకాశాన్నిచ్చాను. అయినా వారు నన్ను కొన్ని విషయాల్లో అపార్థం చేసుకున్నారు. వారి అపార్థానికి నేను కారణం కాదు. ఇలా శాసన సభాపతిగా ఐదేళ్లు ఐదు నిముషాల్లా గడిచిపోయాయి. నా బాధ్యతను సక్రమంగా నెరవేర్చాననుకుంటున్నాను. రాజకీయ నాయకుణ్ణే అయినప్పటికీ, శాసన సభాపతిగా అసెంబ్లీలో అడుగు పెట్టే సమయంలో ఒక రాజ్యాంగబద్ధ పదవి చేపట్టాననే స్పృహతో మెలిగాను. అలాగే నేను పనిచేశాను కూడా.

స్పీకరుగా నాకు అందరూ సహకరించారనే అనుకోవాలి : శాసన సభలో పూర్తి సంఖ్యలో సభ్యులు హాజరైతేనే దానికి సంపూర్ణత, పవి త్రత చేకూరుతాయి. అర్థవంతంగా ఉంటుంది. ప్రతిపక్ష సభ్యులు హాజరుకాక పోవడం పట్ల బాధ పడ్డాను. ప్రతి అసెంబ్లీ సమావేశానికి ముందు వారు వచ్చేలా నా ప్రయత్నం నేను చేశా. ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డిగారితో మాట్లాడడానికి ప్రయత్నించా. ఆయన అందుబాటులోకి రాలేదు. ఆయన కార్యదర్శి మాట్లా డారు. తరవాత మాట్లాడిస్తానన్నారు. ముఖ్యమైన శాసన సభ్యులతో మాట్లా డాను. సభకు రాక పోతే నాకు అసంతృప్తిగా ఉంటుంది. రాకపోవడం వారికి అసమంజసం. వారిని ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి పొమ్మని. శాసన సభలో మాట్లాడమని. సమస్య లపై ప్రభుత్వాన్ని నిలదీయమని. ఇదంతా మీరు కోల్పో తున్నారని చెప్పారు. అన్ని అసెంబ్లీలు నిబంధనావళికి అనుగుణంగానే సాగుతాయి. వాటికి భిన్నంగా ఏమీ చేయం. పార్టీ మారి కొంతమంది వచ్చారు. వారిపై వేటువేయండి అని కోరతారు. వేటువేయడానికి సంప్రదాయాలు కొన్నుంటాయి. రూల్సూ ఉంటాయి. మిగిలిన అసెంబ్లీలు, పార్లమెంటులో ఇలాంటి సంఘటనలు న్నాయా అని పరిశీలిస్తాం. వాటిని పరిగణనలోకి తీసుకుంటాం.

ప్రతిపక్ష సభ్యులు దాదాపు 5 లేదా 6 సభల బట్టి సభకు హాజరుకావడం లేదు. మూడుసార్లు వరుసగా స్పీకర్ అనుమతి తీసుకోకుండా అసెంబ్లీకి రాక పోతే, వాళ్ళు అనర్హులైపోతారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీకి రాని ప్రతిపక్ష సభ్యుల్ని డిస్క్వాలిఫై చేయమని అధికార సభ్యులు అడుగుతున్నారు. అసెంబ్లీకి రానివాళ్ళు జీతాలెలా తీసుకుంటారు? అలవెన్సులు ఎలా పొందుతారు అని కూడా అధికార పక్ష సభ్యులు నిలదీస్తున్నారు. వీటికి నేను సమాధానం చెప్పలేదు.. అలాగే.. ప్రతిపక్ష సభ్యులు అడిగిన దానికీ నేను జవాబు చెప్పలేదు.

స్పీకరు సీట్లో కూర్చున్నంత కాలం నేను అందరికీ సమానం. నాకూ అందరూ సమానమే. ఎవరి ఆరోపణలకి సమాధానం చెప్పాలి. ఎవరికి వారికి విచక్షణ ఉండాలి. ఇదే సభలో నేను అనుసరించిన విధానం.

నియోజవర్గం ఆదర్శం : నేను రెండు నియోజకవర్గాలకి ప్రాతినిధ్యం వహించాను. ఒకటి సత్తెనపల్లి, రెండు నర్సరావు పేట. ఇప్పుడు సత్తెనపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. నేను స్థిరపడింది నర్సరావుపేటలో. వైద్యుడిగా ప్రాక్టీస్ చేసింది అక్కడే. ఆ పట్టణంతో నాకు నలభై సంవత్సరాల అనుబంధముంది. సత్తెనపల్లిలో పుట్టి, పెరిగాను. నర్సరావుపేట శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు సత్తెనపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. ఇప్పుడు సత్తెనపల్లికి ప్రాతినిధ్యం వహిస్తూ నర్సరావుపేటలో అభివృద్ధికి కృషి చేస్తున్నా.

స్పీకర్‌గా నా విధివిధానాలు ఒకెత్తు. దానికి కేటాయించగా మిగిలిన విధిసమయాన్ని నియోజకవర్గం అభివృద్ధిపై పెడుతున్నా. అసెంబ్లీ సమావేశాలైపోతే.. ఎక్కువ సమయమే ఖాళీ చిక్కుతుంది. ఈ సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనేక పనులు చేశా. అందులో అత్యంత ప్రధానమైనది. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకుని, మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టా. అనుకోకుండా నాకు ఇదొక అవకాశంలా కలిసొచ్చింది. సత్తెనపల్లి మొత్తాన్ని స్వచ్ఛంగా మార్చేశా. డబ్బులుంటే ఎవరైనా టాయిలెట్లు కట్టిస్తారు. ప్రజలతో వీటిని నిర్మింపజేయడం అనే బృహత్తర కార్యక్రమాన్ని నేను విజయవంతంగా చేయించా. అంతకు ముందు కూడా మరుగుదొడ్లు నిర్మించారు. అవేమయ్యాయో ఎవరికీ తెలీదు. ఎంతమంది వాడారో తెలీదు. ప్రస్తుతం నియోజకవర్గంలో 93శాతం ప్రజలు మరుగుదొడ్లను వినియోగిస్తున్నారు. తద్వారా మిగిలిన వారూ అలవాటు చేసుకున్నారు. యుటిలైజేషన్ అనే ప్రక్రియ అందరిలోనూ మార్పు తెచ్చింది. ఒక ప్రజా ప్రతినిధిగా ఈ కార్యక్రమం విజయవంతం కావడం నాకెంతో సంతృప్తినిచ్చింది. దీనితో పాటు స్వర్గపురి. స్మశాన వాటిక నిర్మాణం. ప్రపంచంలో ఎక్కడా కూడా నేను చేసినట్లుగా స్మశాన వాటికను ఎక్కడా నిర్మించలేదని గర్వంగా చెబుతున్నా. సొంత మనుషులు చనిపోతే గతంలో స్మశానానికి వెళ్ళడానికి బంధువులే భయపడేవారు. బరియల్ గ్రౌండ్‌ను ఒక ఉద్యానవనంలా తీర్చిదిద్దడం వల్ల వారిలో ఆ బెరుకుదనం పోయింది. ఆహ్లాదకరమైన వాతావరణం దీనికి కారణం. సత్తెనపల్లికి వచ్చేవారు ఒక సారి స్వర్గపురిని కూడా చూసొద్దామని వెడుతున్నారు... మారిన కల్చర్‌కు ఇదొక ఉదాహరణ. తెలుగు ప్రజలు ఎక్కడున్నా కూడా అందర్నీ ఇది ఆకర్షించింది. మన ఊళ్ళలో కూడా స్మశానాలను ఇలాగే రూపుదిద్దాలనే ఆకాంక్ష ఎన్ఆర్ఐలలో మొదలైంది. వీటితో పాటు ఊళ్ళలో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సదుపాయ.. ఇలా మౌలిక సౌకర్యాలన్నింటినీ ఏర్పాటుచేశాను. ఇళ్ల



నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాను. ఎక్కడికెళ్ళినా విమర్శలుంటాయి. నా నియోజకవర్గం అందుకు అతీతమేమీ కాదు. కానీ నేను చేపట్టిన అభివృద్ధి పనులను అందరూ అంగీకరించారు. అందరూ నావైపే ఉన్నారు. అభివృద్ధి చేయలేదని ఎవరూ అనలేరు. నా నియోజకవర్గానికి వచ్చిన వైయస్ఆర్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల నేతలు నేను చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకి విరాళాలు కూడా ఇచ్చారు. సహకరిస్తామని చెప్పారు. దీనికి కారణం ఆ ధనం ఊరంతటికీ ఉపయోగపడుతుందనే నమ్మకం.

సత్తెనపల్లిలలో చేపట్టిన ఎన్టీఆర్ విగ్రహం ప్రాజెక్టు తారకరామ సాగర్, నర్సరావుపేటలో కోటప్పకొండ ప్రాజెక్టును ప్రముఖంగా చెప్పాలి. విజయవాడలో నేను నిర్వహించిన నేషనల్ ఉమెన్ పార్లమెంట్ కాన్ఫరెన్స్ కూడా నేను చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలను చేశాను.

సత్తెనపల్లిలో పెద్ద చెరువుంది. 50, 60 ఏళ్లుగా దీనిని పూర్తిగా విస్మరిం చారు. నా హయాంలో ఆ చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టాను. సాగర్‌నుంచి నీళ్లు పంపాం. బోట్ షికారు ఏర్పాటుచేశాం. టాంక్‌బండ్ మాదిరిగా అభివృద్ధి చేశాం. వావిలాల గోపాల కృష్ణయ్య ఘాట్ అనేది ఎక్కడా లేదు. వావిలాల గారు చనిపోయినప్పుడు నేను, చంద్రబాబుగారు వెళ్లాం. అప్పుడే అక్కడ వావిలాల ఘాట్ ఒకటి అభివృద్ధి చేయాలనుకుంటున్నాం అని చెప్పాం. అక్కడ చిన్న ఒక సమాధి కట్టారు. ఇది జరిగి 20 సంవత్సరాలయ్యింది. దీని గురించి పట్టించుకున్నవాళ్లు లేరు, అడిగినవాళ్లు లేరు. ఇప్పుడు పార్కు ఉన్నచోట దాదాపు 130 ఇళ్లు, కరెంటు లేకుండా, బురదతో చాలా చెత్తగా ఉండేది. ఇప్పుడు వాళ్లందరికీ పక్కా ఇళ్లు కట్టించి, ఆ ప్రదేశాన్ని పూర్తిగా శుభ్రం చేశాం. అక్కడ మొత్తం పార్కు అభివృద్ధి చేశాం. అక్కడ ఉన్న సమాధి, దాని చుట్టుపక్క ప్రాంతమంతా బాగుచేశాం. వావిలాల ఘాట్ అని పేరు పెట్టాం. పూర్తిగా ఏడెకరాల తోటను ఎన్‌టిఆర్ గార్డెన్ అన్నాం. అక్కడే ఆయన విగ్రహం పెట్టి, పర్యాటక ప్రాంతంగా రూపొందించాం. దీనిని గురించి విమర్శింస్తు వారు ఇంతవరకు ఆ ప్రాంతాన్ని చూడలేదు. సంవత్సరానికొకసారి కనపడి పోతారేమో కాని, ఒక్కరు కూడా నా దగ్గరకు వచ్చి వావిలాల ఘాట్ పెడదాం అని అడిగినవారు లేరు. ఆ సమాధిని సైతం పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని పూర్తిగా బాగుచేశాం. వాకింగ్ ట్యాంక్‌బండ్‌లా మారుస్తున్నాం.

వావిలాల గారంటే నాకు చాలా గౌరవం. నన్ను గుర్తుపట్టి బాగా మాట్లాడేవారు.

నియోజకవర్గాలను మీ మాదిరిగా అభివృద్ధి చేయమని మీ మంత్రులెవరికైనా సలహా ఇచ్చారా? అందరూ వచ్చి చూస్తూనే ఉన్నారు. టాయిలెట్స్ కట్టి చూపించాక అందరిలోనూ మార్పు వచ్చింది. అందరూ వచ్చి చూసి, చెబుతున్నారు. వారి మీద ఒత్తిడి పెరుగుతోంది. స్మశానాల ఆధునీకీకరణకి ఇప్పుడు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారు. ఇంతకుముందు ఎవ్వరూ అడగలేదు. ఇవ్వాళ కేసీఆర్ మాట్లాడుతున్నారు స్మశానాలు కట్టమని. నేను కోటప్ప కొండను అభివృద్ధి చేశా. దీనిని స్ఫూర్తిగా తీసుకుని కొండవీడు కోటను బాగు చేస్తున్నారు. ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ మంచిదే కదా. నేను చేపడుతున్న అభివృద్ధి పనులు ఆదర్శంగా మారడం నాకు ఆనందంగా ఉంది. నేను ఎన్ని రోజులు పదవిలో ఉన్నానన్నది అనవసరం. ఎంత డబ్బుందనేది అంతకంటే అనవసరం. ఆ డబ్బుతో ఏం చేస్తున్నామనేదే అవసరం.

మిమ్మల్ని చూసి మీ నియోజక వర్గ ప్రజలు ఏమనుకుంటున్నారు? : నేను చెప్పేది పూర్తిగా వాస్తవమే అని నేను అనను. ఎందుకంటే నేను అందరికీ ఒక వైద్యుడిగా పరిచితుడిని. నన్ను స్పీకర్ అని అనరు, మంత్రిగారు అని కూడా అనరు. ఎం.ఎల్.ఏ అని కూడా అనరు. మా డాక్టరుగారు అంటారు. అది నాకు వినసొంపుగా ఉంటుంది. ఇప్పుడు నా గురించి మీకు అర్థమై ఉంటుంది. ఎవరు నా గురించి ఎలా మాట్లాడినా, నేను ఏమీ చేయనిదే నాకు ప్రజలు ఓట్లు వేయరు. వాళ్లలో వారికి వైరుధ్యాలు ఉండొచ్చు. నా గురించి కూడా ఉండొచ్చు, పార్టీతో వైరుధ్యాలు ఉండొచ్చు, ఏది ఎలా ఉన్నా, అభివృద్ధినీ, కఠోర శ్రమను గమనించాలి. నేను రోజుకి కనీసం 17 నుంచి 18 గంటలు పనిచేస్తాను. ప్రతి రాత్రి ఆత్మ విమర్శ చేసుకుంటాను. ఈ రోజు నేనేం చేశానని బేరీజు వేసుకుంటాను. ఊరికే కూర్చోలేం కదా, మనం ఏదో ఒక పనిచేయడానికే పుడతాం కదా. పని చేయడం నాకు వ్యసనం. **అది నాకు ప్యాషన్.**

మీడియా గురించి... అందులో వచ్చే సంచలన వార్తల గురించి : అసెంబ్లీలో ఏదైనా ఒక చిన్న విషయం జరిగిందంటే, వెంటనే... చేస్తారు. గవర్నర్‌గారిని చంద్రబాబుగారు కలవలేదుట, వీరిద్దరికీ మధ్య విభేదాలు, ఇలాంటి సంఘటనలు... మరుసటిరోజు వచ్చేసరికి, అవేమీ ఉండవు, ఇద్దరూ ఒకే వేదిక మీద కూర్చుంటారు, అసెంబ్లీకి సంబంధించి ఈ రకమైన వార్తలు రాయొచ్చా, దీనిని ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటారా?

అందరికీ సెల్ఫ్ రెగ్రెషన్ ఉండాలి. రాసేది, చేసేది సరైనదా కాదా అని మీకుండాలి. ఎంఎల్ఏలు అందరూ ఎంఎల్ఏలే. కొంతమంది బాగా పనిచేస్తుంటారు, ఇంకోసారి ఎన్నికవుతారు, లేదంటే ఓడిపోతారు. మీడియా దీనికి భిన్నం. వాస్తవాలు రాసి బాగా ఆకట్టుకుంటే పేపర్‌ని ఎక్కువ మంది చూస్తారు. లేకపోతేచూడరు, అంతే. వాళ్లు సెన్సేషన్ కోసం చేస్తున్నారని బాధ అనిపిస్తుంది. అటువంటి వారికి స్వయం నియంత్రణ ఉండాలి. నేను ఏమి సలహా ఇవ్వగలను. రాజ్యాంగంలో మీడియా అనేది నాలుగో స్తంభం. ఆ స్తంభం ఎలా ఉండాలనేది వారికి వారుగా తెలుసుకోవాలి, ఆలోచించుకోవాలి. చాలా చక్కగా రాసేవారు ఉన్నారు, చక్కగా విశ్లేషణ చేసి రాసే వారు ఉన్నారు. వార్తను వార్తగా రాయడం వేరు, వార్తను విశ్లేషించి రాయడం వేరు, ఇందులో అన్నీ ఉంటాయి. ఓవరాల్‌గా సోషల్ మీడియా చాలా భయంకరంగా తయారయ్యింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో కూడా వార్తల్లో సెన్సేషన్ చేస్తున్నారు. ఒక వ్యక్తి చనిపోతే, రోజంతా ఆ చనిపోయిన వ్యక్తి గురించి ఏం చెప్తారు, దాని వల్ల ఉపయోగం ఏంటి, ఒక కోడలికి అన్యాయం జరిగింది, ఆ అన్యాయం గురించి 24 గంటలూ ఏం చెప్తారు. కన్‌సెప్షన్ కన్నా, సెన్సేషన్‌కే మీడియా ప్రాధాన్యం ఇస్తోంది. డిస్ట్రక్షన్ అనడం కంటె సెన్సేషన్ అనాలి. బురద రాజకీయాలు. తప్పు చేస్తే రాస్తే ఇబ్బంది లేదు, అటు పక్క మిర్చి, ఇటు పక్క ఉప్పు మసాలా వేసి చేయడం అవసరమా అనిపిస్తుంది.

మీడియాలో ఇండియా టుడే వంటివి చూస్తే అర్థమవుతుంది. ఏదైనా చూస్తే పవిత్రంగా ఉంటుందో, అటువంటిది చూస్తారు ప్రజలు. హిందూకి ఉన్న డిమాండ్ ఇంకోదానికి ఉండదు కదా, వార్తని వార్తగా, వార్తని పవిత్రంగా చూడాలి. తప్పు చేస్తే రాయండి, అంతే, నన్ను గురించి ఒక పేరా చెడ్డగా రాశారనుకోండి, అది కాదయ్యా ఇది నిజం అని నేను చెప్తాను, ఆ కౌంటర్ మీరు ఎంత వేస్తున్నారు, ఆరోపణలు మొదటి పేజీలో, కౌంటర్ లోపలి పేజీల్లో వేస్తారు. మీరే నా పొజిషన్‌లో ఉంటే, ఎలా ఫీలవుతారు అని ఆలోచించాలి. ఇది జనరల్ అని నేను అనను, కొన్నిచోట్ల జరుగుతోంది.

మళ్లీ మిమ్మల్ని స్పీకర్‌గా చూస్తామా? : ఏం చూస్తారు..నాకు వచ్చినవన్నీ నే కోరుకొంటే వచ్చినవు కావు, నేను దేనికోసం ఆరాటపడను, నాకు బేసిక్‌గా వైద్య వృతి అంటే ఇష్టం, గర్వంకూడా. అందులోనే గౌరవం, సేవ, సంతృప్తి వుంది. ఒక డాక్టర్ బాగా సంపాదిస్తే మంచి డాక్టర్ అంటారు. ఒక రాజకీయనేత బాగా సంపాదిస్తే బాగా దోపిడీ చేశాడు అంటారు. నేను రెండు రూపాయలే ఫీజు తీసుకునేవాణ్ణి. సర్జరీ చేస్తే ఖర్చులు తీసుకునే వాణ్ణి. వైద్య వృత్తిని వదలి రాజకీయాల్లోకి రావడం నాకు ఎప్పుడూ ఇష్టంగా లేదు. అందుకే నన్ను ఉద్దేశించి ఎన్‌టీఆర్ గారు ఒక మాట అనేవారు. "హి ఈజ్ ఎలెక్టడ్ బ్రైడ్‌గ్రూమ్" అని. నాకు రాజకీయాలు వద్దండి, నేను వెళ్లిపోతాను, ఏదో అక్కడైతే హాయిగా ఉండేది, ఈ కలుపుగోరు రాజకీయాలెందుకు అని నేను చెప్పేవాడిని, అందుకే నా గురించి ఎన్‌టీఆర్ గారు అలా అన్నారు.

నేను స్పీకర్‌గా తిరిగి వస్తానా లేక మంత్రిగా వస్తానా ఏమీ కాకుండా వస్తానా అన్నది ఊహాత్మకమే. ఒకటి మాత్రం నిజం. ఏదో ఒక పదవిలో అసెంబ్లీకి వస్తాను.

మీరు మీ నియోజకవర్గం మారుతారన్న ప్రచారం...?

నాకు రెండు నియోజకవర్గాలు ఒకటే. ఎందుకంటే ఆ రెండు నియోజకవర్గాలలో అభివృద్ధిని కానీ సంక్షేమం కానీ ఒకేలా చేశా. అక్కడి వారితో మా సంబంధాలు, నా ప్రవర్తన ఒకేలా ఉంటాయి. అందుకే ఆ రెండు నియోజకవర్గాల వారు డాక్టర్‌గారు మా ఎమ్మెల్యే అంటుంటారు. అందుకే నాకు ఎక్కడ టికెట్టిచ్చినా రెండో నియోజకవర్గంలో కూడా పార్టీని గెలిపించుకొంటారు. ఇక పదవి అంటారా ఏదీ ఇచ్చిన తీసుకొంటా, ఫలానా పదవి కావాలని మాత్రం కోరను. ఇవ్వకపోయినా...ఏది ఇచ్చినా తీసుకొంటా. ఇవ్వకపోయినా పర్వాలేదు.

మీకు వైద్య వృతి వదిలేశాక ఏదో మిస్సయ్యాను అన్న ఫీలింగ్ కలిగిందా ? : చాలా మిస్ అయ్యాను అన్న భావన మాత్రం నాకు కచ్చితంగా కలిగింది. వైద్య వృత్తిలో కూడా చాలా మార్పు వచ్చింది. టెక్నాలజీలో మార్పు వచ్చింది. వాతావరణంలో మార్పువచ్చింది, డాక్టర్స్, రోగుల మధ్య ఉండాల్సిన బాంధవ్యాలలో మార్పులు వచ్చాయి. కార్పోరేట్ కల్చర్ పెరిగిపోయింది. ఈ పరిస్థితిలో మనం ఔట్‌డేట్ అయ్యే కంటే ఈ వృత్తిలోనుంచి రిటైర్ అవ్వడమే మేలు. నేను వైద్య వృత్తిలో ఉన్నప్పుడు నావద్ద ఫ్యామిలీ తరహా కల్చర్ ఉండేది. నాకు నా వద్ద చికిత్స కోసం వచ్చే వారితో మంచి మానవ సంబంధాలుండేవి. చికిత్స చేసినట్లుగా మోసాలు ఇలా. ఇలాంటి పరిస్థితుల్లో మాలాంటి వారు ఔట్‌డేట్‌గా ఉండే కంటే చెప్పేసి బయటకు రావడమే మేలు. అందుకే నేను 2013 నుంచి వైద్యం చేయడం వదిలేశా.

ఆరోగ్య శ్రీలో అవకతవకలు జరుగుతున్నాయని వినిపిస్తోంది కదా ? : ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని సంక్షేమ కార్యక్రమంగా చూస్తోంది. ఇందులో కొంత లోటుపాట్లు కనిపించవచ్చు. అంతేకానీ వందశాతంగా చెప్పలేము.


మీరు రాజకీయాలనుంచి తప్పుకొన్నాక ఏం చేస్తారు ? : చేసేది ఏమివుంది. మళ్లీ వైద్య సేవను తిరిగి ప్రారంభిస్తాను. నా దగ్గరకు ఎవరు వచ్చినా సహాయం చేస్తాను. నాది పాజిటివ్ మనస్తత్వం. అంతేకాని మనస్సులో ఏదో ఉంచుకొని కుట్ర చేసే తత్త్వం కాదు నాది.

మీపై వస్తున్న ఆరోపణల గురించి ఏమంటారు ? : ఆరోపణలు అన్నవి సహజంగా ప్రతిపక్షాల వారినుంచి, తమలోని లోపలి వారినుంచే వస్తుంటాయి. ఇందుకు ప్రధాన కారణం వారిలోని ఈర్ష్య. ఒకర్ని ఓడించేందుకు మనం పాపులారిటి పెంచుకోవాలి. అది కష్టం కాబట్టి ఎదుటి వ్యక్తి పాపులారిటి తగ్గిస్తే అన్న ఆలోచనలోనుంచి వచ్చేవే ఆరోపణలు. తాము ఎక్కువ ఓట్ల కోసం ప్రయత్నం చేద్దామని కాకుండా అసలు ఆ వ్యక్తికి ఓట్లే పడకుండా చేస్తే మేలన్న భావన నుంచి ఈ ఆరోపణలు వస్తుంటాయి. నాపై వచ్చిన ఆరోపణల్లో ఏదీ నిజం కాలేదు. నేను తప్పు చేయలేదు కాబట్టే ఏదీ ఫ్రూవ్ కాలేదు. ఇలా ఆరోపణలు చేసే వారు నాపై చాలా చాలా చేశారు. కేసులు కూడా పెట్టారు. రాజకీయాలంటే పదవుల కోసం కాదు ప్రజల కోసమే అన్నది నా భావన.









సంపాదకీయం

editpage@suryaa.com

తల్లికి గాయమైందని తెలిసి 320 కిలో మీటర్ల ప్రయాణం

లండన్ : ఇదో ఆసక్తికరమైన ఘటన. తన తల్లి గాయపడిందని తెలుసుకున్న కుమారుడు దీంతో ఆదుర్దాగా, దాదాపు 320 కిలో మీటర్ల దూరాన్ని ప్రయాణించి రాగా, అప్పటికి ఇంకా ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ రాలేదు. %బీబీసీ' వార్తా సంస్థ ప్రత్యేక కథనం ప్రకారం, మార్క్ క్లైమెంట్స్ అనే వ్యక్తి, తొలుత ఓ బస్, ఆపై రెండు రైళ్లు మారి లండన్ నుంచి డెవోన్‌లో ని తన తల్లి ఇంటికి చేరుకున్నాడు. అంతకు ముందు తనకు గాయమైందని, ఎముక విరిగిందని ఆమె చెప్పింది. అక్కడికి కేవలం 10 నిమిషాల ప్రయాణ సమయం పట్టేంత దూరంలో ఉన్న అంబులెన్స్ మాత్రం అక్క డికి ఇంకా రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ, ఏడు గంటల తరువాత తనకు మెడికల్ హెల్ప్ అందిందని మార్క్ తల్లి మార్గరెట్ (77) ఆరోపించారు. తాను వచ్చేసరికి ఆమె నేలపై పడిపోయి, కదలలేని స్థితిలో కనిపించిందని, ఇంత ఘోరమైన పరిస్థితిలో అంబులెన్స్ వ్యవస్థ ఉందని తాను భావించలేదని మార్క్ వ్యాఖ్యానించారు.

ఎన్నికల ప్రక్రియ చట్టబద్ధత ఏ ప్రజాస్వామ్య వ్యవస్థకైనా కీలక అంశం. దేశంలో ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోపాలూ తలెత్తకుండా చూడడానికి ఎన్నికల కమిషన్ ఎంతగా పాటుపడుతున్నా ఏవో అవాంతరాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. బ్యాలట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించినప్పుడు పోలింగ్ కేంద్రాల దురాక్రమణ, ఎన్నికల రిగ్గింగ్ వంటి ఆరోపణలతో ఎన్నికల కమిషన్ (ఇసి) ఉక్కిరిబిక్కిరి అయింది. ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రం (ఇవిఎం)ల వినియోగాన్ని ప్రారంభించిన తరువాత ఎన్నికల కమిషన్ ఆ సమస్యను చాలా వరకు పరిష్కరించింది. వాస్తవానికి 1982లో ఇవిఎంల విధానాన్ని ప్రవేశపెట్టిన తరువాత ఎన్నికల ప్రక్రియ సులభతరం అయింది. ఎన్నికల నిర్వహణపై ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వానికి వాటితో వీలు కలిగింది. అయితే, ఎన్నికలలో పరాజయం పొందిన పార్టీలు వాటికి కారణాలను అన్వేషించుకోవలసింది పోయి ఇవిఎంల ట్యాంపరింగ్ జరుగుతోందంటూ కొత్త పల్లవి అందుకున్నాయి. ఇవిఎంలకు ముందు నాటి బ్యాలట్ పేపర్ వ్యవస్థకు తిరిగి వెళ్లాలని కొన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి కూడా. బ్యాలట్ పేపర్‌ల వాడకం సమయంలో ఎన్ని అనర్థాలు జరిగాయో అవి విస్మరించినట్లు ఉన్నది. ఇవిఎంల ట్యాంపరింగ్ అసాధ్యం అని ఎన్నికల కమిషన్ ఎంతగా స్పష్టం చేసినా పరాజిత పార్టీలు, నేతల వైఖరిలో మార్పు రావడం లేదు. ఇవిఎంల వాడకానికి పట్టుబట్టుతున్న ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతనే ప్రశ్నించే విధంగా ఆ పార్టీల ఆరోపణలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో పేపర్ ఆడిట్ ట్రెయిల్ ద్వారా ఇవిఎంల సామర్థ్యాన్ని ధ్రువీకరించడం తప్ప ఎన్నికల కమిషన్‌కు ప్రత్యామ్నాయం లేకపోతోంది. ఈ నేపథ్యంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇవిఎంలకు అనుబంధంగా 'వోటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రెయిల్' (వివిపాట్) మెషీన్‌లను ఇసి అధికంగా వినియోగిస్తోంది.

ఈ మధ్య కొన్ని రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలలో ఉపయోగించిన ఇవిఎంలలోను, వివిపాట్ మెషీన్‌లలోను సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఇసికి విమర్శలు ఎదుర్కోక తప్పలేదు. అయితే, ఈ సందర్భంలోనే ఒక స్వాగతనీయ పరిణామం చోటు చేసుకున్నది. బ్యాలట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలన్న తమ పాత పాటకు ప్రధాన ప్రతిపక్షాలలో అధిక భాగం ప్రతినిధులు ఇసిని కలుసుకుని సార్వత్రిక ఎన్నికల సమయంలో వివిపాట్ లెక్కింపు ప్రక్రియలో మార్పులు చేయాలని కోరారు. బ్యాలట్ పత్రాలతో ఎన్నికల నిర్వహణ అన్నది తిరోగమనమే అవుతుంది. వివిపాట్‌లపై ప్రతిపక్షాలు లెక్కకు మిక్కిలిగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఆ ప్రక్రియ పాత విధానంతో వోటింగ్ కన్నా ఎన్నో విధాల

మెరుగైన వివిపాట్‌లు ఆవశ్యకం

మెరుగైనది. కొన్ని పార్టీలు ఆరోపిస్తున్నట్లుగా ఇవిఎంల ట్యాంపరింగ్‌కు దాఖలాలు కనిపించలేదు. ఇవిఎంలను ప్రవేశపెట్టినప్పటి నుంచి ఎన్నికల కమిషన్, ఇవిఎం తయారీ సంస్థలు ప్రవేశపెట్టిన పాలనాపరమైన, సాంకేతికపరమైన రక్షణలు చెక్కుచెదరలేదు. అయినప్పటికీ, ఇవిఎంకు అనుసంధానంగా వివిపాట్ వినియోగంలో ఇసి ముందుకు సాగింది. ఇవిఎం బ్యాలట్ యూనిట్‌లో నమోదైన వోటును ఎలక్ట్రానిక్‌గా ధ్రువీకరించుకోవడానికి వివిపాట్ ఉపకరిస్తోంది. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం అన్ని శాసనసభ, పార్లమెంటరీ ఎన్నికలలో ఇవిఎంలతో పాటు వివిపాట్‌లను ఉపయోగిస్తోంది. అయినా ఇది కొన్ని అపోహలకు తావు ఇస్తోంది. వివిపాట్ స్లిప్‌లలో 50 శాతాన్ని లెక్కించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇవిఎంల ట్యాంపరింగ్ జరగకుండా చూసేందుకు ఇది అవసరమని అవి వాదిస్తున్నాయి. ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతి ఏమిటంటే ప్రతి నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేసి వివిపాట్ స్లిప్‌లను లెక్కిస్తున్నారు. ఈ లోపాన్ని నిరోధించేందుకు ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న రక్షణ చర్యలు పటిష్ఠమైనవే. అయితే, ఎవరైనా అధికారులు లేదా తయారీదారులు లోపాయికారీగా మోసాలకు పాల్పడవచ్చుననే అనుమానాలను వివిపాట్ స్లిప్‌లను తిరిగి లెక్కించడంతో పరిహరించవచ్చు.

వివిపాట్ స్లిప్‌లలో సగమైనా లెక్కించాలన్న డిమాండ్ శ్రుతి మించిన స్పందనే అవుతుంది. శాస్త్రీయంగా, ఒక నియోజకవర్గంలో ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలలోని వివిపాట్ స్లిప్‌లను లెక్కించడం ఈ ప్రక్రియ సరైనదేనని తెలుస్తున్నది. అయినా, నియోజకవర్గానికి ఒక బూత్‌లోని వివిపాట్ స్లిప్‌లను లెక్కించడం లోపాలు లేవని తేల్చేందుకు సరైన ఉదాహరణేనా అనే ప్రశ్న ఉంటుంది. ప్రతి రాష్ట్రంలో ఏదో ఒక నియోజకవర్గంలోని వోటర్ల సగటు సంఖ్య, పోలింగ్‌కు వచ్చిన వోటర్ల సంఖ్య ఆధారంగా వివిపాట్ స్లిప్‌లను లెక్కించడం మరింత మెరుగైన పద్ధతి కావచ్చు. ఈ విధానంపై ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ) నుంచి నివేదిక కోసం తాము నిరీక్షిస్తున్నామని ఎన్నికల కమిషన్ చెప్పడం గమనార్హం. వివిపాట్‌తో మరొక సమస్య ఏమిటంటే యాంత్రిక లోపాలు ఎక్కువగా తలెత్తుతుండడం. 2018లో ఉత్తర ప్రదేశ్, బీహార్‌లలో పార్లమెంటరీ ఉప ఎన్నికలు, కర్నాటక శాసనసభ ఎన్నికల సమయంలో వివిపాట్ యంత్రాలకు సంబంధించి చాలా సమస్యలు తలెత్తాయి. పార్లమెంటరీ ఉప ఎన్నికలలో 20 శాతం వరకు, కర్నాటక ఎన్నికలలో 4 శాతం వరకు వివిపాట్‌లను మార్చవలసి వచ్చింది. వివిపాట్ యంత్రాలలో లోపాలు చాలా వరకు ప్రింట్ యూనిట్‌లో స్పూలింగ్ కారణంగా తలెత్తినవి. వాతావరణం ప్రతికూలంగా ఉంటే అది సరిగా పని చేయదు. వివిపాట్‌లలో హార్డ్‌వేర్ సంబంధిత మార్పులు కొన్ని చేశారు. దీనితో ఐదు రాష్ట్రాలలో ఇటీవలి ఎన్నికలలో అవి మరింత మెరుగ్గా పని చేయగలిగాయి. ఛత్తీస్‌గఢ్‌కు సంబంధించి వివిపాట్ వైఫల్యాల కారణంగా యంత్రాల మార్పు 1.89 శాతానికి తగ్గిపోయింది. మరింత మెరుగైన యంత్రాలను ఉపయోగించడం లోక్‌సభ ఎన్నికలలో లోపాలను నియంత్రించేందుకు దోహదం చేస్తుంది.

విశ్వసనీయత లేని డీఎస్సీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్ లైన్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ నియామక (డీఎస్సీ) పరీక్షలు నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. గతనెల 18 నుండి ప్రారంభమైన డీఎస్సీ (ఎస్జీటీ) ఆన్ లైన్ పరీక్షలు ఉపాధ్యాయ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తాయి. ఎస్జీటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు రోజుకో రకంగా,. విశ్వసనీయత, సప్రమాణత పాటించకుండా రూపొందించిన ప్రశ్నా పత్రాలతో జరువుతున్న ఈ డీఎస్సీ పరీక్షలు అభ్యర్థుల తలరాతలను మార్చేసాయి. సులభంగా ప్రశ్నాపత్రం వచ్చిన రోజుల్లో పరీక్షలు రాసిన అభ్యర్థులేమో ఎక్కువ మార్కులు పొందుతుంటే, ప్రశ్నాపత్రం కఠినంగా ఇచ్చిన రోజుల్లో పరీక్షలు రాసిన నిరుద్యోగులు అత్తెసరు మార్కులు పొందాల్సిన పరిస్థితి.ఇవేం డీఎస్సీ పరీక్షలంటూ తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. ముఖ్యంగా నెల్లూరు, చిత్తూ రు, కడప తదితర జిల్లాలలో 40 లోపే ఎస్జీటీ నియామకాలు చేపడుతుండటంతో కొన్ని కులాల వారికి రిజర్వేషన్ కేటాగిరీలో ఒక్క పోస్టు కూడా లేకుండా పోయింది. ఓపెన్ కేటగిరీలో ఉన్న పదిలోపు ఉద్యోగాలనూ ప్రశ్నాపత్రం సులభంగా ఉన్న రోజుల్లో పరీక్ష రాసిన వారు మాత్రమే ఉద్యోగాలు సాధించనున్నారు. దీంతో సంవత్సరంపాటు వ్యయప్రయాసల కోర్చి కోచింగ్ లు తీసుకుని అహరహం శ్రమించిన లక్షలాది మంది తెలివైన అభ్యర్థులకు అన్యాయం జరుగుతోంది. ఒకవైపు తక్కువ పోస్టులు.. మరోవైపు ఆన్ లైన్ విధానం.. వెరసి నిరుద్యోగుల పరిస్థితి 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టైంది. దీనికంతటికీ ప్రధానకారణం ఆన్ లైన్ పరీక్ష విధానమే! ఒకవేళ ఈ ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం పై అంత మోజే ఉంటే డీఎస్సీ అనేది ఉద్యోగ నియామక పరీక్ష కాబట్టి ఒక జిల్లా అభ్యర్థులందరికీ ఒకే రోజు పరీక్ష పెట్టాలన్న ఇంగిత జ్ఞానం ఈ ప్రభుత్వానికి కానీ అధికారులకు కానీ లేదా? అని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గతంలో కూడా 'టెట్' పరీక్షను రెండు సార్లు ఆన్ లైన్ లో జరిపి అభాసుపాలైన విద్యాశాఖ, డీఎస్సీ పరీక్షలనూ ఆన్ లైన్ లో నిర్వహిస్తూ తప్పు మీద తప్పు చేస్తోంది. డీఎస్సీ పరీక్షలు ఆన్ లైన్ లో జరుపవద్దని లక్షలాది మంది నిరుద్యోగులు ఎంత మొరపెట్టుకున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

– బట్టా రామకృష్ణ దేవాంగ, సౌత్ మోపూరు, 95422 06130

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185,
Siddi vinayk nagar, Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com

అన్నా హజారే నిరాహార దీక్ష అవసరమా?



వనం జ్వాలా నరసింహారావు

జ్వాలాంతరంగం



లోక్ పాల్ నియామకం కోసం సామాజిక ఉద్యమ కారుడు అన్నా హజారే మరోసారి నిరాహార దీక్షచేశారు. లోక్‌పాల్, లోకాయుక్తల నియామకాల్లో జాప్యాన్ని నిరసిస్తూ, మహారాష్ట్రలోని తన స్వగ్రామ మైన రాలేగావ్ సిద్ధిలో దీక్షకు కూర్చున్నారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించి మరీ దీక్షకు దిగారు. అవినీతిపై పోరాటం కోసం కేంద్రం లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేయడంలో విఫలమైందని, లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేసే వరకూ నిరాహార దీక్ష కొనసాగిస్తాననీ అన్నారు హజారే. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు హజారే రాసిన లేఖలో పేర్కొన్నట్లుగానే జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి, అమరవీరుల దినోత్సవం కావడంతో దీక్ష ప్రారంభించారు.కేంద్రం, ప్రధాని ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రతిష్టాత్మక పద్మభూషణ్ తిరిగి ఇచ్చేస్తానని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు హజారే.

కారణాలేవైనా దీక్ష ప్రారంభించిన ఐదు రోజులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రులు రాధామోహన్ సింగ్, సుభాష్ భామ్రే హజారేను కలిసి ఐదారి గంటలు చర్చలు జరిపారు. చర్చల అనంతరం తానూ దీక్ష విరమిస్తున్నట్లు హజారే ప్రకటించి అన్న ప్రకారం విరమించారు.

ఒక్క సారి గత చరిత్రలోకి తొంగి చూస్తే....లోక్ పాల్ బిల్లును లోక్ సభలో డిసెంబర్ 22, 2011 న ప్రవేశపెట్టగా, దాన్ని సభ డిసెంబర్ 22, 2011 న ఆమోదించింది. దరిమిలా రెండురోజుల తరువాత డిసెంబర్ 29, 2011న రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సమయాభావం వల్ల సుదీర్ఘ చర్చ జరిగినప్పటికీ ఓటింగ్ జరగడం వీలుకాలేదు. మే నెల 21, 2012న బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపింది రాజ్యసభ. కొన్ని సవరణల అనంతరం బిల్లు డిసెంబర్ 17, 2013న రాజ్యసభ, మర్నాడు లోక్ సభ ఆమోదించడం జరిగింది. జనవరి 1, 2014 న నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదముద్ర వేయడంతో జనవరి 16, 2014 నుండి అమల్లోకి వచ్చింది. కాకపోతే, చట్టమై ఇన్నాళ్ళైనా ఇంతవరకూ లోక్ పాల్ నియామకం జరగలేదు. కారణాలేవైనా కావచ్చు.

ఈ నేపథ్యంలో మరోమారు హజారే దీక్షకు దిగారు. ఇంకేముంది...హజారే దీక్షకు మద్దతుదారులు పెరగడం గతంలోలాగానే మొదలైంది. ఏ రాజకీయ నాయకుడిని కదిలించినా, ఏ ప్రభుత్వేతర సంస్థ ప్రతినిధిని పలకరించినా, అంతో-ఇంతో పరిజ్ఞానం వున్న ఏ వ్యక్తిని మాట్లాడించినా, వారి నోట వచ్చే ఒకే ఒక వాక్యం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలన్నదే! అలా మాట్లాడుతున్నవారికి అవినీతి గత చరిత్ర వుండవచ్చు, వుండక పోవచ్చు...ఐనా పోరాటంలో ముందేనంటారు. అందరిది ఒకే నినాదం...అవినీతి అంతమొందాలి, లోక్ పాల్ నియామకం జరగాలి అని. అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి అన్న సాకుతో, పార్లమెంటుకు, కార్య నిర్వహణ వ్యవస్థకు, న్యాయ స్థానాలకు, రాజ్యాంగానికి, రూల్ ఆఫ్ లాకు అతీతమైన ఒక సూపర్-డూపర్ నామినేటెడ్ బాడీని ఏర్పాటు చేయాలని పౌర సమాజం నాయకులు ప్రభుత్వాన్ని ఆజ్ఞాపించడం ఎంతవరకు సబబు? దానికి కొందరు మహానుభావులు వంత పాడడం ఎంతవరకు న్యాయం? 70 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో, అరవై ఎనిమిది సంవత్సరాల భారత రాజ్యాంగ చరిత్రలో, అంచలంచలుగా బలపడాల్సిన రాజ్యాంగ వ్యవస్థలను, పటిష్టం చేయాల్సిన బాధ్యతను విస్మరించిన రాజకీయ నాయకులనేకమంది, అదే బాధ్యతను ఇన్నాళ్లు విస్మరించిన పౌర సమాజం నాయకులకు వత్తాసు పలకడంలోని ఔచిత్యం ఏమిటి? వాస్తవానికి మనకు రాజ్యాంగం ప్రసాదించిన అవినీతి వ్యతిరేక అస్త్ర-శస్త్రాలను, అదే రాజ్యాంగంలోని అనేకానేక ప్రకరణాలను, ఒకదానికి మరొకటి అనుసంధానం చేసి అవినీతి పరులపై ప్రయోగించడానికి, పౌర సమాజం ప్రతినిధులు ఆదినుంచి పూనుకున్న ట్లయితే, సమస్య ఇంత జటిలమయ్యేదా? అంతా జరిగినాక, ఇప్పుడు సర్వోపతి లాంటి ఒక దివ్యౌషధం కావాలని ప్రభుత్వంపై పౌర సమాజం ఒత్తిడి తేవడం ఎంత వరకు సమంజసం?

రెండు దశాబ్దాల క్రితం, స్వాతంత్ర్యం వచ్చి ఏభై వసంతాలు పూర్తి చేసుకోనున్న తరుణంలో, నవంబర్ 1996 లో నాటి ప్రధాని దేవెగౌడ, మే 1997లో ఆయన వారసుడు ఐకె గుజ్రాల్, అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల, ముఖ్య మంత్రుల సమావేశాలు నిర్వహించారు. కేంద్ర-రాష్ట్ర స్థాయిలలో బాధ్యతాయుతమైన, పారదర్శకతతో కూడిన పాలన ప్రజలకందించాల్సిన అంశంపై ఏకగ్రీవ తీర్మానాలను ఆ రెండు సభలు ఆమోదించాయి. ప్రభుత్వాలపై ప్రజలకు సడలుతున్న నమ్మకాన్ని ఏ విధంగానైనా నిలబెట్టుకోవాలన్న ఆందోళన వారిలో అప్పట్లో ప్రస్ఫుటంగా కనిపించింది. ఆ సభల దరిమిలా దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్ని, ప్రత్యక్షంగాను- పరోక్షంగాను, సేకరించే ప్రయత్నాలు చేసింది ప్రభుత్వం. ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన ఆరు నెలలలోవు అ సభలో ఆమోదించిన నవ సూత్ర కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలను అమలు చేయాలని, అమలు ఎలా జరుగుతు న్నదనే విష యాలను ప్రధాన మంత్రి స్వయంగా సమీక్షించాలని నిర్ణయం కూడా జరిగింది. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేయాలనేది ఆ ప్రణాళికలో ప్రధానమైన అంశం. అలనాటి నిర్ణయాలే అక్షరాలా అమలు జరిగివుంటే ఈనాడు హజారే ఆందోళన చేయాల్సిన అవసరమే లేదు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న అన్నా హజారే ఆ నాడూ పౌర జీవితంలో నే వున్నారు. నవ సూత్ర కార్యాచరణ ప్రణా ళిక అమలుకు సంబంధించి వైఫల్యాల విషయంలో మాట మాత్రంగా నన్నా, నిరసన తెలియచేసినట్లయితే, బాగుండే దేమో! అప్పట్లో ముఖ్యమంత్రుల సమావేశా నికి హాజరైన అతిరథ-మహారథు లెందరో నేటికీ రాజకీయాలలో చురుగ్గా పాల్గొం టున్నారు. వారిలో కొందరు అధికారం లో, కొందరు ప్రతిపక్షంలో వుంటూ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరంతా వ్యక్తిగతం గనో-కలిసికట్టుగానో అలనాటి నవ సూత్ర ప్రణాళిక అమలుకు కృషి చేసి వుంటే అవినీతి కొంతలో కొంతన్నా కట్టడి అయివుండేదేమో? దీక్ష చేపట్టడం ఎంత ముఖ్యమో, సమయం వచ్చినప్పుడు దీక్ష విరమించడం కూడా అంతే ముఖ్యమని మహాత్మా గాంధీ నిరూపించారు. గాంధీ స్ఫూర్తితో దీక్ష చేస్తున్నానంటున్న హజారే పట్టుదలకు పోకుండా, చర్చల ద్వారా అం దరికీ ఆమోద యోగ్య మైన లోక్ పాల్ నియామకం జరిగేలా చూస్తే మంచిదే మో!

> **మరోమారు హజారే దీక్షకు దిగారు. ఇంకేముంది...హజారే దీక్షకు మద్దతుదారులు పెరగడం గతంలోలాగానే మొదలైంది. ఏ రాజకీయ నాయకుడిని కదిలించినా, ఏ ప్రభుత్వేతర సంస్థ ప్రతినిధిని పలకరించినా, అంతో-ఇంతో పరిజ్ఞానం వున్న ఏ వ్యక్తిని మాట్లాడించినా, వారి నోట వచ్చే ఒకే ఒక వాక్యం అవినీతికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలన్నదే! అలా మాట్లాడుతున్నవారికి అవినీతి గత చరిత్ర వుండవచ్చు, వుండక పోవచ్చు...ఐనా పోరాటంలో ముందేనంటారు. అందరిది ఒకే నినాదం...అవినీతి అంతమొందాలి, లోక్ పాల్ నియామకం జరగాలి అని. అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి అన్న సాకుతో, పార్లమెంటుకు, కార్య నిర్వహణ వ్యవస్థకు, న్యాయ స్థానాలకు, రాజ్యాంగానికి, రూల్ ఆఫ్ లాకు అతీతమైన ఒక సూపర్ - డూపర్ నామినేటెడ్ బాడీని ఏర్పాటు చేయాలని పౌర సమాజం నాయకులు ప్రభుత్వాన్ని ఆజ్ఞాపించడం ఎంతవరకు సబబు?**

అత్యున్నత విలువల నుంచి హజారే స్ఫూర్తి పొందిఉండవచ్చు గాక! ఆయన వెంట అశేష జన వాహిని నేడు నడుస్తుండవచ్చు కాక! ఆయన వేసిన ప్రతి అడుగులో అడుగు వేసుకుంటూ, పౌర సమాజానికి చెందిన అతిరథ-మహారథులు హజారే చెప్పే ప్రతి వాక్యాన్ని వేద వాక్కుగా పరిగణిస్తుండ వచ్చు గాక! అంత మాత్రాన ఆయన ఎంచుకున్నది మాత్రం చాలా అసలు సిసలైన నిఖార్సైన మార్గం అనే వీలు లేదు. అవినీతిని రూపుమాపాల్సిందే. కాకపోతే కాన్సర్ లాగా పాకిపోయిన అవినీతికి రాత్రికి రాత్రి అన్నిరకాల చికిత్స ఒకే ఒక చిట్కాతో చేసి, మర్నాటికల్లా నయం చేయడమంటే, చేయాలని ఎవరైనా అంటే, అది మూర్ఖత్వం తప్ప మరేమీ కాదు.

గతంలో ఒకసారి లోక్ పాల్ బిల్లు ఆవశ్యకతను గుర్తుచేస్తూ, అన్నా హజారే నాయకత్వంలోని పౌర సమాజ బృందం ఆందోళనకు దిగింది. అప్పట్లో వారి డిమాండు ప్రభుత్వం లోక్ పాల్ బిల్లును తెచ్చి చట్టం చేయాలని మాత్రమే! అదే అదనుగా తీసుకుని, స్వతంత్ర భారత దేశంలో అంతో-ఇంతో అవినీతి భాగోతం నడిపించిన వారితో సహా సింహభాగం అవినీతిలో భాగస్వాములైన ఎందరో మహానుభావులు హజారే సరసన చేరారు ఆనాడు. ఆయన వెంట వున్న పౌర సమాజం సభ్యులు నిజాయితీ పరులే, అందులో సందేహం లేదు. వచ్చిన చిక్కల్లా, వారూ-వీరూ అనే తేడా లేకుండా, తన దగ్గరకు వచ్చిన అందరినీ తన అక్కున చేర్చుకున్నారు అప్పట్లో గాంధేయ మార్గాన్ని అనుసరించే హజారే! అంతటితో ఆగలేదు..వీరికి తోడుగా, రాజకీయ పార్టీల నాయకులు ఇదే అదను అనుకుని, హజారే పక్షాన నిలిచారు.

ప్రజాస్వామ్య విధానంలో-అందునా పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలో, రాజ్యాంగాన్ని తుచ తప్పకుండా పాటించాలంటే, భూతకాలంలో జరిగిన దానికీ -వర్తమానంలో జరుగుతున్న దానికీ-భవిష్యత్‌లో జరగబోయే దానికీ, కర్త- కర్మ- క్రియ కేవలం చట్ట సభలు మాత్రమే. ఏ రకమైన చట్టాన్ని, ఎప్పుడు- ఎలా-ఎం దుకు రూప కల్పన చేయాలో-చేసిన దానిని రాజ్యాంగ ప్రకరణాలకు- పార్లమెంటరీ విధానాలకు అనుగుణంగా ఆమోదింపచేసుకోవాలో, చేయడం వల్ల తలెత్తే పర్యవసానం ఎలా అధిగమించాలన్న విషయాలను నిర్ణయించే అధికారం చట్ట సభలకే వుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభాలైన కార్య నిర్వాహక వ్యవస్థ-శాసన ప్రక్రియ వ్యవస్థ-న్యాయ వ్యవస్థలు, వాటి-వాటి పరిధుల్లో తిరుగు లేని అధికారాలను కలిగి వుండడం వల్ల, ఒక దాని అధికారం మరో దాన్ని కబళించలేని విధంగా, అధిగమించలేని పద్ధతిలో అదుపులు-అన్వయాలు ఆ అధికారాలను పరిమితం చేస్తుంటాయి. ఇదిలా వుంటే, హజారే దీక్షకు దిగినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్టిం చుకోలేదని ఆయన అభిమానులు నిరసన తెలిపారు. పీఎంవో నుంచి కేవలం మీ లేఖ అందుకున్నాం, ధన్యవాదాలు, బెస్ట్ విషెస్ అని మాత్రమే వుంది. మోడీ స్పంద నకు ఆయన గ్రామస్తులు ఆగ్రహం వెలిబుచ్చారు. చట్టం ఎలాగూ వుంది. ఎటొచ్చీ నియామకమే ఆలస్యమైంది. హజారే దీక్ష చేసినందునో, లేక,మరే ఇతర కారణాల వల్లనో కాని,లోక్‌పాల్ నియామకం విషయంలో కేంద్ర ఒక అడుగు ముందు కేసింది. చైర్మన్, సభ్యుల నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. కథ సుఖాంతం అయింది.

అందుకే,హజారే కొంత ఓపిక పట్టినట్లయితే బాగుండేదేమో!

మరోమారు అభివృద్ధికి లంబాడీల అండ

గుగులోతు శంకర్ నాయక్
తెలంగాణ విద్యార్థి -ఓయూ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు
9908817986

- కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమని నమ్మిక
- పంచాయతీలుగా మారిన గిరిజన తండాలు
- అభివృద్ధి పథంలో దూసుకుపోయేందుకు ఏకగ్రీవాలు
- కేసీఆర్‌కి అన్నింటా బాసటగా నిలుస్తున్న గిరిజనం
- రానున్న ఎన్నికలలోనూ గులాబీ మయం ఖాయం



తెలంగాణ రాష్ట్ర లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లంబాడీల తాండలు అన్నీ వాన్ సైడ్ వార్ అయింది మరోసారి గిరిజన లంబడిలు పార్టీకి పట్టం కట్టి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత పట్టిస్తును బలపరిచిన్నారు, రాష్ట్ర0లో తొలి గ్రామ పంచాయతీ పాలక వర్గ ఎన్నికల్లో గులాబీ జెండాను ప్రతి తండా పంచాయతీల పైనా ఎగురవేశారు,రాష్ట్ర వ్యాప్తంగా తాండలని గులాబీ మాయం అయ్యాయి. ఎందుకంటే ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా అనేకసార్లు చెపినమాట గ్రామాలు,తాండలు అభివృద్ధి చేందుతే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనే మాటను నామ్మి, లంబాడీలు తమ తండాలు కేసీఆర్ తోనే అభివృద్ధి చెందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారుతండాలు అన్నీ తొలి పాలకవర్గం ఏకిగ్రీవం చేసుకోని ప్రభుత్వం నుంచి వచ్చే10లక్షల రూపాయల తోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా వచ్చు అన్ని , కొని చొట్టలా గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం చేసుకోవచ్చు అనీ ప్రతీ పంచాయతీ ఎన్నికల్లో యువత తమ తమ గ్రామాలకు,తాండలకు, కథనాయకులుగా అయ్యాయి, ఎంతో కష్టం పడ్డారు. నాడు-నేడు గిరిజన లంబాడీలు కేసీఆర్ వెంటనే వున్నారు కొనియాడారు.. అనడానికి కొని ముఖ్యమైన ఘటనాలు పరిచయం చేయబోతున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం లో కేసీఆర్ ఏ పిలువునిచ్చానా లంబాడీలు క్రియాశీలక పాత్ర పోషించిన్నారు,తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చరిత్రను ప్రపంచనీ చాటే విధంగా మానుకోట ఘటనలో లంబాడీలు కీలక భూమికను పోషించారు,మానుకోట సంఘటన అందరికీ తెలిసిందే, మహా-బాద్ లోని సమైక్య ఆంధ్రప్రదేశ్ వాదిగా జగన్ మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు అడ్డుకుంటే 9 మంది లంబాడీ యువకులు బుల్లెట్ లకు గాయపడ్డారు.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కేసీఆర్ దీక్ష చేయడానికి బయల్దేరినప్పుడు అప్పడి ప్రభుత్వం అడ్డుకొని కేసీఆర్ ను అరెస్టు చేశారు, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం రాదేమో అని భూక్య ప్రవీణ్ నాయక్ ఆత్మహత్య చేసుకున్నాడు, మొదటి నుంచి లంబాడీలు పార్టీ అడుగు జడలో నడుస్తూ వచ్చారు, కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని లంబాడీలు 2014 ఎన్ని కలో లంబాడి తాండలని పార్టీకి వన్ సైడ్ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వని బాపరిచినరు కేసీఆర్ కూడా స్వయంగా అనేక సందర్భాలలో లంబాడీ ఓటులని పడ్డాయని చెప్పినారు అదే ఎన్నికల్లో అవే ఫలితాలు వునరావృతం అయ్యాయి. లంబాడీలు నమ్మకుంటే ఎంతటి త్యాగానికి అయిన నమ్మిన పార్టీ కోసం నిలబడి మాట నిలబెట్టుకుటారు లంబడిలు మాట ఇస్తే మాట తప్పారు అనే మాట పూర్వ కాలం నుండి ఉంది లంబాడిలు మల్లొక్కసారి పంచాయతీ ఎన్నికల్లో ప్రతి తండాలో గులాబీ జండా రెపరేప లాడే విదంగా తండా పంచాయతీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి గులాబీ వనం తో తండాలన్ని అనాథ ఉత్సవంలో కేసీఆర్ మాకు సేవాలాల్ మహరాజ్ రూపంలో అండగా ఉంటున్నారని తాండవాసులు సంతోషని వ్యక్తం చేస్తూ కేసీఆర్ మాట బంగారు తెలంగాణ బాట అని తండా లని కేసీఆర్ వైపు అని మరోసారి రుజువు అయింది కేసీఆర్ కు అన్నీ తండాలో సర్పంచ్లను గెలిపించి కానుకగా ఇచ్చారు...

తెలంగాణ రాష్ట్రం లో గిరిజన బ్రతుకులో వెలుగు వచ్చినంది అంటే అది పార్టీ తోనే, కేసీఆర్ హయాంలో గిరిజనుల అభివృద్ధి జరుగుతుంది కేవలం ఎన్నికల ప్రచారం లో మాయమాటలతో ని ఓట్లు దనుకోవడం తెలుసు అందుకే ఈ సారి లంబాడీలు మహా కూటమికి బుద్ధి చెప్పారు,ఒక గిరిజన నాయకుడు అయితే ప్రభుత్వం మీదా, కేసీఆర్ కుటుంబం పై న దుష్ప్రచారం చేసిన, గిరిజన సమాజానికి ప్రక్క దారి పట్టిచాడానికి. ఎన్నికల ప్రచారంలో మాయమాటలతో గిరిజన లంబాడీల ప్రజల ముందు కూటమి నాయకులు సర్కార్ ను నిదోషిగా చిత్రీకరిచలనీ కుట్రలు చేసిన, ఈ ఎన్నికల లో గిరిజన లంబాడీలు మాయమాట లను నమ్మకుండా,వాళ్ళ ప్రలోబలను లొంగకుండా అభివృద్ధి పక్షాన నిలబడి ఉన్నారు అనడానికి లంబాడీ లా జనాభా ఉన్న ప్రాంతాల్లో పార్టీ ఫలితాలే నిదర్శనమైంది...

గ్రామపంచాయతీ ఎన్నికల లో లంబాడీ ల మరకోసారి ఐక్యతను చాటారు ....

15 ఏళ్లుగా మాతండాలో మా రాజ్యం అనే నినాదంతో పోరాడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా గిరిజనలంబాడీల డిమాండ్ ను పట్టిచుకోలేదు,ఇవ్వాళ లంబాడీలు రాజకీయంగా వెనుకబడి వుండానికి కారణము అయ్యారు ఇదే తాండలు,గూడలను 2004,2009సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గ్రామ ఎంచాయతీ చేసివుంటే గిరిజనులు రాజకీయంగా, అభివృద్ధి పరంగా ఇంత వెనుకబడి వుండేవారు కాదు... రాజకీయగా చేతన్యం వుండేవారు...ఒక్కమాటలో చెప్పాలంటే ఆనాడు కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతోని ప్రజలకు ఉద్యమ చేతన్యం నింపినాడు, ఇవ్వాళ గిరిజనులకు తాండల గ్రామపంచాయతీ చేసి రాజకీయంగా చేతన్యం నింపినాడు, కావాడనికి గిరిజనులకు తమా తండాలను తామే ఆత్మగౌరవ తో స్వయం పాలన చేసుకోవటానికి 3,536 గ్రామపంచాయతీ గుర్తిచారు,దీనిద్వారా తండా,గూడలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంల నుంచి ఎనిధులు వచ్చిన నేరుగా వస్తాయి మాతండాలో... మారాజ్యం సాకారం దిశగా ఇప్పటికే తండాలు గూడలు కొత్త గ్రామ పంచాయతీలకు పాలకమండలి, సర్పంచ్‌లు ఎన్నిక అయిన శుభ సందర్భంగా తండాలో కొత్త కోలాహలం వెలువేతడంతో నవ యువ నాయకత్వానికి గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యాడు. గత 7 దశాబ్దాల గిరిజన జరగని అభివృద్ధి 4.5 సంవత్సరం లోగిరిజనులు ఆత్మగౌరవ తో బతుకడానికి ప్రతి గిరిజనుడి ముఖ ంలో సంతోషం నింపడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు, గిరిజన రిజర్వేషన్ కేసీఆర్‌తోనే సాధ్య అవుతుంది అని నమ్మకం, గిరిజన లంబాడీలది విద్య,ఆర్థిక, రాజకీయంగా రంగంలో అభివృద్ధికి అమడమవు దూరంలో వుండే వాళ్లము,గత ప్రభుత్వంలు మన అభివృద్ధి నిధులు దుర్వినియోగం చేశారు, కాబట్టి ఇగా గిరిజన తండాలో,గూడలో అభివృద్ధి సంకెళ్ళు తెగిపోయింది అని చెప్పకతప్పదు.



అప్రూవర్‌గా మారేందుకు అవకాశం ఇవ్వండి: ఇంద్రాణి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కుమారుడు కార్తి చిదంబరానికి మరిన్ని చిక్కులు తప్పేలా లేవు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో నిందితురాలు ఇంద్రాణి ముఖర్జియా నిర్ణయం ఆయనకు ఇబ్బందులు తెచ్చే విధంగా ఉంది. ఐఎన్ఎక్స్ మీడియా మనీలాండరింగ్ కేసులో ఆయనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం ప్రశ్నించింది. ఈ సంస్థ విదేశాల నుంచి రూ.305 కోట్ల పెట్టుబడులు స్వీకరించేందుకు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి అనుమతులు వచ్చే విధంగా చేయడానికి కార్తి ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు నమోదైన సంగతి తెలిసిందే. ఈ అనుమతులు పి. చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో మంజూరయ్యాయి.

ఇంద్రాణి గతంలో ఐఎన్ఎక్స్ మీడియా డైరెక్టర్‌గా ఉన్నారు. తాను అప్రూవర్‌గా మారుతానని, ప్రాసిక్యూషన్‌కు సాక్ష్యమిచ్చేందుకు అనుమతించాలని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టుకు విన్నవించారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో నిందితుల్లో ఇంద్రాణితోపాటు ఆమె భర్త పీటర్ ముఖర్జియా, కార్తి చిదంబరం కూడా ఉన్నారు. ఇంద్రాణి ప్రస్తుతం ముంబైలోని బైకులా జైలులో ఉన్నారు. షీనా బోరా హత్య కేసులో కూడా ఇంద్రాణిపై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆమె అభ్యర్థనను పరిశీలించిన కోర్టు ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించింది. ఇంద్రాణి గతంలో మేజిస్ట్రేట్‌కు సీఆర్‌పీసీ సెక్షన్ 164 ప్రకారం సాక్ష్యమిచ్చారు.

బిజినెస్

7-2-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**36,971.09**
మార్పు (పా)	4.14
మార్పు (శా)	-0.01

&

నిఫ్టీ	
ఆరంభం	11,070.45
గరిష్ఠం	11,115.30
కనిష్ఠం	11,044.40
ముగింపు	**11,069.40**
మార్పు (పా)	6.95
మార్పు (శా)	0.06

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,563.12	+9.46	+0.08
S&P BSE SENSEX Next 50	31,868.56	+425.98	+1.35
S&P BSE 100	11,271.26	+28.55	+0.25
S&P BSE Bharat 22 Index	3,390.00	+5.86	+0.17

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
ORIENTCEM	72.05	+8.70	+13.73
PCJEWELLER	73.25	+7.15	+10.82
BAJAJELEC	518.80	+44.75	+9.44
CGPOWER	35.55	+3.05	+9.38
TATASTEELPP	39.00	+3.25	+9.09

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELINFRA	110.80	-43.20	-28.05
RPOWER	9.95	-2.80	-21.96
RELCAPITAL	116.20	-27.55	-19.17
RAYMOND	655.45	-55.30	-7.78
RNAVAL	7.79	-0.44	-5.35

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
RELINFRA	110.80	139.57	11401339
RELCAPITAL	116.20	104.43	8466792
RELIANCE	1290.20	96.38	739962
YESBANK	176.75	75.42	4214221
SBIN	287.60	52.19	1799597

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.7459	యూరో	93.5624
యన్	65.29	పౌండ్	82.0147

బ్యాంకు రుణాలు కడుతున్న వారికి, రైతులకు శుభవార్త

వడ్డీ రేట్లు తగ్గించిన ఆర్‌బీఐ

● 25 బేసిస్ పాయింట్లు తగ్గిన రెపో రేటు ● వ్యవసాయ రుణాల పరిమితి పెంపు ● హామీ లేని వ్యవసాయ రుణాల పరిమితి పెంపు నిర్ణయం ● రూ.లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంపు ● ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు నోటీసులు ● రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి ● 2019-20 జీడీపీ వృద్ధి 7.4 శాతం ● ద్రవ్యోల్బణం 3.4 శాతానికి లోపే ● అంచనా వేసిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



న్యూఢిల్లీ: ద్రవ్యోల్బణం దిగివచ్చి, వృద్ధి రేటు పెరుగుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్న వేళ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గిస్తూ శుభవార్త చెప్పింది. ఈ ఉదయం పరపతి సమీక్ష జరుగగా, రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగివచ్చినట్లయింది. రివర్స్ రెపో 6 శాతానికి చేరింది. అలాగే బ్యాంక్ రేటు 6.5 శాతంగా అమలు కానుంది. తగ్గింపు ప్రయోజనాలను బ్యాంకులు వెంటనే రుణ గ్రహీతలకు అందించేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ వ్యాఖ్యానించారు. మొత్తం ఆరుగురు సమావేశం కాగా, వడ్డీ రేట్లను తగ్గించేందుకు డిప్యూటీ గవర్నర్ విరల్ ఆచార్య, ఇండియన్ స్టాటిస్టిక్స్ ఇనిస్టిట్యూట్ చీఫ్ చేతన్ ఘటే లు అంగీకరించలేదు. ఆర్బీఐ చైర్మన్ సహా మిగతా నలుగురూ రెపో రేటు కట్ కు అంగీకరించారు.

2019-20 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి రేటు 7.4 శాతం వరకూ ఉంటుందని, తొలి ఆరు నెలల కాలంలో ద్రవ్యోల్బణం 3.2 నుంచి 3.4 శాతం మధ్య కొనసాగుతుందని అంచనా వేస్తున్నామని ఆయన అన్నారు. ఇదే సమయంలో సింగిల్ ఇండియన్ కంపెనీలో ఎఫ్డీఐ పెట్టుబడులకు ఉన్న 20 శాతం పరిమితిని తొలగిస్తున్నట్టు తెలిపారు. రెపో రేటు తగ్గింపుతో బ్యాంకుల్లో రుణాలు తీసుకుని నెలసరి కిస్తీలు కడుతున్న ప్రతి ఒక్కరికీ లబ్ది కలగనుంది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలను తీసుకున్న వారికి కొంతమేరకు డబ్బు మిగులుతుంది.

వ్యవసాయ రుణాల పరిమితి పెంపు: రైతులకు భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) శుభవార్త చెప్పింది. ఎటువంటి హామీ లేకుండా రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని రూ.లక్ష నుంచి రూ.1.6 లక్షల వరకు పెంచింది. ఈ మేరకు ఆర్బీఐ ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరో ద్వైమాసికి ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ ఈరోజు ప్రకటించింది. ఈ సమీక్ష నిర్ణయాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించింది. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న పెట్టుబడి వ్యయాల దృష్ట్యా ఎటువంటి హామీ లేకుండా రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని పెంచుతున్నట్టు నిర్ణయించింది. ఈమేరకు త్వరలోనే అన్ని బ్యాంకులకు ఆర్బీఐ నోటీసులు జారీ కానున్నాయి. కాగా, హామీ లేకుండా రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని 2010లో లక్ష రూపాయల వరకు పెంచింది.

లాభాల స్వీకరణతో మార్కెట్లు స్థిరం

● ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు ● ఆర్బీఐ సమీక్ష ప్రకటన తరువాత ప్రాఫిట్ బుకింగ్ చేసిన ఇన్వెస్టర్లు ● 4 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్




ముంబై: గురువారం నాడు దేశీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. ఉదయం ట్రేడింగ్ ఉత్సాహంగా ప్రారంభమైనప్పటికీ... ఆర్బీఐ సమీక్ష ప్రకటన అనంతరం ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. దీంతో, ఉదయం నుంచి వచ్చిన లాభాలను కోల్పోయిన మార్కెట్లు చివరకు ఫ్లాట్ గా ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 4 పాయింట్లు కోల్పోయి 36,971కి పడిపోయింది. నిఫ్టీ 9 పాయింట్లు లాభపడి 11,069కి పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో సన్ ఫార్మా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, హీరో మోటో కార్ప్, కోల్ ఇండియా తదితర కంపెనీలు లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్డీఎఫ్సీ లిమిటెడ్, ఎల్అండ్‌టీ, బజాజ్ ఫైనాన్స్ తదితర కంపెనీలు నష్టపోయాయి. ఆర్‌బీఐ గవర్నర్ శక్తి కాంత దాస్ నేతృత్వంలో రెపో రేటు 6.25 శాతానికి దిగిరాగా.. రివర్స్ రెపో 6 శాతానికి చేరింది. అలాగు బ్యాంక్ రేటు 6.5 శాతంగా అమలుకానుంది. ఈ నేపథ్యంలో దాదావు అన్ని రంగాలూ లాభపడ్డాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ సెక్టార్‌లో ఇన్వెస్టర్లు కొనుళ్ల జోరందుకున్నాయి. వీటితో పాటు ఫార్మా, ఆటో 1.6 శాతం చొప్పున ఎగశాయి. సన్ ఫార్మా 5.25 శాతం జంప్‌చేయగా, బజాజ్ ఆటో, ఇన్ఫ్రాటెల్, జీ, యస్ బ్యాంక్, అల్ట్రాటెక్, టాటా మోటార్స్, హీరో మోటో, ఎయిర్‌టెల్, ఎంఅండ్ఎం టాప్ విన్నర్స్‌గా నిలిచాయి. మరోవైపు జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్, గెయిల్, ఆర్ఐఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, హిందాల్కో, వేదాంతా, టైటన్, ఏషియన్ పెయింట్స్ టాప్ లూజర్స్‌గా ఉన్నాయి.

పార్టీలను బ్యాన్ చేస్తాం

- వాట్స్ యాప్ హెచ్చరిక

న్యూఢిల్లీ: భారతదేశంలోని రాజకీయ పార్టీలు తమ సేవలను దుర్వినియోగం చేస్తున్నాయని ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ అసహనం వ్యక్తం చేసింది. తమ ప్రత్యర్థి పార్టీలపై అభ్యంతరకర వ్యాఖ్యలు, వీడియోలను అన్ని రాజకీయ పార్టీలు వాట్సాప్ ద్వారా వైరల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాట్సాప్ అన్ని రాజకీయ పార్టీలకు హెచ్చరిక జారీ చేసింది. తాము సదుద్దేశంతో నిర్వహిస్తున్న వాట్సాప్ సేవలను దుర్వినియోగం చేయవద్దని, అభ్యంతరకర సమాచారాన్ని షేర్ చేయవద్దని సూచించింది. ఎన్నికల నేపథ్యంలో, తాము పూర్తి స్థాయిలో నిఘా పెట్టబోతున్నామని... అభ్యంతరకర సమాచారాన్ని గుర్తించి, తొలగించేందుకు కృషి చేస్తామని చెప్పింది. వాట్సాప్ కమ్యూనికేషన్స్ హెడ్ కార్ల్ వూగ్ మాట్లాడుతూ, వాట్సాప్ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు తమ సేవలను వాడుకుంటున్నట్టు తాము గుర్తించామని... ఇకపై కూడా ఇదే విధంగా వ్యవహరిస్తే వాటిపై నిషేధం విధిస్తామని హెచ్చరించారు. భారీ ఎత్తులో సందేశాలను పంపడం తమ నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. ఆటోమేటెడ్ రోబోటిక్స్ ద్వారా పెద్ద ఎత్తున సందేశాలను పంపడం చేయవద్దని తెలిపారు. ఇదే విషయాన్ని గత ఏడు నెలలుగా రాజకీయ పార్టీలకు తాము వివరిస్తున్నామని చెప్పారు.

మార్కెట్‌లోకి ఒప్పో కే 1 స్మార్ట్ ఫోన్



హైదరాబాద్: ప్రముఖ మొబైల్స్ తయారీదారు ఒప్పో వినూత్న స్మార్ట్‌ఫోన్ 'ఒప్పో కె1'ను భారత విపణిలో ప్రవేశపెట్టింది. న్యూఢిల్లీలో జరిగిన ఈవెంట్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కొత్త 'ఒప్పో కె1' స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. 6.41 అంగుళాల భారీ డిస్‌ప్లేతో వచ్చిన ఈ ఫోన్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగ్న్ 660 ప్రాసెస్ర్, ఆండ్రాయిడ్ 8.1 ఓరియో ఆపరేటింగ్ సిస్టమ్ సపోర్ట్‌తో పనిచేయనుంది. ఈ ఫోన్‌లో చెప్పుకోదగ్గ విశేషం ఇందులోని 'సెల్ఫీ కెమెరా'నే.. 25 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరాను ఇందులో ఏర్పాటు చేశారు. ఇక వెనుకభాగంలో 16, 2 మెగాపిక్సల్ డ్యూయల్ బ్యాక్ కెమెరాలు అమర్చారు. ఈ ఫోన్ ముందుభాగంలో ఇన్ డిస్‌ప్లే ఫింగ్ర్ ప్రింట్ సెన్సార్‌ను ఏర్పాటు చేయడం మరో విశేషం. 4 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజీతో విడుదలైన ఈ ఫోన్ పియానో బ్లాక్, ఆస్ట్రల్ బ్లూ వేరియంట్లలో వినియోగదారులకు లభ్యం కానుంది.

త్రైమాసిక ఫలితాలు వెల్లడించిన ఆదానీ

అహ్మదాబాద్: ప్రముఖ ఆదానీ గ్రూప్‌లో భాగమైన ఆదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్(ఏజీఈఎల్) డిసెంబరు 31, 2018తో అంతమైన మూడవ త్రైమాసికానికి సంబంధించిన సంస్థాగత ఆర్థిక ఫలితాలను వెల్లడించింది. గత తొమ్మిది నెలలో సంస్థకు రూ. 1,377 కోట్ల ఆదాయం లభించగా, ప్రతీయేటా 28 శాతం వృద్ధిని ఇది సూచించింది. ఈబీఐటీడీఏ రూ. 1,240 కోట్లు కాగా ఇది ఏటేటా 112శాతం వృద్ధిని ప్రతిబింబించింది. అలాగూ ఈబీఐటీడీఏ మార్జిన్ 90శాతంగా నమోదైంది. నగదు లాభం రూ.562 కోట్లుగా నమోదై 67శాతం వృద్ధిని వమోదు చేసింది. ఇక ఈ త్రైమానికం విషయానికొస్తే ఆదాయం రూ. 456 కోట్లుగా నమోదైంది. ఇది ప్రతీయేటా 4 శాతం వృద్ధిని నమోదు చేసింది.

'ఆర్ యూ కమింగ్' అంటున్న టైగర్ ష్రాఫ్



ముంబై: బాలీవుడ్ డాన్సింగ్ స్టార్ టైగర్ ష్రాఫ్ తన మ్యూజిక్ వీడియో ఆర్‌యూకమింగ్‌ను తన అభిమానుల కోసం రూపొందించి విడుదల చేశారు. ఈ సందర్భంగా టైగర్ ష్రాఫ్ మాట్లాడుతూ నా దృష్టిలో 8 పీఎం అనగానే పార్టీ టైం అని అనిపిస్తుంటుంది. అది స్నేహితులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపే సమయమని నాభావన. రోజులో పడిన శ్రమనంతా మరచిపోయే కాలం అది. ఆ సమయంలో ఈ మ్యూజిక్ వీడియో ఎంతో వినోదాన్ని ఆనందాన్ని అందిస్తుంది. ఇది అద్భుతమైన వీడియో. దీనిలో ఎన్నో డాన్సింగ్ మూమెంట్లు ఉన్నాయి. రెమో గైడెన్స్‌లో ఇది రూపొందిందని తెలిపారు. కాగా ఈ మ్యూజిక్ వీడియోకు హ్యాపీ ప్రొడక్షన్స్ ఇండియా ఎండీ, అపర్ణా బెనర్జీ, రాడియో ఖైతాన్ సీఓఓ అమర్ సింగ్ నిర్మాతలుగా వ్యవహరించారు.

త్రైమాసిక ఫలితాలను వెల్లడించిన టాటా మోటార్స్

ముంబై: ప్రముఖ టాటా మోటార్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడవ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఈ త్రైమాసికంలో నికర ఆదాయం రూ. 77,001 కోట్లుగా నమోదై 5 శాతం వృద్ధిని సూచించింది. ఈ సమయంలో దేశీయంగా విక్రయాల్లో వృద్ధి సాధించినట్లు తెలిపింది. ఈ త్రైమాసికంలో డి స్టాకింగ్ కారణంగా చైనాలో విక్రయాలు మందగించినట్లు పేర్కొంది. ఈబీఐటీడీఏ రూ. 6,522 కోట్లుగా నమోదై ఒకశాతం వృద్ధిని ప్రతిఫలించింది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ దేశీయంగా ఈ త్రైమాసికంలో స్ట్రాంగ్ మార్కెట్ కనిపించిందని అన్నారు. నూతన ఆవిష్కరణలతో సంస్థ స్థిరమైన ప్రతిఫలాలను అందుకుంటున్నదన్నారు.

జీ గ్రూపు కీలక నిర్ణయం

'డీఎన్ఏ' ఢిల్లీ ఎడిషన్ మూసివేత

● ఆర్థిక ఇబ్బందులే కారణమని సమాచారం ● 2012 నుంచి ఎస్సెల్ గ్రూప్ ఆధ్వర్యంలో పత్రిక ప్రచురణ ● బ్యూరో మాత్రం కొనసాగుతుందని వెల్లడి

న్యూఢిల్లీ: 2012లో భాస్కర్ గ్రూప్ పత్రిక నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంతో అప్పటి నుంచి ఎస్సెల్ గ్రూప్ దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటోంది. అయితే చుట్టుముట్టిన ఆర్థిక ఇబ్బందులతో పత్రిక నిర్వహణ కష్టసాధ్యంగా మారడంతో తమ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న ఆంగ్ల పత్రిక డీఎన్ఏ ఢిల్లీ ఎడిషన్ మూసివేయాలని నిర్ణయించింది. కేవలం ముంబయి ఎడిషన్‌పై మాత్రమే దృష్టిసారించి మిగిలిన వాటిని మూసివేస్తున్నామని, బ్యూరో మాత్రం కొనసాగుతుందని గ్రూప్ ప్రతినిధులను ఉటంకిస్తూ ఒక ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ వార్తా కథనంలో వెల్లడించింది. డెలిగెంట్ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్‌లో డీఎన్ఏ పత్రిక ఒక భాగం.

టీవీ బ్రాండ్ థామ్సన్ జీ 5తో జట్టు: న్యూఢిల్లీ: భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న ఓటీటీ ప్లాట్‌ఫారం థామ్సన్ టీవీ తాజాగా జీఈతో ఎక్స్‌క్లూజివ్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. కేవలం ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే ఫిబ్రవరి 10, 11 తేదీల్లో జరిగే థామ్సన్ టీవీ సేల్ డే సందర్భంగా థామ్సన్ టీవీ కొనుగోలు చేసే తొలి వెయ్యి వినియోగదారులకు ఏడాది పాలు జీ 5 చందాని కాంప్లిమెంటరీ గా థామ్సన్ టీవీ అందించనుంది. ఈ సందర్భంగా భారతదేశంలో థామ్సన్ టీవీ ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ లైసెన్స్ కలిగివున్న ఎస్‌పీపీఎల్ సీఈఓ అవ్‌నీత్ సింగ్ మర్వా మాట్లాడుతూ జీ 5తో ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల మెమెంతో సంతోషిస్తున్నామన్నారు. భారతదేశంలో జీ 5ని ఏడాది పాటు ఉచితంగా అందించే మొదటి బ్రాండ్‌గా థామ్సన్ నిలుస్తుందన్నారు.

తెలుగు ప్యాక్స్‌ను ప్రకటించిన జీ తెలుగు: ట్రాయ్ నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 1 నుంచి వినియోగదారులు తమకు నచ్చిన చానెల్ చూడవచ్చు. ఈ నేపథ్యంలోనే జీ తెలుగు తమ ప్రేక్షకులకు ఆకర్షణీయమైన ప్యాక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. జీ తెలుగు ప్రైమ్ ప్యాక్ నెలకు రూ. 20 నుంచి మొదలుకాబోతున్నదని తెలిపింది. ఈ స్పెషల్ ఆఫర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని ప్రేక్షకులకు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఆకర్షణీయమైన ప్యాక్‌లను తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో వివిధ రకాల ప్యాక్‌లను సిద్ధం చేసింది. అతి తక్కువ ధరకు లభ్యమయ్యే రూ. 20 ప్యాక్‌లో 9 ఛానల్స్ వస్తాయని జీ తెలుగు తెలిపింది.

అణు ఇంధన శక్తిపై విద్యార్థుల మధ్య పోటీ



హైదరాబాద్: అణు ఇంధనశక్తి ఆవశ్యకతపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పించే ఉద్యమంలో భాగంగా శ్రీరాశువంశీ పాఠశాలలో విద్యార్థులకు అణు ఇంధన శక్తి- జాతీయ శక్తి అంశంపై డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలను ప్రభుత్వ ఆధ్వర్యంలోని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఐఎల్) నిర్వహించింది. మొత్తం 230మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా ఆరవ తరగతికి చెందిన సాత్విక మొదటి స్థానంలో, అదే తరగతికి చెందిన రోహన్ రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలతో చిన్నారులలో సృజన మరింతగా పెరుగుతుందన్నారు.

ఫ్యూచర్ కబడ్డీ హీరోస్ ప్రారంభం


ముంబై: ప్రతిభను గుర్తించడం, అభివృద్ధిని ప్రధాన ధ్యేయంగా ఉంచుకున్న వివో ప్రో కబడ్డీ లీగ్‌కు సంబంధించిన నిర్వాహకులు, హక్కుల యజమానులు అయిన మశాల్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా ఫ్యూచర్ కబడ్డీ హీరోస్ ప్రోగ్రాం-2019, భావి కబడ్డీ ఛాంపియన్ సమగ్ర ప్రతిభాన్వేషణ, అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది యువ, అత్యంత ఎక్కువ సామర్థ్యం ఉన్న కబడ్డీ ఆటగాళ్లకు వివో పికెఎల్‌లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. 3 దశలుగా విభజించిన ఎఫ్‌కేహెచ్ కార్యక్రమం ఈ ఏడాది మొదటి దశలో 11 నగరాల్లో ఫిబ్రవరి 5, 2019 నుంచి ముంబైలో ప్రారంభించి, పాట్నా, చండీగఢ్, చెన్నై, హైదరాబాద్, న్యూఢిల్లీ, లక్నో, నాగపూర్, గౌహతి, బెంగళూరు, జైపూర్‌లలో జూనియర్ నేషనల్స్ ద్వారా కొనసాగించనుంది.

చెత్త వేస్తే చాయ్ అందించే మెషీన్

అలహాబాద్: అది తాగేసిన మంచి నీళ్ల బాటిల్ అయినా, తినేసిన తరువాత ప్లేట్ అయినా... చెత్తను తీసుకువచ్చి వేస్తే, వేడివేడిగా చాయ్ ని ఇస్తుందీ మెషీన్. ఉత్తరప్రదేశ్, అలహాబాద్ లో జరుగుతున్న కుంభమేళాలో ఈ స్పెషల్ చాయ్ ఏటీఎం ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తోంది. స్వచ్ఛ భారత్ లో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. కోట్లాది మంది భక్తులు కుంభమేళాకు వస్తున్న వేళ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వినూత్న ఆలోచన చేసినట్టు తెలిపారు. అలహాబాద్ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉన్నందున, తమ ప్రయోగానికి యాత్రికుల నుంచి మంచి స్పందన వస్తోందని, ప్రతి ఒక్కరూ తాము వాడేసిన చెత్తను తీసుకుని వచ్చి, ఇందులో పడేసి టీ తాగి వెళుతున్నారని చెప్పారు.

రూ. 4.79 లక్షల కోట్ల యూపీ బడ్జెట్


● ప్రవేశపెట్టిన యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ● గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ 12 శాతం ఎక్కువ ● ఎక్స్ ప్రెస్ వేలు, రోడ్ల నిర్మాణం, త్రాగునీటికి పెద్దపీట ● గోశాలల నిర్మాణానికి రూ. 758 కోట్లు



లక్నో: ఉత్తరప్రదేశ్ లోని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం 2019-20 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4.79 లక్షల కోట్ల బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి రాజేష్ అగర్వాల్ ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో సీఎం యోగి కూడా ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ. 4,28,384.52 లక్షల కోట్ల కంటే ప్రస్తుత బడ్జెట్ 12 శాతం ఎక్కువ. తన బడ్జెట్ ప్రసంగంలో పలు ప్రజాకర్షక పథకాలను ఆర్థిక మంత్రి ప్రకటించారు. గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ వేకు రూ. 1000 కోట్లు, పూర్వాంచల్ ఎక్స్ ప్రెస్ వేకు రూ. 1,194 కోట్లు, బుందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వేకు రూ. 1000 కోట్లు కేటాయించారు. కన్యా సుమన్ యోజన పథకానికి రూ. 1,200 కోట్లు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు రూ. 758 కోట్లను కేటాయించారు.

రూ. 6000 కోట్లను స్వచ్ఛ భారత్ మిషన్ కు, రూ. 247 కోట్లను గోశాలల నిర్మాణానికి, రూ. 3,488 కోట్లను జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి, రూ. 3000 కోట్లను బుందేల్ ఖండ్, వింధ్య ప్రాంతాల్లోని గ్రామాలకు పైపుల ద్వారా త్రాగునీటి సరఫరాకు కేటాయించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు రూ. 6,240 కోట్లు, జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకానికి రూ. 2,954 కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ. 13,135 కోట్లు కేటాయించారు. కొత్త పథకాల కోసం రూ. 21వేల కోట్లను ప్రకటించారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ల ధరలు పెంపు



న్యూఢిల్లీ: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ రాయల్ ఎన్ ఫీల్డ్ పలు మోడల్స్ ధరలను పెంచింది. 350 సీసీ నుంచి 500 సీసీ సామర్థ్యం ఉన్న మోడల్స్ పై రూ.1500 వరకూ ధరను పెంచింది. అలాగే బుల్లెట్ 350, బుల్లెట్ 500, క్లాసిక్ 350, క్లాసిక్ 500, హిమాలయన్ మోడల్స్ ధరలను కూడా పెంచింది. కొత్త ధరల ప్రకారం బుల్లెట్ 350 బైక్ రూ.1.34 లక్షలకు లభ్యం కానుంది. క్లాసిక్ 350 ఏబీఎస్ రూ.1.53 లక్షలకు చేరుకుంది. ఇక క్లాసిక్ 350 ఏబీఎస్ సిగ్నల్స్ ఎడిషన్ ధర కూడా రూ.1.63 లక్షలకు పెరిగింది. ఇక హిమాలయన్ ఎడిషన్ ధర రూ.1.80 లక్షల నుంచి మొదలుకానుంది. అయితే రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటర్‌సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650 ధరలు మాత్రం యథాతథంగా ఉన్నాయి. ఈ ధరలను ఎందుకు పెంచుతున్నామో కంపెనీ వెల్లడించనప్పటికీ ఉత్పత్తి వ్యయాలు పెరగడమే కారణమని భావిస్తున్నారు. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమల్లోకి రానున్నాయి.

హిమాలయాల్లో సగానికి పైగా మంచు కరిగిపోనుంది : ఐసీఐఎండీ

న్యూఢిల్లీ : హిమాలయ పర్వతాల్లో మూడింట రెండు వంతుల శాతం మంచు కరిగిపోబోతోందని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటెగ్రేటెడ్ మౌంటైన్ డెవలప్‌మెంట్ సంస్థ (ఐసీఐఎండీ) తెలిపింది. తెల్లటి మంచుతో కప్పబడిన హిమగిరులు మంచు కరిగిపోయి, రాతి కొండల్లా మిగిలిపోతాయని సూచించింది. ఈ శతాబ్దం చివరి నాటికి ఇది జరగబోతోందని హెచ్చరించింది. మారుతున్న వాతావరణం, గ్రీన్ హౌస్ వాయువులు దీనికి కారణమని చెప్పింది. వాతావరణ మార్పులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను సక్రమంగా సాగించకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని తన అధ్యయనంలో వెల్లడించింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం ఆసియా ఖండంలోని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇండియా, నేపాల్, చైనా, భూటాన్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలపై తీవ్రంగా ఉంటుందని ఐసీఐఎండీ తెలిపింది. హిమాలయాల నుంచి స్వచ్ఛమైన నీరు 10 ప్రధానమైన నదుల ద్వారా ప్రవహించి 190 కోట్ల మంది ప్రజల అవసరాలను తీరుస్తోందని చెప్పింది. హిమాలయాల్లోని మంచు కరిగిపోతే, నదులు ఎండిపోతాయని, తీవ్ర ఆహార కొరత ఏర్పడుతుందని హెచ్చరించింది. ఈ దేశాల్లోని 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని చెప్పింది. ఈ దేశాల్లో ఇప్పటికే ఆహార అభద్రత నెలకొందని తెలిపింది. హిమాలయాల్లో మంచు కరగడం వల్ల భారీ వరదలు లేదా తీవ్ర కరవు నెలకొనే అవకాశాలు ఉంటాయని అధ్యయనం వెల్లడించింది. దీని వల్ల ఈ ఎనిమిది దేశాల్లోని ఆహార ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపింది. ఈ సందర్భంగా ఐసీఐఎండీ చీఫ్ సైంటిస్ట్ ఫిలిప్పస్ వెస్టర్ మాట్లాడుతూ, మారుతున్న పరిణామాలు దారుణంగా ఉన్నాయని చెప్పారు. వాతావరణ పరిరక్షణకు సంబంధించి అత్యవసర చర్యలు అవసరమని అన్నారు.



మండుటెండలకు సిద్ధం కండి
వాతావరణ శాఖ




న్యూఢిల్లీ : బ్రిటన్ వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తోంది. 2014–2023 దశాబ్దం 150 ఏళ్లలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోద య్యే దశాబ్దంగా రికార్డు సృష్టిస్తుందని సూచించింది. రాబోయే ఐదు సంవత్సరాలలో ఉష్ణోగ్రతల పరిస్థితులను వివరిస్తూ, ప్రీ ఇండస్ట్రి యల్ లెవెల్స్ కన్నా 1 డిగ్రీ సెంటిగ్రేడ్ అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాబోతు న్నట్లు పేర్కొంది. 2015లో మొట్టమొదటిసారి ప్రీ ఇండస్ట్రియల్ లెవెల్ కన్నా 1 డిగ్రీ అధికంగా ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరిగిందని తెలిపింది. అప్పటి నుంచి ఈ పరిస్థితి కొనసాగుతోందని పేర్కొంది. ఈ పెరుగుదల 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు చేరే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతాయని సూచించింది. తాత్కాలికంగానే అయినా 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు సూచించింది. ఉష్ణోగ్రతల నమోదు 1850 నుంచి మొదలైంది. 2018లో నమోదైన ఉష్ణోగ్రతలు నాలుగో అత్యధిక స్థాయి ఉష్ణోగ్రతలని వెల్లడైంది.

కమల్ హాసన్ కీలక ప్రకటన

చెన్నై : మక్కళ్ నీది మయ్యమ్ అధినేత కమల్‌హాసన్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు, పుదుచ్చేరిలోని 40 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తామని ప్రకటించారు. అయితే, తాను ఎక్కడ నుంచి పోటీ చేసేదీ మాత్రం ఆయన ప్రకటించలేదు. తన పార్టీ అవినీతికర పార్టీలతో పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేశారు. అధికార అన్నా డీఎంకేపై ఒంటి కాలిపై లేచే కమల్ ఆరంభం నుంచీ డీఎంకేతో సానుకూలంగా ఉంటున్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లును ఉపసంహరిస్తాం


- కేవలం ఐదు నిమిషాలే... చర్చకు సిద్ధమా?
- మోడీకి రాహుల్ గాంధీ సవాల్
- దేశ భద్రత, రాఫెల్ డీల్‌పై చర్చకు సిద్ధమా?
- 56 అంగుళాల ఛాతీ ఉందని మోడీ చెప్పుకున్నారు
- మోడీ పిరికివాడనే విషయాన్ని నేను గుర్తించాను



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ వణికిపోతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యూపీయే మళ్లీ అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాక్ బిల్లును ఉపసంహరిస్తామని చెప్పారు. మోడీని పరోక్షంగా ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ, 56 అంగుళాల ఛాతీ వణికిపోతోందన్నారు. ఈ దేశం అందరిదీనని చెప్పారు. రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ ఇటీవల చాలా భయపడుతున్నారన్నారు. ఆయన చాలా నిరాశతో కనిపిస్తున్నారన్నారు. విద్వేషాన్ని వ్యాపింపజేయడం వల్ల మనుగడ ఉండదని ఆయన తెలుసుకున్నారన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని రాహుల్ శపథం చేశారు. బీజేపీని ఎండగట్టడంలో కాంగ్రెస్ కార్యకర్తల కృషిని రాహుల్ ప్రశంసించారు. మోడీకి రాహుల్ గాంధీ సవాల్ : ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మాటల దాడిని తీవ్రతరం చేస్తున్నారు. గురువారం ఆయన మోడీకి మరో సవాల్ విసిరారు. దేశ భద్రత, రాఫెల్ డీల్ పై కేవలం ఐదు నిమిషాల చర్చకు మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. 'మోడీ గారు ! మీకు 56 అంగుళాల ఛాతీ ఉందని మీరే చెప్పారు. నాతో ముఖాముఖి చర్చకు రావాలని మీకు సవాల్ విసురుతున్నా' అని రాహుల్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగాల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ ఈ మేరకు సవాల్ విసిరారు. ఒకే వేదికపై ఇద్దరం చర్చలో పాల్గొందామని గతంలోనే మోడీకి తాను సవాల్ విసిరానని, కానీ, తన సవాల్‌ను స్వీకరించేందుకు ఆయన భయపడుతున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. మోడీ పిరికివాడనే విషయాన్ని తాను గుర్తించానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

పేదవాడికీ కనీస ఆదాయం లభించేలా చేస్తామని తాము హామీ ఇచ్చామని, దేశంలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న పేదవారికి కూడా నేరుగా ఈ లబ్ధి అందుతుందని రాహుల్ చెప్పారు.

రెండో రోజు ఈడీ ముందుకు రాబర్ట్ వాద్రా



న్యూఢిల్లీ : యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అల్లుడు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా రెండో రోజు గురువారం కూడా ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విదేశాల్లో అక్రమాస్తులు, ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆరోపణలపై వాద్రా బుధవారం తొలిసారి ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. రెండో రోజు రెండు గంటల పాటు వాద్రాను ఈడీ అధికారులు ప్రశ్నించారు. లండన్‌లోని ఆయన ఆస్తులపై ప్రధానంగా విచారించినట్టు తెలుస్తోంది. అక్రమాస్తుల వ్యవహారంలో వాద్రా ఓ దర్యాప్తు సంస్థ ముందు విచారణకు హాజరు కావడం ఇదే తొలిసారి. బుధవారం వాద్రాను దాదాపు ఐదున్నర గంటలపాటు విచారించిన అధికారులు 40కి పైగా ప్రశ్నలను అడిగినట్లు సమాచారం. బుధవారం వాద్రాకు తోడుగా ప్రియాంక కూడా ఈడీ కార్యాలయం వరకు రావడం తెలిసిందే. కాగా, తనకు విదేశాల్లో ఎలాంటి అక్రమాస్తులూ లేవనీ, రాజకీయ కుట్రతోనే ఇదంతా జరుగుతోందని వాద్రా అంటున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం తనను వెంటాడి వేధిస్తున్నారన్నారు. అక్రమాస్తుల కేసులకు సంబంధించి తనకు ముందస్తు బెయిలు కావాలని వాద్రా గతంలో ఢిల్లీలోని ఓ కోర్టును ఆశ్రయించగా, ఈడీ విచారణకు సహకరించాల్సిందిగా కోర్టు ఆయనకు సూచించింది. ఆర్థిక లావాదేవీలు, లండన్‌లో వాద్రా కొనుగోలు చేసిన, ఆయన అధీనంలో ఉన్న కొన్ని స్థిరాస్తులు మొదలైనవాటిపై వాద్రాను నగదు హవాలా నియంత్రణ చట్టం కింద విచారించి ఆయన వాఙ్మూలాన్ని నమోదు చేస్తామని అంతకు ముందు అధికార వర్గాలు తెలిపాయి. లండన్‌లోని 12, బ్ర్యాన్‌స్టన్ స్క్వేర్‌లో 1.9 మిలియన్ పౌండ్లు ఖర్చు పెట్టి వాద్రా ఓ ఆస్తిని కొన్నాడనీ, ఇందుకు ఆర్థికంగా ఆయన అక్రమ మార్గాలను వాడాడని ప్రధాన ఆరోపణ. లండన్‌లో మరికొన్ని ఆస్తులను వాద్రా అక్రమంగా కలిగి ఉన్నట్లు తమ వద్ద సమాచారం ఉందని కోర్టుకు ఈడీ తెలిపింది.

పంటకాలనీల ఏర్పాటుకు కసరత్తు ముమ్మరం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతుల ఆదాయం రెట్టింపు చేయడం లక్ష్యంగా రాష్ట్రంలో పంటకాలనీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. ఏప్రిల్ నుంచి ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్న పంట కాలనీల ఏర్పాటులో రైతు సమన్వయ సమితులను క్రియాశీలకం చేయాలని యోచిస్తోంది. ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమాపథకాలు విజయవంతం కావడంలో క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులతోపాటు సమన్వయ సమితులు నిర్వహించిన పాత్రను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని, పంటకాలనీల ఏర్పాటులోనూ సమితుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. రైతు సమన్వయ సమితి సభ్యులు పంట కాలనీల ఏర్పాటులో క్రియాశీలకంగా వ్యవ హరించేలా చూడాలని సీఎం భావిస్తున్నారు. సమితుల్లోని సభ్యులకు గౌరవవేతనం ఇవ్వడంతోపాటు విధులకు సంబంధించి నిర్దిష్టమైన మార్గదర్శకాలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు మార్గదర్శకాలకు సంబంధించి కసరత్తు చేయాలని అప్పటి వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలను కోరగా ప్రాథమిక నివేదికను సిద్ధం చేసి, ముఖ్యమంత్రికి అందజేశారు.

త్వరలో వ్యవసాయ శాఖ సర్వే : పంట కాలనీల ఏర్పాటుకు సంబంధించి పంటల వివరాలతోపాటు రైతుల వివరాలను సేకరించడానికి వ్యవసాయశాఖ త్వరలోనే ఒక సర్వే చేపట్టనుంది. గ్రామాలు, మండలాలవారీగా వ్యవసాయ, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని రైతులవారీగా, సర్వే నంబర్లు, పంటలవారీగా సేకరించి జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి అందించనున్నారు. ఈ వానాకాలం నుంచే పైలట్ ప్రాజెక్టు కింద పంట కాలనీలను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రైతు పేరు నుంచి మొదలుకొని మొత్తం 30 అంశాల ద్వారా రైతు పూర్తి సమాచారం తీసుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్, రైతు పేరు, ఆధార్ నెంబర్, తండ్రి లేదా భర్త వివరాలు, జండర్, ధరణీ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన వివరాలు, పుట్టిన తేదీ, సెల్ నెంబర్‌తోపాటు బ్యాంకు వివరాలు సర్వే ద్వారా సేకరిస్తారు. అదేవిధంగా కులం, భూమి వివరాలు సర్వే నెంబర్లతో సహా, ఇందులో సాగుకు అనుకూలంగా ఉన్న భూమి, లేని భూమి వివరాలు పొందుపరుస్తారు. ఆయా పంటల సాగుకు అందుబాటులో ఉన్న ప్రధాన నీటి వనరులైన బావులు, బోర్లు, చెరువు, కాల్వలు, వర్షాధారం ఇలా మొత్తం వనరుల వివరాలు తీసుకుంటారు. అదేవిధంగా సూక్ష్మ, బిందు, తుంపర సేద్యం మొదలైన వివరాలు, భూసార పరీక్షల కార్డు నెంబర్ వంటి వివరాలతోపాటు భూమి రకం నల్లరేగడి, ఎర్ర నేలలు మొదలైన నేలల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదుచేస్తారు. వీటితోపాటు గత ఖరీఫ్‌లో సాగు చేసిన పంట వివరాలు, దిగుబడి, అదేవిధంగా రబీ పంట సాగు, దిగుబడి వివరాలు పొందుపరుస్తారు. ఇవే కాకుండా పండ్లు, కూరగాయలు, మల్బరీ మొదలైన పంటలు సాగు చేస్తే వాటి వివరాలు నమోదు చేస్తారు. వచ్చే వానాకాలం, యాసంగిలో ఏం పంటలు వేస్తారో వివరాలు తెలుసుకుంటారు. అదేవిధంగా వ్యవసాయ పరికరాల వినియోగం, క్రాప్‌లోన్ వివరాలు, పంటల బీమా, పండిన పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్ సౌకర్యం, విత్తనాల ఉత్పత్తి మొదలైన వివరాలు సేకరిస్తారు. వీటితోపాటు ఇప్పటికే మీ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఉంటే వాటి వివరాలు, అదేవిధంగా రైతు స్మార్ట్ ఫోన్ వాడితే అందులో వ్యవసాయ సమాచారం కోసం ఏం యాప్ వినియోగిస్తారో కూడా సర్వే సందర్భంగా నమోదు చేస్తారు. ఈ వివరాల ద్వారా ఏ ప్రాంత రైతులు ఏ పంటలు పండిస్తారన్న దానిపై స్పష్టమైన అవగహన వస్తుంది. నీటి వసతి, మార్కెటింగ్ మొదలైన వివరాలు రావు. దీంతోనే పంటల కాలనీ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. తద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయవచ్చు.



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు చావు దెబ్బ



రాయిపూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య గురువారం భీకర ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలు 10 మంది మావోయిస్టులను కాల్చి చంపాయి. ఘటన స్థలం నుంచి అధికారులు భారీ ఎత్తున మందుగుండు సామగ్రి, 11 తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న మావోయిస్టుల కోసం బలగాలు గాలిస్తున్నాయి. ఈ విషయమై జిల్లా ఎస్పీ మోహిత్ గార్గ్ మాట్లాడుతూ, బైరాన్‌గఢ్ ప్రాంతంలో గురువారం ఎస్టీఎఫ్, డీఆర్జీ సంయుక్త బలగాలు గాలింపు చేపట్టాయని తెలిపారు. ఇంతలోనే మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాల తరఫున ఎలాంటి ప్రాణనష్టమూ సంభవించలేదన్నారు. ఘటన స్థలం నుంచి తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు ముమ్మరం చేశామన్నారు.


మొదటి పేజీ తరువాయి

వానాకాలం నాటికి ఎస్ఆర్ఎస్పీ జలాలు

విద్యాసాగర్ రావు, గంగుల కమలాకర్, ఆరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, గ్యాదరి కిశోర్, నన్నపునేని నరేందర్, వి. సతీష్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.ఎస్.పి. పరిధిలోని మొత్తం ఆయకట్టుకు నీరందించడానికి అనుసరించాల్సిన వ్యూహంపై కూలంకశంగా చర్చించి, నిర్ణయాలు తీసుకున్నారు. ఎక్కడ ఏ సమస్య ఉందో గుర్తించి, దాన్ని అప్పటికప్పుడే పరిష్కరించారు. భూసేకరణకు, ఇతర పనులకు కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు.

గోదావరిలో పుష్కలంగా నీళ్లున్నాయి. ఈ నీటిని ఎత్తిపోయడానికి భారీ వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తున్నం. ఈ ఏడాది వర్షాకాలం నుంచే మేడిగడ్డ నుంచి నీరు ఎత్తిపోసి మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాములకు తరలిస్తాం. అలా తరలించిన నీటిని ఎస్.ఆర్.ఎస్.పి. కాల్వల ద్వారా అన్ని చెరువులను మళ్లించాలి. చెరువులను నింపడమే ప్రథమ ప్రాధాన్యంగా గుర్తించాలి. దీనికోసం ఎస్.ఆర్.ఎస్.పి. కాల్వలన్నింటినీ మరమ్మత్తు చేయాలి. కావాల్సిన చోట తూములు వెంటనే నిర్మించాలి. భూ సేకరణ పూర్తి చేయాలి. రెండో ఫేజులో నిర్మించిన కాల్వలకు లైనింగ్ పూర్తి చేయాలి. అవసరమైతే కాల్వల క్యారీయింగ్ కెపాసిటీ (నీటి ప్రవాహ ఉధృఎతి సామర్థ్యం) ని పెంచుకోవాలి. ఎక్కడ ఏ పనిచేయాలో నిర్ణయించడానికి వెంటనే 50 మంది ఇంజనీర్లను నియమించండి. యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి, అంచనాలు రూపొందించాలి. కావాల్సిన నిధులు వెంటనే మంజూరు చేస్తాం. పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరగాలి. అన్ని పనులూ పూర్తి చేసి, ఎట్టి పరిస్థితుల్లో ఈ వర్షాకాలానికి ఎస్.ఆర్.ఎస్.పి. పరిధిలోని 14.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ప్రాంతం నుంచి మొదలుకుని చివరి ఆయకట్టు కలిగిన డోర్నకల్, తుంగతుర్తి, భూపాలపల్లి, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల వరకు అన్ని దిక్కులకు నీరు అందాలి అని ముఖ్యమంత్రి ఆదేశించారు.



సమావేశంలో ముఖ్యమంత్రి చెప్పిన మరికొన్ని ముఖ్య విషయాలు:

★ కాకతీయ కాలువ– వరద కాలువ మధ్యనున్న లక్షా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి. అవసరమైన చోట తూములు ఏర్పాటు చేయాలి. వెంటనే ఈ పనుల కోసం సర్వే నిర్వహించి, పనులు ప్రారంభించాలి.

★ ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2లో అన్ని డిస్ట్రిబ్యూటరీలకు లైనింగ్ చేయాలి. దీనికోసం వెంటనే అంచనాలు రూపొందించి, టెండర్లు పిలవాలి. ఎండాకాలంలోపు పనులు పూర్తి కావాలి.

★ ఎస్.ఆర్.ఎస్.పి కాల్వల పనులు చేయడానికి ఎక్కడికక్కడ ఎక్కువ మంది కాంట్రాక్టర్లను నియమించాలి. అన్ని చోట్ల పనులు సమాంతరంగా జరగాలి.

★ అన్ని ప్రాజెక్టుల కాల్వలకు సంబంధించిన హద్దులను నిర్ణయించాలి. ప్రాజెక్టుల భూముల సమగ్ర వివరాలను (ఇన్వెంటరీ) రూపొందించాలి.

★ కడెం గేటు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలి

★ ఎస్.ఆర్.ఎస్.పి పంట కాల్వలను ఎవరైనా దున్నుకుంటే, వాటిని పునరుద్ధరించాలి. ఈ విషయంలో ఎమ్మెల్యేలు చొరవ చూపి, రైతులను ఒప్పించాలి.

★ అన్ని ప్రాజెక్టుల ప్రొఫైల్ తయారు చేయాలి. ప్రతీ ప్రాజెక్టుకు ఆపరేషన్ రూల్స్ తయారు చేయాలి.

★ ప్రాజెక్టుల నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయాలి. ఆ నిధులను బడ్జెట్ లోనే కేటాయిస్తాం.

★చనాఖా –కొరాటా పనులు మే 15 నాటికి పూర్తి కావాలి.

★ దేవాదుల నీటిని తరలించే రామప్ప, లక్నవరం, ఘనపూర్, పాఖాల కాల్వల పనులను ఈ ఎండాకాలంలోనే పూర్తి చేయాలి.

★ దేవాదుల ప్రాజెక్టులో భాగంగా నిర్మించతలపెట్టిన పాలకుర్తి, ఉప్పుగల్లు, చెన్నూరు రిజర్వాయర్ల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి మద్దతు
ప్రకటించిన అడారి



అమరావతి, సూర్య బ్యూరో : ఉద్యోగ భద్రతకు ప్రతిబంధకంగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్గ చేస్తూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు నిర్వహించిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి అడారి కిషోర్‌కుమార్ మద్దతు ప్రకటించారు. కొంతకాలంగా ఉపాధ్యాయులు తమ ఆత్మ గౌరవంగా భావిస్తున్న పింఛన్ కోసం పోరాటం చేస్తుండగా దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చకు డిమాండ్గ చేస్తూ గురువారం వీరు అమరావతి వేదికగా అసెంబ్లీని ముట్టడించే ప్రయత్నం చేశారు. దీనిని పోలీసులు అడ్డుకుని అడారి తదితర ఉపాధ్యాయ నాయకులను అరెస్టు చేసి తొలుత పమిడిముక్కల, తదుపరి ఉయ్యూరు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కు అయిన పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్గ చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అప్పుడే ఇక్కడ ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఉద్యోగ భద్రత, పింఛన్ అనేది వారి కుటుంబాలకి సంబంధించిన అంశమని, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను ఎల్లవేళలా ఉపాధ్యాయులకు సహాయ సహకారం అందిస్తానని అడారి ప్రకటించారు. ఉపాధ్యాయిల హక్కుల సాధనలో భాగంగా జరిగే సభలు సమావేశాలకు వెళ్లి సంఘీభావం తెలుపుతూ సమస్యల సాధన తనవంతు ప్రోత్సాహించేందుకు సిద్దంగా ఉన్నానని ప్రకటించారు.

అవసరమైతే ప్రభుత్వం పెన్షన్ రెగ్యులేషన్ అథారిటీకి లేఖ రాసి రాష్ట్ర ఖజానాకు అక్కడి కార్పస్ ఫండ్గ తీసుకు రాగలిగితే అది మన ఉపాధ్యాయులందరికీ మేలు చేకూర్చు తుందని ఆడారి తెలిపారు. తాను అరెస్టు కావటమే కాకుండా అరెస్టయిన ఉపాధ్యాయులందరినీ పోలీసులు అయా స్టేషన్‌లకు తరలించగా వారిని పరామర్శించిన అడారి, ఛలో అసెంబ్లీ నేపద్యంలో పోలీసులు ఉపాధ్యాయులపై తీసుకున్న చర్యలు సరికాదన్న విషయాన్ని ముఖ్యమంత్రి ద ష్టికి తీసుకువెళతానని స్పష్టం చేశారు.

దేవుడే మిమ్మల్ని కాపాడాలి

వివరాల్లోకి వెళితే, బాలికలపై అత్యాచారాల కేసును సీబీఐ అధికారి ఏకే శర్మ విచారిస్తున్నారు. ఇదే సమయంలో సీబీఐ మాజీ బాస్ అలోక్ వర్మ, స్పెషల్ డైరెక్టర్ రాకేష్ ఆస్థానా మధ్య వివాదం నేపథ్యంలో నాగేశ్వరరావును సీబీఐ తాత్కాలిక చీఫ్‌గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలువురు సీబీఐ అధికారులను నాగేశ్వరరావు బదలీ చేశారు. బదలీకి గురైన వారిలో ఏకే శర్మ కూడా ఉన్నారు. అయితే, కేసును ఏకే శర్మ నేతృత్వంలోని టీమ్ మాత్రమే విచారించాలని సుప్రీం అప్పట్లో ఆదేశించింది. తమ ఆదేశాలను సైతం పక్కన పెట్టి ఏకే శర్మను బదలీ చేశారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ మాట్లాడుతూ, నాగేశ్వరరావు, ప్రాసిక్యూషన్ ఇన్‌చార్జి భాసురన్‌లే దీనికి కారణమని అన్నారు. తమ ఆదేశాలతోనే ఆడుకున్నారని, దేవుడు మాత్రమే మిమ్మల్ని కాపాడతాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. యాంటీ కరప్షన్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్‌గా ఉన్న సీబీఐ జాయింట్ డైరెక్టర్ ఏకే శర్మను ట్రాన్స్‌ఫర్ చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించినా కేంద్ర ప్రభుత్వం ఆయనను ఎలా బదలీ చేస్తుందని రంజన్ గొగోయ్ ప్రశ్నించారు. కేబినెట్‌లోని అపాయింట్స్‌మెంట్ కమిటీకి శర్మను బదలీ చేయవద్దనే తమ ఆదేశాలు అందలేదని అనిపిస్తోందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. రాకేష్ ఆస్థానాపై ఉన్న ఆరు కేసులను విచారిస్తున్న శర్మతో పాటు ఐదుగురు అధికారులను సీబీఐ బదలీ చేసింది. అలోక్ వర్మ, రాకేష్ ఆస్థానాలను లీవుపై వెళ్లాలని ఆదేశించిన రోజుల వ్యవధిలోనే ఈ బదలీలు జరిగాయి.

బీసీలకు కాంగ్రెస్ ప్రాధాన్యం

నియమించారు. ముగ్గురు ఎమ్మెల్యేలకు డీసీసీలుగా బాధ్యతలు అప్పగించారు. వీరిలో బాధలుగా ఉన్న వాళ్లకు డీసీసీ లుగా అవకాశం.

వికారాబాద్ః పైలెట్ రోహిత్ రెడ్డి .అసిఫాబాద్ : ఆత్రం సక్కు,భద్రాద్రి కొత్తగూడెంః వనమ వెంకటేశ్వరరావు.

ఎమ్మెల్యేల సతిమణులు.


గండ్ర జ్యోతి, భూపాలపల్లి, నిర్మల గౌడ్ / జగ్గారెడ్డి సంగా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ భార్య సురేఖ మంచిర్యాలజిల్లాకు నియమించారు.

జిల్లాల వారీగా వివరాలు ఇలా...



ఆదిలాబాద్–భార్గవ్ దేశ్‌పాండే,
మంచిర్యాల–కొక్కిర్యాల సురేఖ,
నిర్మల్–రామారావు పటేల్ పవార్,
అసిఫాబాద్–ఆత్రం సక్కు,
కరీంనగర్–మృత్యుంజయం,
జగిత్యాల–లక్ష్మణ్ కుమార్,
పెద్దపల్లి–ఈర్ల కొమురయ్య,
సిరిసిల్ల–సత్యనారాయణ గౌడ్,
నిజామాబాద్–మోహన్ రెడ్డి,
నిజామాబాద్ సిటీ–కేష వేణు,
కామారెడ్డి–కైలాస శ్రీనివాసరావు,
రంగారెడ్డి–చల్లా నర్సింహారెడ్డి,
వరంగల్ అర్బన్, రూరల్–నాయిని రాజేందర్ రెడ్డి,
వరంగల్ సిటీ– కేదారి శ్రీనివాసరావు,
భూపాలపల్లి–గండ్ర జ్యోతిని నియమించారు.
జనగామ–జంగా రాఘవరెడ్డి,
సంగారెడ్డి–నిర్మల గౌడ్,
మెదక్–తిరుపతి రెడ్డి,
సిద్దిపేట–నర్సారెడ్డి,
వికారాబాద్–రోహిత్ రెడ్డి,
మేడ్చల్–కూన శ్రీశైలం గౌడ్,
మహబూబ్‌నగర్–ఒబేదుల్లా కొత్వాల్,
వనపర్తి–శంకర్ ప్రసాద్,
జోగులాంబ గద్వాల్–పటేల్ ప్రభాకరరెడ్డి,
నాగర్‌కర్నూల్–వంశీకృఎష్ణ,
సూర్యాపేట–వెంకన్న యాదవ్,
యాదాద్రి– భిక్షమయ్యగౌడ్,
మహబూబాబాద్–భరతసింహారెడ్డి,
నల్గొండ–కె.శంకర్ నాయక్,
భద్రాద్రి–వనమా వెంకటేశ్వరరావు,
ఖమ్మం–వువ్వాడ దుర్గాప్రసాద్,
గ్రేటర్ హైదరాబాద్–అంజన్ కుమార్ యాదవ్‌ను నియమించారు.

జనసేన సీసీఏ చైర్మన్‌గా పులి శేఖర్
కీలక బాధ్యతలు అప్పగించిన పవన్



అమరావతి,సూర్యబ్యూరో: జనసేన సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్(సీసీఏ) చైర్మన్‌గా పులి శేఖర్‌ను నియమించినట్లు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవాసాంరధుడైన శేఖర్ అమెరికాలో వందల కోట్ల విలువైన వ్యాపారాన్ని వదులుకొని పార్టీకోసం పని చేసేందుకు నిబద్ధతతో వచ్చారని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం కావడంతో ఆయనలో సామాజిక స్పృహతోపాటు పాలనలో పారదర్శకత ఉండాలనే తపన మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, పవన్ ఆలోచనా విధానం, భావజాలం తనను ఎంతో ఆకర్షించాయని, తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని శేఖర్ పేర్కొన్నారు. ఆశాజ్యోతి సంస్థ ద్వారా ఏటా 5వేల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వాహకుడైన పులి శేఖర్ మచిలీపట్నం నుంచి 20ఏళ్ల కిందటే అమెరికా వెళ్లి సెటిలయ్యారు. కాగా, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులుగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పెంటపాటి పుల్లారావు, అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ప్రొఫెసర్ ఎన్.సుధాకర్‌రావు నియమితులయ్యారు. విశ్రాంత ఐపీఎస్ టి.రవికుమార్, ఆయన సతీమణి రమాదేవి జనసేన పార్టీలో చేరారు.



బాబు పాలనలో రాష్ట్రం దివాళా :బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, మేజర్‌న్యూస్:చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ దివాళా తీసిందని వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుత రాష్ట్ర ఆదాయం పెరగలేదు కానీ ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగాయన్నారు. 2 లక్షల 50 వేల కోట్ల రూపాయల అప్పును రాష్ట్ర ప్రజల నెత్తిన పెట్టారని ధ్వజమెత్తారు. ఉదయం లేచిన దగ్గర నుంచి చంద్రబాబు వైఎస్ జగన్ నామస్మరణ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో భాగస్వామిగా ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. ఢిల్లీలో దీక్ష కోసం టీడీపీ ప్రభుత్వం రైల్వేకు కోటి 38 లక్షల రూపాయల ప్రజాధనం చెల్లించిందని వెల్లడించారు. చంద్రబాబు సర్కారు తీసుకొచ్చిన కాపు రిజర్వేషన్ల బిల్లు మోసపూరితంగా ఉందన్నారు. పేద అగ్రవర్ణాల రిజర్వేషన్‌ను ఒక కులానికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కాపులకు ఐదు శాతం కాదు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం రోజుల పాటు జరిగిన శాసనసభ సభ సమావేశాల్లో తనను తాను పొడుగుకోవడానికే చంద్రబాబు సమయన్నాంతా వెచ్చించారని విమర్శించారు. టీడీపీని వ్యతిరేకించే సభ్యులను బెదిరించడానికి అసెంబ్లీని వేదికగా వాడుకున్నారని దుయ్యబట్టారు. తన రాజకీయ జీవితంలో ఇంత పొగరుగా ప్రవర్తించే సీఎంను చూడలేదన్నారు. అసెంబ్లీ ఔన్నత్యాన్ని చంద్రబాబు దిగజార్చారని మండిపడ్డారు.

ఇక ప్రజల చెంతకే ఆర్టీసీ పార్శిల్స్





• బెజవాడలో తొలిప్రయత్నం •టెండర్లు పిలిచిన 'ఆర్టీసీ 'ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తరహాలో సేవలు •రూ.కోటి టార్గెట్

విజయవాడ, సూర్య బ్యూరో : రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) మారుమూల గ్రామాలకు, పట్టణాలకు ప్రయాణీకులను సురక్షితంగా చేర్చడంతోపాటు మరిన్ని సేవలందించే దిశకు శ్రీకారం చుట్టింది. అవి 'ఆర్టీసీ పార్శిల్స్, కొరియర్ సేవలు'. ఇప్పటి వరకు ప్రైవేటు కొరియర్ సంస్థలు మ్రామే సేవలందించేవి. అలా కాకుండా ప్రయోగాత్మక కార్యక్రమం చేపడుతోంది. ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ తరహాలో బెజవాడలో బెజవాడలో పార్శిల్స్, కొరియర్ సేవలను ఇంటింటికీ అందించటానికి ప్రయోగాత్మక కార్యక్రమం చేపడుతోంది. కార్గో ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో నేరుగా ఇంటింటికే పార్శిల్స్, కవర్లను డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించిన ఆర్టీసీ డెలివరీ ఏజన్సీల కోసం టెండర్లను పిలిచింది. ఆర్టీసీ పార్శిల్స్‌ను డెలివరీ చేయటానికి డెలివరీ ఏజన్సీల నుంచి కూడా ఆసక్తి వ్యక్తమౌతోంది. మరికొద్ది రోజులలో రోడ్డు రవాణా సంస్థ టెండర్లను ఖరారు చేసి నగరంలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని పరీక్షించనుంది. ప్రజా రవాణాతో పాటుగా కార్గో రంగంలోకి దిగాలని నిర్ణయించిన రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ముందుగా పార్శిల్స్ , కొరియర్ సేవలను ప్రారంభించింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించిన పార్శిల్స్, కొరియర్ సేవల ద్వారా కష్ణా రీజియన్‌రూ.7 కోట్ల ఆదాయం వచ్చింది. అంతకు ముందు ఏఎల్‌ఎన్ సంస్థ నిర్వహించే పనిని ఆర్టీసీ చేపట్టడం ద్వారా సంస్థకు ఆదాయం లభించింది. ఖర్చులు కంటే రాబడి ఎక్కువుగా ఉండటంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు కూడా దీనిపై మరింత ద ష్టి సారించారు.

ఆర్టీసీకి విస్తత స్థాయిలో బస్సులు అందుబాటులో ఉండటం రోజూ స్థానికంగా, దూర ప్రాంతాలకు నిర్ణీత సమయాలలో బస్సులు అందుబాటులో ఉండటం ద్వారా పార్శిల్స్, కొరియర్ చాలా వేగంగా జరుగుతోంది. దూరప్రాంతాలకు అయితే గరిష్టంగా ఒక రోజులేనే గమ్యస్థానానికి చేరుకుంటోంది.

రికార్డు స్థాయిలో ఆదాయం...

దీంతో 2018-19 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆర్టీసీ కష్ణా రీజియన్ రూ.12 కోట్ల మేర ఆదాయం సాధించింది. ప్రతి నెలా సగటున రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల మేర ఆదాయాన్ని సాధిస్తోంది. జూన్, జూలై, ఆగస్టు నెలల్లో అకడమిక్ స్టేషనరీ రవాణా ద్వారా కార్గో విభాగానికి భారీగా ఆదాయం సమకూరింది. సంక్రాంతి పండుగను ద ష్టిలో ఉంచుకుని డిసెంబరు, జనవరి నెలల్లో గృహోపకరణాలు, వస్త్రాల రవాణా ఎక్కువగా జరగటంతో రికార్డు స్థాయిలో రూ.12 కోట్ల మేర ఆదాయాన్ని సాధించింది. దీంతో కార్గో విభాగాన్ని మరింత బలోపేతం చేయటానికి ఆర్టీసీ కూడా అంతర్గతంగా మార్పులు తీసుకు వచ్చింది. పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ అరైవల్ బ్లాక్‌లో రిసీవింగ్, డెలివరీ విభాగాలు ఒకచోట గందరగోళంగా ఉండటంతో వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించింది. వినియోగదారులలో 'ఆర్టీసీ'పై




మరింత నమ్మకాన్ని పెంపొందించటానికి వీలుగా ఇబ్బందులు లేకుండా పార్శిల్స్ స్వీకరణ, డెలివరీ వంటి అంశాలలో సాంకేతిక వ్యవస్థను తీసుకు వచ్చారు. పార్శిల్స్ విషయంలో గందరగోళం లేకుండా ఉండటానికి ప్రాంతాల వారీగా ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ ఎండీ ఎన్‌వీ సురేంద్రబాబు స్వయంగా కార్గో విభాగం పనితీరును పరిశీలించిన తర్వాత ప్రత్యేకంగా డెలివరీ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అరైవల్ బ్లాక్‌లోనే వైస్క్రీన్స్ థియేటర్ వెనుక భారీ విస్తీర్ణంలో డెలివరీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

డెలివరీ ఏజెన్సీల ద్వారా...

ఈ క్రమంలో అసలు వినియోగదారులు పార్శిల్స్‌ను తీసుకోవటానికి బస్‌స్టేషన్‌కే రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలపై దష్టి సారించారు. ఆర్టీసీ అధికారులు కూడా డెలివరీ ఏజన్సీలను నియమించటం ద్వారా నేరుగా ఇంటికే పార్శిల్స్, కవర్లను అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీని కోసం ఆర్టీసీ టెండర్లు పిలిచింది. టెండర్లకు అనూహ్య స్పందన కూడా వస్తోంది. పలు సంస్థలు ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. టెండర్లు తె రవటానికి మరింత సమయం ఉంది. ఈలోపు ఔత్సాహిక సంస్థలతో ఏ ప్రాతిపదికన డెలివరీ చేస్తాయన్న దానిపై ఆర్టీసీ అధికారులు సమావేశం నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరిన్ని సేవలందించే దిశకు శ్రీకారం చుడుతున్న ఆర్టీసీకి చేయిచేయి కలువుదాం.

సీఎంపై వ్యక్తిగత దూషణ తగదు



మంత్రి జవహర్


అమరావతి, సూర్య బ్యూరో : వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి జవహర్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. చంద్రబాబుపై జగన్ వ్యక్తిగత దూషణ లు హేయమన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ నోరు అదువులో పెట్టుకోకపోతే జగన్‌కు పరాభవం తప్పదని హెచ్చరించారు. జగన్ తన నోటిని శుద్ధి చేసుకోకపోతే ప్రజలే సంప్రోక్షణ చేస్తారన్నారు. జగన్ తన పశుజాతి వ్యాఖ్యలే రోజూ మాట్లాడుతున్నారని మంత్రి జవహర్ దుయ్యబట్టారు.

వైసీపీలో చేరిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి



కడప, మేజర్‌న్యూస్:కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షం లో సుమారు 2వేల మందితో ఆయన పార్టీలో చేరారు. వైఎస్ జగన్ ఈ సందర్భంగా కోట్ల హర్ష వర్ధన్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీపీలతో పాటు, ఏడుగురు ఎంపీటీసీలు, పలువురు సర్పంచ్‌లు కూడా వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.


కాపు రిజర్వేషన్ హామీ ఏమైంది



పేర్ని నాని

హైదరాబాద్, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులను మోసం చేస్తూనే ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పేర్ని నాని వ్యాఖ్యానించారు. కాపులు ఈబీసీల్లో సగం అంటూ మరోసారి చంద్రబాబు కొత్త నాటకానికి తెర తీశారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చిన కాపు రిజర్వేషన్ హామీ ఏమైందని, మంజునాథ కమిషన్ పేరుతో కాలయాపన చేశారంటూ మండిపడ్డారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పేర్ని నాని మీడియా సమావేశంలో మాట్లాడారు. "చంద్రబాబు కాపులను ఏకాకిని చేసే కుట్రలు చేస్తున్నారని, ఈ కుయుక్తులను కాపు సోదరులంతా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి మంజునాథ కమిషన్ నివేదిక ఇవ్వకుండానే అసెంబ్లీలో చట్టం చేశామన్నారన్నారు. కాపులందరూ బీసీలు అయిపోతారని హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. జస్టిస్ మంజనాథ నివేదిక ఇవ్వకుండానే వారి సభ్యులతో రిపోర్ట్ తీసుకుని కాపులను బీసీలలో చేరుస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటన చేశారు. 13 జిల్లాల్లోని కాపు సోదరులు అందరి నోట్లలో స్వీట్లు తినిపించి మీరు బీసీలయ్యారంటూ సంబరాలు చేసి మోసం చేశారని ఆయన విమర్శించారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ




అమరావతి, సూర్య బ్యూరో : తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగు తోంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలకు అభ్యర్థులను నిల బెట్టేలా? లేక స్వతంత్రులకు మద్దతు ఇవ్వాలా? అనే విషయంపై సీఎం చంద్రబాబు సమాలోచనలు చేస్తున్నారు. ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని తొలుత చంద్రబాబు భావించారు. అయితే పరిస్థితుల దష్ట్యా పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ స్థానం మినహా కష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల స్థానాల్లో అభ్యర్థులను నిలిపే అంశాన్ని పరిశీలిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి చైతన్యరాజు, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి కానుమిల్లి సూర్యనారాయణ పార్టీ తరవున బరిలోకి దిగనున్నారు. గతంలో వీరిద్దరు తెదేపా తరవున పట్టభద్రుల స్థానాలకు పోటీ చేసి ఓడిపోయారు. కష్ణా, గుంటూరు జిల్లాల స్థానం కోసం రాయపాటి శ్రీనివాస్ గట్టిగా ప్రయత్ని స్తున్నారు. ఇదే స్థానానికి గొట్టిపాటి రామకష్ణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మంచౌదరి, డాక్టర్ పవన్ పోటీ పడుతున్నారు.

ఏపీఎస్పీ చీఫ్‌గా గోపాలరావు నియామకం



విజయవాడ, సూర్య బ్యూరో : ఏపీఎస్పీ ఐజీ రాజీవ్‌కుమార్ మీనాను గుంటూరు జోన్‌కు ఐజీగా బదిలీ చేసింది. ప్రస్తుతం గుంటూరు ఐజీగా ఉన్న గోపాలరావును ఏపీఎస్పీ చీఫ్‌గా నియమించింది. విజయవాడ సిటీలో శాంతి భద్రతల డీసీపీగా పనిచేస్తున్న గజారావు భూపాల్‌ను మంగళగిరిలోని 6వ బెటాలి యన్‌కు బదిలీ చేసింది.

14న విశాఖకు కేసీఆర్, యోగి ఆదిత్యనాథ్



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈనెల 14న విశాఖకు వె ళ్లన ు న్నార ు. శారదాపీఠంలో ఈనెల 10 నుంచి 15 వరకు అష్టబంధన మహాకుంభాభిషేకం మహో త్సవాలు జరుగను న్నాయి. ఈ మహోత్సవాలకు ఇరువురు ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

సీఎం చంద్రబాబుతో ఆమంచి భేటీ



(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో ప్రకాశం జిల్లా చీరాల ఎమ్మెల్యే ఆమంచి కష్ణమోహన్ భేటీ అయ్యారు. తన నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలపై తొలుత మంత్రి శిద్దా రాఘవరావుతో ఆమంచి చర్చించారు. అనంతరం మంత్రి శిద్దా అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌కు ఆమంచిని తీసుకెళ్లారు. అదే సమయంలో శాసన మండలి సమావేశాలకు చంద్రబాబు వెళ్లడంతో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్‌చంద్రతో కష్ణమోహన్ సమావేశమయ్యారు. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై ఆమంచి ఆయనతో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత సీఎం చంద్రబాబుతో ఆమంచి కష్ణమోహన్ భేటీ అయ్యారు. నియోజకవర్గంలో ఎదురవుతున్న ఇబ్బందులను సీఎం దష్టికి ఆయన తీసుకెళ్లారు. ఆమంచి వాదనను విన్న సీఎం, తన నిర్ణయాన్ని తర్వాత ప్రకటిస్తానని చెప్పినట్లు సమాచారం. సీఎంతో సమావేశం తర్వాత కష్ణమోహన్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. తనకు ఉన్న ఇబ్బందులను మ్రామే చంద్రబాబు దష్టికి తీసుకెళ్లానని ఆమంచి మీడియాతో చెప్పారు. ప్రకాశం జిల్లా చీరాల టీడీపీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆమంచి కష్ణమోహన్ పార్టీని వీడనున్నారని గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ పోతుల సునీతతో విభేదాల దష్ట్యా ఇటీవల తన అనుచరులతో సమావేశమై పార్టీ మార్పుపై ఆయన అభిప్రాయాలను సేకరించారు. ఈ విషయంలో మంత్రి శిద్దా రాఘవరావు జోక్యం చేసుకుని సమస్యను సీఎంకు వివరించాలని సూచించడంతో ఆమంచి కష్ణమోహన్ అమరావతి చేరుకుని చంద్రబాబుతో సమావేశమయ్యారు.

అలా అయితే ఏపీకి హోదా వస్తుంది



ఎన్.రఘువీరారెడ్డి

అనంతపురం, మేజర్‌న్యూస్:2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, ఏపీకి ప్రత్యేక హోదా సాధించి తీరుతామని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ ఈ నెల 10వ తేదీలోగా అసెంబ్లీ, పార్ల మెంట్ స్థానాలకు దరఖాస్తులు అందించాలని కోరారు. హోదా విషయంలో కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ ఉందని, నిజాయి తీగా పోరాడిందని అన్నారు. ఏపీకి హోదా, విభజన హామీలు అమలు అయ్యేది, అవ్వకపోవడమనేది 2019 ఎన్నిలమీదే ఆధారపడి ఉందని రఘువీరా అన్నారు. రాహుల్ ప్రధాని అయితే ఇవన్నీ సాధ్యమని, అందుకు రాష్ట్రం నుంచి మద్దతు కావాలని ఆయన అన్నారు. ఇతర ఏ పార్టీలకు ఓటు వేసినా ప్రత్యేక హోదా రాదన్నారు. ఏపీకి ఇచ్చిన హామీలు తూ.చ. తప్పకుండా అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాఘువీరా అన్నారు.

వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

వైసీపీ నేతల వెల్లడి



కడప, మేజర్‌న్యూస్:ఐదేళ్లలో చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిందేమి లేదని, అవినీతే తప్ప అభివృద్ధి చేయలేదని వైసీపీ నేతలు విమర్శించారు. స్వార్థం కోసం అన్ని వర్గాల ప్రజ లను చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. గురువారం కడపలో జరిగిన వైసీపీ సమర శంఖారావం సభలో పలువురు పార్టీ నేతలు మాటా ్లడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన జరుతుం దని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పేరోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. చంద్రబాబు ధనబలంలో ప్రజల ను ప్రలోభపెట్టాలని చూస్తున్నారని, అంతా అప్ర మత్తంగా ఉండాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బాబు ప్రలోభాలకు తగిన గుణపాఠం చెప్పాల న్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌ను మించిన పోరాట యోధుడు లేరని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో వైసీపీ నేతలను గెలిపించేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

చంద్రబాబు ఏం చెప్పిన నమ్మే స్థితి లేదు-సి. రామచంద్రయ్య

ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబును ప్రజలు మరోసారి నమ్మి మోసపోవడానికి సిద్ధంగా లేరని వైసీపీ నేత సి. రామచంద్రయ్య అన్నారు. చంద్రబాబు ఏం చెప్పిన నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ఆస్తులను కొల్లగొట్టేందుకే అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించ డంలేదని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే చంద్రబాబు పాలనకు చరమగీతం పాడాలని చెప్పారు. చంద్రబాబు ప్రలోభాలకు లొంగి మరో సారి మోసపోవద్దని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని రాక్షస పాలనను అంతమొందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

వైఎస్ జగన్ వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యం-కోరుముట్ల

తన స్వార్థం కోసం నక్కజిత్తుల చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని వైసీపీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు విమర్శించారు. రాష్ట్రాన్ని పీడిస్తున్న చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పాదయాత్ర ద్వారా ప్రజల బాధలు తెలుసుకున్న వైఎస్ జగన్ వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఎవరు భయపడవద్దు : మిథున్ రెడ్డి



అమరావతి, సూర్య బ్యూరో :వైసీపీ నేతలు, కార్యకర్తలపైన టీడీపీ నేతలు అక్రమ కేసులు పెడుతున్నారని, ఎవరూ భయపడొద్దని అందరి బాగోగులు వైఎస్ జగన్ చూసుకుంటారని వైసీపీ నేత మిథున్‌రెడ్డి హామీ ఇచ్చారు. అక్రమ కేసులు పెడుతున్నారని ఎవరూ అధైర్యపడొదన్నారు. అధికారంలోకి రాగానే అక్రమ కేసులన్ని ఎత్తేస్తామని చెప్పారు. ఐదేళ్లుగా చంద్రబాబు చేసిందేమి లేదని విమర్శించారు. ఏ ఒక్క వర్గాన్ని అభివృద్ధి చేయని టీడీపీ నేతలు, అన్నీ చేశామంటూ విధుల్లో తిరగడం సిగ్గుచేటన్నారు.

బాబు ప్రలోభాలకు గుణపాఠం చెప్పాలి-రాచమల్లు

చంద్రబాబు నాయుడు ధనబలంతో ప్రజలను ప్రలోభపెట్టాలని చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలను కోరారు. ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు, అవినీతి సొమ్ముతో మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నేతలు అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. టీడీపీ పాలనకు చరమగీతం పాడే రోజులు త్వరలోనే ఉన్నాయని రాచమల్లు పేర్కొన్నారు.

మన్నవరం ఎన్‌బీపీపీఎల్‌ను తరలించడం లేదు : కేంద్రం వెల్లడి

• గుజరాత్‌కు తరలించే ప్రతిపాదన ఏదీ లేదని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి బాబుల్ సుప్రియో గురువారం రాజ్య సభలో ప్రకటన • రెండో దశ కింద 4,800 కోట్ల రూపాయల పెట్టుబడులతో బాయిలర్, టర్బైన్, జనరేటర్ల (బీటీజీ) తయారీ యూనిట్లను నెలకొల్పాలని ప్రతిపాదన • వ్యాపార కార్యకలాపాలను తొలిదశకు మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయం • రాజ్య సభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అలాంటి అవకతవకలేవీ తమ దృష్టికి రాలేదని యూజీసీ తెలియచేసింది

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్:చిత్తూరు జిల్లా మన్నవరంలోని ఎన్టీపీసీ-బీహెచ్‌ఈఎల్ పవర్ ప్రాజెక్టును గుజరాత్‌కు తరలించే ప్రతిపాదన ఏదీ లేదని భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి బాబుల్ సుప్రియో గురువారం రాజ్య సభలో ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రెండు దశల్లో 600 కోట్ల రూపాయల పెట్టుబడులతో ఈ సంస్థ వ్యాపార కార్యకలాపాలను విస్తరించాలని 2010లో ప్రణాళికను రూపొందించినట్లు ఆయన తెలిపారు. తొలి దశ కింద 1200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈపీసీ ప్రాతిపదికన ప్రాజెక్టులను చేపట్టడంతోపాటు కోల్ హ్యాండ్లింగ్, యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ల నిర్మాణానికి అవసరమయ్యే పరికరాల తయారీని చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే రెండో దశ కింద 4,800 కోట్ల రూపాయల పెట్టుబడులతో బాయిలర్, టర్బైన్, జెనరేటర్ల (బీటీజీ) తయారీ యూనిట్లను నెలకొల్పాలని ప్రతిపాదించినట్టు తెలిపారు.

మార్చి 2011లో జరిగిన ఎన్‌బీపీపీఎల్ బోర్డు సమావేశంలో దేశంలో నెలకొన్న వ్యాపార అవకాశాలపై సమీక్ష జరిగింది. అప్పటికే దేశంలో బీటీజీ ఎక్విప్‌మెంట్ తయారీ రంగంలోకి అనేక జాయింట్ వెంచర్ కంపెనీలు ప్రవేశించడంతో తీవ్రపోటీ నెలకొన్నట్లు సమీక్షలో గుర్తించిన యాజమాన్యం తమ వ్యాపార కార్యకలాపాలను తొలిదశకు మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి తోడు 2011-12 మధ్య కాలంలో దేశీయ పవర్ రంగంలో పెట్టుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. ఫలితంగా ఆర్డర్ల సంఖ్య కూడా తగ్గింది. ఈ నేపథ్యంలో ఎన్‌బీపీపీఎల్ తొలి దశ పెట్టుబడులపై తిరిగి దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడింది. 2015లో రూపొందించిన ఫీజబులిటీ నివేదిక ప్రకారం తొలి దశలో 363.94 కోట్లు మాత్రమే పెట్టాలని నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. ఎన్‌బీపీపీఎల్‌లో 2018 డిసెంబర్ చివరి నాటికి 130 కోట్లు పెట్టుబడిగా పెట్టినట్లు మంత్రి చెప్పారు. ఇందులో 100 కోట్లు ప్రమోటర్ కంపెనీలైన ఎన్టీపీసీ, బీహెచ్‌ఈఎల్ సమకూర్చాయి. ఎన్‌బీపీపీఎల్‌లో వాణిజ్యపరమైన కార్యకలాపాలు 2015 మేలో ప్రారంభమైనట్లు మంత్రి తన జవాబులో పేర్కొన్నారు.

వర్శిటీల్లో ప్రొఫెసర్ల నియామకం వాయిదా : సెంట్రల్ యూనివర్శిటీలతోపాటు ప్రభుత్వం నుంచి గ్రాంట్-ఇన్-ఎయిడ్ పొందుతున్న అన్ని రాష్ట్ర యూనివర్శిటీలు, డీమ్డ్ యూనివర్శిటీలు, యూజీసీ ఇంటర్-యూనివర్శిటీ సెంటర్లలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ నియామక ప్రక్రియను వాయిదా వేయవలసిందిగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గత ఏడాది జూలైలో ఆదేశాలు ఇచ్చినట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ సత్యపాల్ సింగ్ వెల్లడించారు. యూజీసీ ఆదేశాలను అతిక్రమిస్తూ రోస్టర్ పాయింట్లపై స్పష్టత రాకుండానే ఆంధ్రా యూనివర్శిటీలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు యథేచ్ఛగా సాగిపోతున్న విషయం వాస్తవమేనా అంటూ గురువారం రాజ్య సభలో వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అలాంటి అవకతవకలేవీ తమ దృష్టికి రాలేదని యూజీసీ తెలియచేసిందని చెప్పారు.

విశాఖ స్మార్ట్ సిటీకి నిధుల కొరత లేదు:తొలి రౌండ్‌లోనే స్మార్ట్ సిటీగా ఎంపికైన విశాఖపట్నం నగరంలో 1,602 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మొత్తం 28 ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు రూపొందించినా ఇప్పటి వరకు 196 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగినట్లు నగరాభివృద్ధి శాఖ సహాయ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెల్లడించారు. రాజ్య సభలో గురువారం వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 2016లో తొలి రౌండ్‌లోనే విశాఖపట్నం స్మార్ట్ సిటీల జాబితాలో చోటు సంపాదించున్నట్లు తెలిపారు. 2016-17లో విశాఖపట్నం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద తొలి విడత వాయిదా కింద 196 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. రెండో వాయిదా కోసం ఎలాంటి విజ్ఞప్తి రానందున 2017-18లో నిధుల విడుదల జరగలేదు. 2018-19లో తొలి విడత నిధుల వినియోగానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అందిన తర్వాత రెండో వాయిదా కింద 98 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. విశాఖపట్నం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ 2020-21 నాటికి పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు.


ఏపీలో 59 లక్షల బోగస్ ఓట్లు



వైసీపీ నేత ఉమ్మారెడ్డి

చిత్తూరు, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో 59 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఏపీ శాసనమండలి ప్రతిపక్షనేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారాన్ని దుర్వినియోగంచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సర్వేల పేరుతో వైసీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని ఉమ్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జనవరి 11 నుంచి ఇప్పటి వరకు 14 లక్షల ఓట్లను తొలగించారన్నారు. చంద్రబాబు తీరుతో రాజ్యాంగం అపహాస్యమవుతోందన్న ఉమ్మారెడ్డి చంద్రబాబు బడ్జెట అంతా అంకెల గారడీనే అని విమర్శించారు. ప్రత్యేక హోదాను నీరుగార్చి యూటర్న్ తీసుకుంది చంద్రబాబేనని ఆయన ధ్వజమెత్తారు. పోస్టు డేటెడ్ చెక్కులిచ్చి మహిళలను మరోసారి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటి వరకు డ్వాక్రా మహిళల రుణమాఫీ కాలేదన్నారు.

పసుపు-కుంకుమ డబ్బు మహిళల హక్కు




(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : పేదరికంలేని సమాజం కోసం కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మానవ వనరులు, సంక్షేమంపై అసెంబ్లీలో ఆయన గురువారం మాట్లాడారు. తన కులం పేద కులమని, వారిని ఆదు కోవడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. సమా జానికి పేదరికం శాపం వంటిదని చంద్రబాబు అన్నారు. ప్రపంచీకరణతో కులవత్తుల, చేతి వత్తులు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కులవత్తులు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. అగ్రవర్ణాల్లోనూ పేదలున్నారని, మైనార్టీలూ పేదరికంలో మగ్గుతున్నారని వివరించారు. వారిని ఆదుకునేందుకు కషి చేస్తానని వెల్లడించారు.

పసువు-కుంకుమ డబ్బు మహిళల హక్కు:ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు పసువు, కుంకుమ కింద అందించే డబ్బు వారి హక్కని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోదరీమణులకు ఇచ్చే డబ్బు సిద్ధంగా ఉందని, వాళ్లు దేనికి కావాలంటే దానికి ఖర్చుపెట్టుకునేవిధంగా అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. బ్యాంకులు ఇబ్బందులు పెడితే తిరగబడాలన్నారు. మీవల్ల కాకపోతే తనకు ఫోన్ చేయాలని సీఎం అన్నారు. బ్యాంకులు గానీ, అధికారులు గానీ ఎక్కడ తప్పు జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ తప్పుచేసి కావాలని వేధింపులకు గురిచేస్తే, మహిళలు తిరుగుబాటు చేసి ఆ డబ్బులు తీసుకోమని డ్వాక్రా, మెప్మా సంఘాలకు చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

వైసీపీతో అప్రమత్తంగా ఉండాలి

- అన్నగా ఎలా ఉండాలో జగన్‌కు తెలుసా?
- 11న ఢిల్లీలో ధర్మపోరాట దీక్ష
- 10న పర్యటనకు వస్తున్న మోడీకి నిరసన
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు ఓ సిద్ధాంతం అనేదే లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. గురువారం పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్లపై జగన్ ప్రకటనను టీడీపీ నేతలతో సీఎం ప్రస్తావించారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలతో జగన్‌కు దిక్కుతోచడం లేదన్నారు. ప్రభుత్వం వద్ధాప్య పింఛను రూ.2 వేలు ఇస్తుంటే, తాను రూ.3వేలు ఇస్తానంటూ జగన్ ప్రకటించారని మండిపడ్డారు. ఈనెల 11వ తేదీన ఢిల్లీలో ధర్మపోరాట దీక్ష పెద్ద ఎత్తున చేస్తున్నామని, రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుంచి దీనికి మద్దతు పలకాలన్నారు. 10న రాష్ట్ర పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీకి నిరసన తెలువుదామన్నారు. సమష్టి కషితో ఎన్నో విజయాలు అందుకున్నామని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లోనూ తిరుగులేని విజయం సాధించాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 80శాతం ఓటు బ్యాంకు సాధించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎన్నో ఏళ్ల బందరు పోర్టు కల నేడు సాకారం చేసినట్లు సీఎం వివరించారు.



అన్నగా ఎలా ఉండాలో జగన్‌కు తెలుసా?:
అన్న వస్తున్నాడంటూ వైసీపీ చేస్తోన్న ప్రచారంపై సీఎం ప్రస్తావించారు. నేరస్థుడైన జగన్‌ను మహిళలు అన్నగా అంగీకరించరని ఆయన విమర్శించారు. నేరస్థుడు ఎలా ఉండాలో తెలుసు కానీ, అన్నగా ఎలా ఉండాలో జగన్‌కు తెలుసా? చంద్రబాబు వ్యాఖ్యానించారు. మైలవరం నియోజకవర్గంలో ఎస్‌ఐలకు డబ్బులిస్తూ వైసీపీ నేతలు పట్టుపడ్డారన్నారు. వైసీపీ నేతలు ఈ తరహా ప్రలోభాలకు గురి చేసేందుకు సిద్ధమవుతారని, వీరి వ్యవహారంపై నిఘా పెట్టాలని నేతలకు ఆయన సూచించారు. ప్రతి వర్గాన్ని ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షం ఎన్ని ప్రకటనలు చేసినా ఇబ్బందేం ఉండదని, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లాలని సూచించారు. పసువు-కుంకుమ చెక్కుల పంపిణీనే కాకుండా, చెక్కులు బ్యాంకుల్లో వేస్తే డబ్బులు ఇప్పించే బాధ్యతనూ నేతలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

వైసీపీతో అప్రమత్తంగా ఉండాలి:
ప్రభుత్వ పథకాలు ప్రజల్లో బాగా క్లిక్ అయ్యాయని, జగన్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జగన్, వైసీపీ నేతలకు సిద్ధాంతాలు, విలువలు లేవని విమర్శించారు. మైలవరం పోలీసులను ప్రలోభాలకు గురిచేస్తూ అడ్డంగా దొరికిపోయారన్నారు. అక్రమాల ద్వారా అధికారంలోకి రావాలని వైసీపీ నేతల ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ నేతలు ఇప్పటి నుంచే డబ్బు సంచులు బయటకు తీస్తున్నారని, వైసీపీ వ్యవహారాలపై టీడీపీ నేతలు అప్రమత్తంగా ఉండాలని నేతలకు సీఎం సూచించారు. డబ్బులు, అమలుకాని హామీలు ఇస్తే ప్రజలు నమ్మరన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకిరావడం గోడమీద రాసిన సత్యమని చెప్పారు.


10, 11న హోదా, విభజన హామీలపై నిరసనలు తెలపాలని కార్యర్తలకు దిశానిర్దేశం చేశారు. 11న ఢిల్లీ దీక్షలో నేతలందరూ పాల్గొనాలని ఆదేశించారు. రాజకీయ ప్రత్యర్థులపై మోదీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చివరికి సోనియా అల్లుడు వాద్రాను కూడా ఈడీ విచారణకు పిలిపించారన్నారు. అన్ని వ్యవస్థలను మోదీ భష్టుపట్టిస్తున్నారని టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

చంద్రబాబును కలిసిన కళింగ సేవాసమితి ప్రతినిధులు



విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి తమకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపేందుకు అసెంబ్లీ విప్ కూన రవికుమార్ ఆధ్వర్యంలోవచ్చిన కళింగ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి కృతజ్ఞతలు తేలియజేసినారు.

ఏపీ మరో జపాన్ కాకుండా ఉండాలి



సీఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మరో జపాన్ దేశం కాకుండా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ ఏపీలో జనభా తగ్గిపోతోందన్నారు. జనాభా తగ్గిపోతే రోబోలు తయారు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన తెలిపారు. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. పిల్లలను కనడం వల్ల ఏపీని కాపాడుకోగలుగుతామని చెప్పారు. అభివద్ధి చెందామని పిల్లలను వద్దనుకోవడం మంచిది కాదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జీవీఎల్ ఫిర్యాదుల వెనుక కుట్రలు ఉన్నాయి

బుద్ధా వెంకన్న



విజయవాడ, సూర్య బ్యూరో : బీజేపీ ఎంపీ జీవీఎల్ పవర్ బ్రోకర్ అని టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జీవీఎల్ ఫిర్యాదుల వెనుక కుట్రలు ఉన్నాయని ఆరోపించారు. తనను అంత మొందించడానికి వైసీపీ, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని, ఈ విషయంపై డీజీపీకి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న తెలిపారు.

మంగళగిరికి మరో మణిమకుటం

- ఏపీఐఐసీ టవర్స్-1 సిద్ధం
- 2.26 ఎకరాల విస్తీర్ణంలో రూ.110 కోట్ల వ్యయంతో నిర్మాణం
- 2,96,000 చదరపు అడుగుల కార్యాలయ స్థలం
- పారిశ్రామిక, పెట్టుబడుల విభాగాల కార్యాలయాలన్నీ ఒకే భవనంలో ఏర్పాటు
- పెట్టుబడులు పెట్టేవారికి సత్వరం సమాచారం అందే సదుపాయం
- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ప్రారంభం

విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న మంగళగిరి అభివద్ధి సోపానంలో మరో మణిమకుటం చేరింది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ) మంగళగిరిలో ఏపీఐఐసీ టవర్స్ బహుళ అంతస్తుల భవనాల్లో టవర్-1 ప్రారంభానికి సిద్ధమైంది. అత్యంత ఎత్తైన బహుళ అంతస్తులు కలిగిన ఈ టవర్స్ మంగళగిరికే తలమానికంగా నిలుస్తోంది. 2.26 ఎకరాల విస్తీర్ణంలో రూ.110 కోట్ల వ్యయంతో 11 అంతస్తుల సర్వాంగ సుందరమైన భవనాన్ని అనేక ప్రత్యేకతల మేళవింపుతో ఏపీఐఐసీ ఈ టవర్స్‌ను అత్యంత వేగంగా నిర్మాణం పూర్తి చేసింది.

పారిశ్రామిక విభాగాలన్నీ ఒకేచోట...
మంగళగిరిలోని ఏపీఐఐసీ టవర్స్-1 భవనం నిర్మాణం పూర్తి కావడంతో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగాలకు సంబంధించిన కార్యాలయాలన్నీ ఒకే గొడుకు కిందకు రానున్నాయి. ఇప్పటిరకు ఈ విభాగాల కార్యాలయాలకు సొంత భవనాలు లేక విజయవాడలో పలు ప్రాంతాల్లో ఉండేవి. ఇప్పుడు ఏపీఐఐసీ టవర్స్, భవనం పూర్తి కావడంతో ఇవన్నీ ఈ భవనంలోకి మారనున్నాయి. దీనివల్ల పరిశ్రమలకు సంబంధించి, పెట్టబడులకు సంబంధించి అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో ప్రజలకు ఎంతో సౌలభ్యం కలగనుంది. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చేవారికి సర్వేసమస్త సమాచారం ఈ కార్యాలయంలో లభించేలా కూడా ఏర్పాట్లు చేశారు. ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివద్ధి మండలి (ఏపీఈడీబీ), ఏపీఐడీసీ మరియు ఏపీ ఫైబర్‌నెట్ సంస్థ కార్యాలయాలు కూడా ఇందులో కొలువు దీరనున్నాయి. దీంతో పాటు ఈ భవనంలో ఐటీ ఎగ్జిబిషన్ కేంద్రాన్ని కూడా ప్రధాన ఆకర్షణగా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే వారి కోసం సర్వే సమస్త సమాచారం క్షణాల్లో లభించేలా ఒక అంతస్తు మొత్తం దీనికే కేటాయించారు. ఈ అంతస్తులోకి అడుగు పెట్టగానే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి అనుకూల వాతావరణం ఉంది, పెట్టుబడుల ప్రగతి ఎలా ఉంది తదితర అనేక అంశాలు సందర్శకులకు తెలిసేలా అత్యాధునిక సాంకేతికతల మేళవింపుతో ఏర్పాటు చేశారు. ఈ 11 అంతస్థుల భవంతిలో ప్రతి అంతస్తులోనూ ప్రత్యేకతలు మేళవించేలా నిర్మాణం చేపట్టారు.

నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం...
ఏపీఐఐసీ మంగళగిరిలో నూతనంగా నిర్మించిన ఏపీఐఐసీ టవర్స్-1 భవంతిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 3గంటలకు ఈ భవనం ప్రాంగణంలో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మరియు పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి వుల్లారావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, ఏపీఐఐసీ ఛైర్మన్ పి.క ష్ణయ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, ఐఏఎస్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ బాబు.ఏ తదితరులు పాల్గొంటారు.



నేడు సచివాలయంలో మంత్రివర్గ సమావేశం




అమరావతి, సూర్యప్రధానప్రతినిధి: సా.4గం. లకు అమరావతి(వెలగపూడి) సచివాలయంలో ని మొదటి బ్లాకులోని క్యాబినెట్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర వునేఠ తెలియజేశారు.

అరబిక్‌తో ఉపాధి అవకాశాలు

రాష్ట్ర వైద్య విద్య, మైనారిటీ శాఖ మంత్రి


ఎన్.ఎం.డి. ఫరూక్



వెలగపూడి, సూర్య ప్రతినిధి : అరబిక్ భాషను అభ్యసించడం వల్ల పలురంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని రాష్ట్ర వైద్య విద్య, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ద అరబిక్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ సొసైటీ (గుంటూరు), ఎం.హెచ్.పి.ఎస్.(విజయవాడ) ప్రచురించిన 'తస్ హీలూల్ లోగతిల్ అరబీయ' అనే వుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఏడాదిలో అరబిక్ భాషను సులభంగా నేర్చుకోవడానికి 'తస్ హీలూల్ లోగతిల్ అరబీయ' ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ అభిప్రాయపడ్డారు. అరబిక్ భాష అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్ భాషా, వుస్తక రచయిత డాక్టర్ షేక్ మహ్మద్ ఇషాక్ నద్వీ, ఎస్.కె.ఫతుల్లా, ఎస్.కె.ఫరూక్ షూబ్లి, ఎం.డి.కౌసర్ భాషా, ఎస్.కె.అబ్దుర్ రషీద్, ఎస్.కె. హుస్సేన్, ఎస్.కె. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. అమరావతిలో అరబీ, ఉర్దూ యూనివర్శిటీ బ్రాంచి ఏర్పాటు చేయాలని మంత్రి ఫరూక్‌ను ఈ సందర్భంగా ద అరబిక్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ సొసైటీ, ఎం.హెచ్.పి.ఎస్. ప్రతినిధులు కోరారు.

టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వెబ్‌సైట్ ప్రారంభం

తిరుమల, సూర్య ప్రతినిధి : సనాతన ధర్మాన్ని విస్త త ప్రచారం చేసేందుకు టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఉద్ఘాటించారు. హెచ్‌డిపిపి అధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు, తిరుపతి జెఈవో పోల భాస్కర్‌తో కలిసి టిటిడి ఈవో గురువారం టిటిడి పరిపాలన భవనంలోని తమ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ టిటిడి ధర్మ ప్రచారం కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమాలను భక్తులు సులభంగా తెలుసుకునేందుకు డిపిపి వెబ్‌సైట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో ధర్మ ప్రచారకులు, భజన మండలి సభ్యులు, యువత, మహిళలు, ఔత్సాహికులు తమ సభ్యత్వాన్ని సులభంగా నమోదు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో డిపిపి కార్యక్రమల వార్షిక క్యాలెండర్లు, కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశం, వాటి విశిష్టత, ఆయా ప్రాంతాల్లోని ధర్మ ప్రచార మండళ్లు వివరాలు పొందుపర్చామన్నారు. అదేవిధంగా పండుగలు, వాటి విశిష్టత, టిటిడి పంచాంగం, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, అనుబంధ ఆలయాలలో నిర్వహించే ఉత్సవాల వివరాలు, ఫోటోలు పొందుపర్చాలన్నారు. ధార్మిక, స్ఫూర్తిదాయక గ్రంథాలు, ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలను ఈ-బుక్స్‌ను భక్తులు సులభంగా అన్‌లైన్‌లో చదువుకునేలా, డౌన్‌లోడ్గ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. అన్నమాచార్య సంకీర్తనలు, ఇతర వాగ్గేయకారుల భక్తి సంకీర్తనలు భక్తులకు అందుబాటు ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులందరికి ధర్మప్రచార కార్యక్రమాలు చేరేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగ పడుతుందన్నారు. హెచ్‌డిపిపి కార్యక్రమాలకు మొబైల్ యాప్ రూపొందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈవో టిటిడి ఐటి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణునివాసం, శ్రీనివాసం, మాధవం, తిరుమలలో శ్రీవారిసదన్ ప్రాంతాలలో భక్తులకు ఉన్న లాకర్ల సదుపాయాన్ని అనుసంధానం చేసేందుకు తయారు చేసిన అప్లికేషన్‌ను త్వరితగతిన భక్తులకు అందుబాటులోనికి తీసుకురావాలన్నారు. తద్వారా భక్తులు ఎంచుకున్న ప్రాంతంలో లాకర్లు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. టిటిడి గత ఏడాది రూపొందించిన గోవింద మొబైల్‌యాప్ ద్వారా భక్తులకు అందుతున్న సమాచారం, సౌకర్యాలు, అందులోని సాంకేతిక సమస్యలను ఐటి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని టిటిడి కల్యాణమండపాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను వేగవంతంగా పూర్తిచేయాలని, అదేవిధంగా తెలంగాణ, ఇతర రాష్ట్రాలలోని కల్యాణ మండపాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టిటిడిలో చెల్లింవులు, వివిధ శాఖలకు చెందిన టెండర్లు, వేలంలను ఆన్‌లైన్‌లోనే జరిగే విధంగా అప్లికేషన్ రూపొందించాని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం టిటిడి విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునేలా అప్లికేషన్ రూపొందించాలని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లోనే వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో గోపినాథ్ జెట్టి, న్యాయాధికారి వెంకటరమణ నాయుడు, సిఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఫ్ఎ అండ్గ సిఎవో బాలాజి, డిపిపి కార్యదర్శి డాక్టర్ రమణప్రసాద్, డిఈవో రామచంద్ర, ఎస్టేట్ అధికారి విజయసారధి, ఐటి విభాగాధిపతి శేషారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

వైసీపీ, బీజేపీ కుట్రలను తెలియజేయడమే లక్ష్యం



యనమల, విష్ణుకుమార్ రాజు మధ్య ఆసక్తికర చర్చ


వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి యనమల రామకష్ణుడు, బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. రెండు పార్టీల పొత్తులపై ఇరువురి నేతల మధ్య కాసేవు మాటకు మాట నడిచింది. సభలో సామాజిక సాధికారత, సంక్షేమం, మానవ వనరుల అభివద్ధిపై గురువారం జరిగిన చర్చ సందర్భంగా ఇది చోటుచేసుకుంది. 2014లో తెలుగుదేశం పార్టీ, పవన్‌కల్యాణ్ సాయంతో తానిక్కడ కూర్చోగలిగానని, మొదట్లో టీడీపీతో కలిసే వెళ్లినా ఇవ్వుడు బయటకు వచ్చామని విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చిందో, టీడీపీను ఎన్డీయే బహిష్కరించిందో తనకు తెలీదన్నారు. వైసీపీ శాసనసభ్యులను తీసుకుని టీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందని ఎద్దేవాచేశారు. దీనిపై మంత్రి యనమల స్పందిస్తూ టీడీపీను ఎవరూ బయటకు పంపించలేరని, బీజేపీ తీరు నచ్చకే తాము బయటకు వచ్చామన్నారు. బీజేపీను వదిలేసి వచ్చామని, ఒకరకంగా చెప్పాలంటే బీజేపీతో విడాకులు తీసుకున్నామని చెప్పారు. వైసీపీకు మోదీ కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. వైసీపీ తరవున విష్ణుకుమార్ రాజు వకాల్తా వుచ్చుకున్నారని విమర్శించారు. వైసీపీ, బీజేపీ కుట్రలను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా తమ పోరాటం సాగుతుందని యనమల అన్నారు.

ఎపిఎస్ఎస్డిసి నైపుణ్య శిక్షణ



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైవుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్డిసి), జర్మనీకి చెందిన ప్రముఖ ఆటోమోటివ్ సంస్థ బోష్ కంపెనీ కలిసి రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఐటిఐ, డిప్లొమా యువతకు నైవుణ్య శిక్షణ ఇచ్చేందుకు అంగీకారానికి వచ్చాయి. ఈ మేరకు సచివాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్గ ఇన్నొవేషన్ డిపార్ట్ మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెఎస్వీ ప్రసాద్ సమక్షంలో ఎపిఎస్ఎస్డిసి ఎండి అండ్గ సీఈవో డాక్టర్ కతిక శుక్లా, బోష్ కంపెనీ వర్క్ షాప్ బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్గ టెక్నికల్ సేల్స్) ఇండియా హెడ్గ వెంకట్ రమేష్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని 13 జిల్లాల్లో హబ్ అండ్గ స్పోక్ మోడల్‌లో ఆటోమోటివ్ ట్రైనింగ్ సెంటర్లను(ఎ.టి.సి) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో 4 హబ్ సెంటర్లు, 9 స్పోక్ సెంటర్లను 13 జిల్లాల్లోని ఒక్కో ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 13.8 కోట్లని విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, అనంతవురంలోని ప్రభుత్వ ఐటిఐల్లో హబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని ఎపిఎస్ఎస్డిసి ఎండి అండ్గ సీఈవో డాక్టర్ కతిక శుక్లా చెప్పారు. ఇక శ్రీకాకుళం, బొబ్బిలి, కాకినాడ, ఏలూరు, తెనాలి, ఒంగోలు, కడప, డోన్ తిరుపతి ఐటీఐల్లో స్పోక్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ సెంటర్ల ద్వారా ఏడాదికి 5వేల మంది ఐటిఐ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎపిఎస్ఎస్డిసి, బోష్ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న ఈ ఆటోమోటివ్ ట్రైనింగ్ సెంటర్ల(ఎ.టి.సి) ద్వారా ఇంజనీరింగ్, ఐటిఐ, డిప్లొమా విద్యార్థులతోపాటు నిరుద్యోగ యువతలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుంది.

ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



విజయవాడ, సూర్య బ్యూరో : ఏపీ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఉద్యమకారులపై నమోదైన కేసులన్నీ ఎత్తివేసింది. కేసులు ఎత్తివేస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను ఎత్తివేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ, డీజీపీకి సూచించింది.

డ్వాక్రా కొత్త గ్రూపులకు త్వరలో పసుపు-కుంకుమ 2



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రభుత్వం డ్వాక్రా గ్రూవులకు అందించే పసువు, కుంకుమ పథకంలో పేర్లు లేనివారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్టు మెప్మా పీడీ పి.ప్రవీణ ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 18, 2019 నాటికి సంఘం ఉండి ఆన్‌లైన్ జాబితాలో పేర్లు లేనివారికి ప్రభుత్వం మరొక అవకాశం కల్పించింది. ఇలాంటి వారు సభ్యత్వ వివరాలు, బ్యాంక్ పాస్‌బుక్, నకలు, ఆరునెలల సంఘ తీర్మాన ప్రతులు, ఆధార్ నెంబరు, ఈకేవైసీ సర్వే వివరాలు, ఆర్పీలకు, సీవోలకు తెలిపితే ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. ప్రభుత్వం వివరాలను పరిశీలించి అర్హత ఉన్నవారికి పసువు, కుంకుమ-2లో రూ.10 వేలు చెక్కులను అందిస్తామన్నారు. సభ్యుల నుంచి ఎవరైనా డబ్బులు అడిగితే మెప్మా పీడీ కార్యాలయానికి తెలపాలన్నారు.

బడ్జెట్లో హామీల ఊసే లేదు : ఎంపీ గల్లా జయదేవ్



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల ఊసే లేదని, బడ్జెట్‌లో రాష్ట్రాన్ని అస్సలు పట్టించుకోలేదని ఎంపీ గల్లా జయదేవ్ ధ్వజమెత్తారు. గురువారం ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఏపీ విభజన హామీల గురించి ఊసే లేదని ఆరోపించారు. ఏపీకిచ్చిన హామీలు, నెరవేర్చిన వాటిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్గ చేశారు. ఈ మేరకు లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల దేశంలో నిరుద్యోగం పెరిగిందని జయదేవ్ అన్నారు. ఇవ్వుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కచ్చితత్వం, జవాబుదారీతనం లోపించిందని ఎద్దేవాచేశారు. ఏపీ వునర్విభజన చట్టంలోని 29 అంశాల్లో ఏపీకి న్యాయం జరగలేదన్నారు. ఢిల్లీని మించి రాజధాని కడతామని శంకుస్థాపనకు వచ్చినవ్పుడు మోదీ చెప్పారని, తిరుపతి, నెల్లూరు సభల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. రైతులను ఆదుకుంటామంటూ చెప్పి రోజుకు రూ.17 ఇస్తూ చేతులు దులువుకుంటున్నారని, రైతులను అవమానించారని గల్లా విమర్శించారు. ఈ నాలుగేళ్లలో ఏపీలో సీఎం చంద్రబాబు రైతుల ఆదాయం రెట్టింపు చేశారన్నారు. రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, జీఎస్టీ, నోట్ల రద్దుతో ఉన్న ఉద్యోగాలను పోగొట్టారని అన్నారు. ఐదేళ్ల వైఫల్యాలను కప్పివుచ్చుకునేందుకు చివరి బడ్జెట్‌లో ఏవో తాయిలాలు ప్రకటించారని విమర్శించారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు.





మత సామరస్యానికి ప్రతీక
గుణదల మేరీ మాత

గుణదల కొండపై మేరిమాత చర్చికి 71వ వార్షికోత్సవ వేడుకలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. తమిళనాడులోని వేళంకణి మాత తరువాత భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకునే చర్చిల్లో గుణదల కొండ రెండోది కావటం విశేషం. వాస్తవానికి గుణదలమాత ఆలయం క్రైస్తవ పుణ్యక్షేత్రం అయినప్పటికి అన్ని మతాలవారినీ అక్కున చేర్చుకుని మత సామరస్యానికి ప్రతీకగా భాసిల్లుతోంది. ఇక్కడకు వచ్చే యాత్రికులు కొండపైన, గుణదలమాత పుణ్యక్షేత్రంలో కొబ్బరి కాయలు కొట్టటం, తలనీలాలు సమర్పించుకోవటం, పసిపిల్లలకు చర్చి ఫాదర్లుతో పేర్లు పెట్టించుకోవటం, బిడ్డలు కలగని తల్లిదండ్రులు కొండపై చెట్లకు ఊయలలు కట్టటం, కొత్త వాహనాలకు ఫాదర్స్‌తో పరిశుద్ధ జలంతో ప్రార్ధనలు చేయించి ప్రత్యేక ఆశీర్వదింపచేయించుకోవటం ఇక్కడ నిత్యకృత్యంగా జరుగుతూ ఉంటుంది.

రేపటి నుంచి ఉత్సవాలు

గుణదల పుణ్యక్షేత్రంలో మూడురోజుల పాటు జరిగే మేరీమాత ఉత్సవాలు ఈనెల 9వ తేదీ నుంచి అంగ రంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 7 గంటలకు విజయవాడ కథోలిక పీఠం పాలనాధికారి బిషప్ గోవింద్ జోజి, పుణ్యక్షేత్ర గురువులు తొలి సమిష్టి దివ్య బలి పూజ చేయడంతో ఉత్సవాలు మొదలవుతాయి. తిరునాళ్లకు లక్షలాదిగా హాజరయ్యే భక్తుల సౌకర్యార్ధం ఉత్సవ కమిటీ



అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మేరీమాత ఆలయాన్ని రంగు రంగుల తోరణాలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు.

దక్షిణ భారతదేశంలో నాగపట్నం వేళాంగణీమాత పుణ్య క్షేత్రం తరువాత రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా గుణదలమాత పుణ్యక్షేత్రం విరాజిల్లుతొంది. ఈ క్షేత్రానికి దేశ విదేశాల నుండి భక్తులు వస్తుంటారు. రాష్ట్రం నుంచి కూడా కులమతాలకు అతీతంగా వచ్చి తల్లిదీవెనలు పొందు కుంటారు. ఫ్రాన్సులోని లూర్ధు నగరం సహజమైన గుహలో ఉన్న మేరీమాత చర్చును పోలినట్టుగా విజయవాడ శివా రులోని గుణదలలో కూడా సహజమైన గుహలో మేరీ మాత విగ్రహం ఉన్నం దున ఈ క్షేత్రం ప్రసిద్ధమైంది.

ఈ ఆలయ నిర్మాణం వెనుక

ఫాదర్ హ్యాజెస్ పెజ్జోని అనాథలను ఆదుకునేందుకు తొలు త . 1923లో ఆ కొండ చుట్టూ స్థలాన్ని సేకరించి, గుణ దల కొండపై షెల్టర్ ఏర్పాటు చేశారు ఆ తరు వాత ఫాదర్ ఆర్లాటి అభివృద్ధిని కొనసాగించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం 1924లో గుణదలలో సెయింట్ జోసఫ్స్ ఇనిస్టి ట్యూట్ పేరున ఒక అనాథ శరణాలయం ఏర్పాటు చేసింది. దానికి రెక్టర్‌గా ఇటలీకి చెందిన ఫాదర్ పి. అర్లాటి నియు క్తులయ్యారు. ఆయన అదే సంవత్సరం గుణదల కొండపై చిన్న మేరీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో మేరీమాత గుడికి అంకురార్పణ జరిగింది. గుడి అంకురార్పణ జరిగి న నాటి నుంచి అనాథబాలలు, క్రైస్తవ మత కన్యలు, కథోలి కులు (క్యాథలిక్స్) ప్రతి ఏటా ఫిబ్రవరిలో అక్కడ మరి యమ్మ (మేరీమాత) ఉత్స వాలు నిర్వహించు కునే వారు. 1933లో ఫాదర్ అర్లాటి ఆద్వర్యంలోనే ఈ కొండ శిఖరాగ్రాన ఓ శిలువ ప్రతిష్ఠి తమైంది. 1947లో విజయ వా డ నగరంలో స్థిరపడిన తమిళనాడుకు చెందిన కథోలికు లు, ఫాదర్‌అర్లాటి ఆధ్వర్యంలో కొండపై ఆరోగ్య మా త విగ్రహాన్ని ప్రతిష్ఠించి, గుహప్రాంగణంలో విశా లమైన దివ్య బలిపీఠాన్ని నిర్మించారు.

1933లో కొండపై సిలువను ఏర్పాటు చేశా రు. అప్పట్లో ఫిబ్రవరి 11న వార్షికోత్సవం నిర్వహిం చాలని నిర్ణ యిం చారు. అయితే తమిళ కేథలిక్‌లు కొందరు వచ్చి సెప్టెంబ రులో వార్షికోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. అయితే ఈ విధానం కొద్దికాలమే నడిచింది. 1947లో ఫాదర్‌గా వచ్చిన బెట్రోలి ఫిబ్రవరిలోనే వార్షికోత్సవాలు నిర్వహిం చాలని నిర్ణయించారు.

ప్రతిఏటా ఫిబ్రవరి 9 నుంచి

1948లో కలరా ప్రబలిన కారణాన ఆ ఒక్క సంవత్సరం తప్ప ప్రతిఏటా ఫిబ్రవరి 9 నుంచి మూడు రోజుల పాటు మేరీమాత ఉత్సవాలు నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోంది. 195లో గుహకు ఇరువైపు లా ఆర్చిలను నిర్చించి, శిలువ వరకు మెట్లమార్గం ఏర్పాటు చేశారు. ఈ కాలిబాటలో క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించే 14 స్థలాల విశిష్టత వివరించేలా, జపమాల పవిత్ర ˇతను తెలుసుకునేలా క్రీస్తు స్వరూపాలతో క్రీస్తు జీవిత ఘట్టాలను ఏర్పాటు చేశారు. కాలక్రమంలో ఈ క్షేత్రం జనాదరణ పొందడంతో 1971లో పూర్తిస్థాయి చర్చి నిర్మి తం అయ్యింది. ఉత్సవాలకు ముందు తొమ్మిది రోజుల పాటు నవదిన ప్రార్ధనలు, ఆరాధనలు వైభవంగా నిర్వహి స్తారు. అప్పట్నుంచి వార్షిక ఉత్సవాలు జరుగుతు న్నాయి. ఇక్కడ ప్రస్తుతం సిలువ వద్ద దాదావు ఐదువేల మంది ఒకేసారి ప్రార్ధనలు చేసేందుకు అవకాశం ఉంది. దీన్ని మరింత విస్తరిం చనున్నారు.

బెసిలిక హోదా

మహిమగల మేరిమాత చర్చిని మరింతగా విస్తరించి బెసిలిక హోదా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని రెక్టర్ ఫాదర్ జయరాజ్ బసిలిక చర్చిగా ఏర్పడాలంటే స్థల చరిత్ర, ఇక్కడి ఆచార వ్యవహారాలు, ఆలయ విస్తీర్ణం, సంప్ర దాయ పూజలు అన్నీ పరిగణనలోకి తీసుకుంటారు. గుణదల కొండపై మేరి మాత చర్చికి ఘన చరిత్రే ఉంది. వాటికన్ సిటీకి వెళ్లి అక్కడ నుంచి అనుమతి తీసుకు రావాల్సి ఉంది. బెసిలిక హోదా వస్తే ప్రత్యేక దీవెన ప్రదేశంగా మేరిమాత చర్చి మారుతుందని తెలిపారు. ఈ హోదా రావాలంటే మేరిమాత చర్చిని మరింత పెంచాలి. పీఠాన్ని విస్తరిం చాలి. ఇక్కడ ఫాదర్ల సంఖ్యను పరిగణనలోకి తీసు కుని ఆ హోదా ఇస్తారు. బెసిలిక హోదా వచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ హోదాతో విజయ వాడకు ఇప్పటికే ఉన్న పుణ్యక్షేత్ర మహిమ మరింతగా విస్తరించనున్నది.

ఇక ప్రతి ఏటా ఫిబ్రవరి 9, 10, 11తేదీలలో ఇక్కడ ఘనం గా ఉత్స వాలు జరుగుతాయి. దేశవ్యాప్తంగా దాదా వు 13 నుంచి 15 లక్షల మంది భక్తులు ఈ ఉత్సవాలకు హాజర వుతారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతి సమీ పంలో ఉన్న క్షేత్రం కనుక ఈసారి మరిన్ని హంగులతో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2017 ఉత్సవాలకు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు దేశ, విదేశాల నుంచి భక్తులు హాజరవడానికి సిద్ధప డుతు న్నారు.లూర్ధునగర్‌లో వున్న గుణదలమాత ప్రధాన పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు కొండ నడుమున సహజ సిద్ధంగా వెలిసిన గుహలో మరియతల్లి (గుణదలమాత) స్వరూపం, శిఖరానవున్న ఏసుక్రీస్తు శిలువను దర్శిం చుకు ని ప్రత్యేకప్రార్ధనలు చేస్తారు. ఉత్స వాల సందర్భంగా గోల్డె న్ జూబిలేరి యన్స్ ఫాదర్స్ దివ్య ప్రసాదాన్ని క్రైస్తవులకు అంద జేస్తారు.

బెసిలిక చర్చిలు ఎక్కడెక్కడ ?

రోమ్‌లో నాలుగు పెద్ద బెసిలిక చర్చిలు ఉంటే భార తదేశంలో 23 ఉన్నా యి. 1946లో మొట్ట మొదటి బెసిలిక చర్చి గోవాలో ఏర్పాటైంది. తమిళనాడులో ఐదు, కర్నాటక లో రెండు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిల్లో ఒకటి చొప్పున ఉన్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్ చర్చి 2008 లో గుర్తింపు పొందింది. మిగిలినవి కేరళలో ఉన్నాయి. పోప్ ఆధ్వర్యం లోని రోమన్ క్యాథలిక్ మిషన్ (ఆర్సీఎం) నిబంధనల మేరకు మేరిమాత చర్చి నడుస్తోం ది. దాదావు 20 ఏళ్ల క్రిత మే పెద్ద చర్చిగా గుర్తింపు కోసం ప్రయత్నాలు ప్రార ంభమయ్యాయి. అయితే అప్పట్లో ఆర్చి బిషప్ మారంపూడి జోజి హయాం లో పోప్ ఆదేశాల మేరకు పెద్దభవనం ఏర్పా టుకు ప్రత్యేక వెసులు బాటు కల్పించి నప్పటికీ, అనంతరం ఆ ప్రయత్నాలు ముందుకు సాగ లేదు. బిషప్ డాక్టర్ తెలగ తోటి రాజారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు రూపు దిద్దుకుంటున్నాయి. ఇప్పటికే పలు నిర్మాణాలు పూర్తి కావటంతో ఈ ఏడాది భక్తులు వసతికి ఎలాంటి ఇబ్బంది ఉండని ఉత్సవ నిర్వహక కమిటీ చెపుతోంది.

సంప్రదాయాలూ కనిపిస్తాయ్

ఇక్కడికి వచ్చిన భక్తులు మైనపు వత్తులు వెలిగిస్తారు. ఇక్కడ హిందూ దేవాలయాల మాదిరిగా కొబ్బరికాయలు కొడ తారు, తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకుంటారు. చంటి పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం చేస్తారు. చెట్లకు ఉయ్యాల కట్టి తమ కోరికలు తీరాలని ప్రార్ధిస్తారు. వాహన పూజ చేయిస్తారు. కొండదిగువున పుణ్యక్షేత్రం ప్రధాన దేవా లయం ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ప్రధానంగా బిష్ప్గాసి పాఠశాల ఆవరణలో జరిగే సమిష్టి దివ్యబలి పూజ కార్యక్రమాలకు హాజరవుతారు. తాత్కాలిక మరుగు దొడ్లు, పురుషులు తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఐటిఐ కళాశాల ఆవరణలో ఆహ్లాదం కోసం ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఏలూరు రోడ్డులోని పుణ్యక్షేత్రం ప్రధానద్వారం నుంచి భక్తులు వేళాంగణి క్షేత్ర లో మాదిరి ఇసుక మార్గంలో మోకాళ్లతో మొక్కుబడులు తీర్చుకునేలా ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేశారు.

భారీ బందోబస్తు


మూడు రోజులపాటు రాత్రి పగలు సేవలందించే దిశగా పోలీసులు మూడు షిఫ్టుల్లో డ్యూటీ చేయనున్నారు. ఏలూరు రోడ్డుపై భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. దాదావు 1200 మంది పోలీసు సిబ్బంది, అధికారులు విధులు నిర్వ హించను న్నా రు. పుణ్యక్షేత్రంలోని ప్రధానాలయం, బిషప్ ప్రాంగణా ల లో ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేశారు.


– సత్య గోపాల్, విజయవాడ



హిందూ







కిల్ బిల్ పాండేని పరామర్శించిన బన్నీ



ఇటీవలే హార్ట్ సర్జరీ చేయించుకొన్న డా. బ్రహ్మానందాన్ని స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ పరామర్శించారు. ఆయన మునుపటి వలె చురుకుగా సినిమాలు చేయాలని, చేస్తారని అల్లు అర్జున్ అభిలషించారు. అల్లు అర్జున్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'రేసుగుర్రం'లో బ్రహ్మానందం పోషించిన 'కిల్ బిల్ పాండే పాత్ర మేజర్ హైలైట్‌గా నిలవడం తెలిసిందే!!

బాల పరువు బజార్న పడింది





తెలుగులో అసాధారణ విజయం సాధించిన అర్జున్‌రెడ్డి చిత్రాన్ని తమిళంలో వర్మ పేరుతో రీమేక్ చేస్తుండడం తెలిసిందే. ప్రముఖ హీరో విక్రమ్ తనయుడు టైటిల్ రోల్ ప్లే చేసిన ఈ చిత్రం బాల దర్శకత్వంలో తెరకెక్కింది. శివపుత్రుడు వంటి సినిమాను తీసిన బాల వర్మ సినిమాను తీసిన విధానం తమకు నచ్చలేదని, అందుకే ఈ సినిమాను మళ్లీ కొత్తగా తీస్తామని, హీరోగా ధృవ్ ఉంటాడని, మిగతావారంతా కొత్తవాళ్లు ఉంటారని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. ఒక సినిమా ఫస్ట్ కాపీ వచ్చాక కూడా కొంతమేర రీషూట్ చేయడం తరచుగా జరిగే ప్రక్రియే. కానీ.. పోస్ట్ ప్రొడక్షన్ సహా షూటింగ్ మొత్తం పూర్తయ్యాక దాన్ని పక్కన పెట్టి.. మళ్లీ కొత్తగా తీయనున్నామని ప్రకటించడంతో ఈ విషయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశమవుతోంది!!

తెనాలి రామలింగడంత తెలివైనవాడు



యంగ్ హీరో సందీప్ కిషన్ తెనాలి రామకృష్ణ బి.ఎ. బి.ఎల్. అనే అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ చేస్తున్నాడు. కొన్ని రోజుల కింద ఓపెనింగ్ జరుపుకున్న ఈ చిత్ర షూటింగ్ గురువారం కర్నూలులో మొదలైంది. హీరో సందీప్ కిషన్, హన్సిక ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. జి నాగేశ్వర రెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మురళి శర్మ, వరలక్ష్మి శరత్ కుమార్, వెన్నెల కిషోర్, పృధ్వి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శేఖర్ చంద్ర ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు!!

డబ్బింగ్ మొదలైంది



మహేష్‌బాబు తాజా చిత్రం మహర్షి డబ్బింగ్ మొదలైంది. ఏప్రిల్ 25న విడుదల కానున్న ఈ చిత్రాన్ని వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు–అశ్వినీదత్–పి.వి.పి సంయుక్తంగా నిర్మిస్తుండడం తెలిసిందే. తొలి చిత్రం మున్నాతో నిరాశపరిచి, మలి చిత్రం బృందావనం నుంచి వరుస విజయాలు సాధిస్తున్న వంశీ పైడిపల్లి తొలిసారి మహేష్‌బాబుతో రూపొందిస్తున్న చిత్రం కావడం, భరత్ అనే నేను వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత మహేష్‌బాబు



నటిస్తున్న చిత్రం కావడం వంటి కారణాలు మహర్షి చిత్రంపై అంచనాలు పెంచుతున్నాయి. దేవిప్రసాద్ సంగీతం సమకూర్చుతున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండడం తెలిసిందే!!

ప్రేమ్ పరిచయం



తెలుగు సినిమా నిర్మాణరంగంలోకి మరో కొత్త నిర్మాణ సంస్థ పరిచయమవుతోంది. ఆ సంస్థ పేరు ప్రేమ్ ప్రొడక్షన్స్. ఈ బ్యానర్‌పై రూపొందుతున్న తొలి చిత్రం ప్రేమ పరిచయం. ది నేచర్ ఆఫ్ లవ్ అనేది ట్యాగ్ లైన్. రజత్ రాఘవ్, సిద్ధికా శర్మ, కరిష్మా కౌల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా శివ.ఐ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఎం.పెరమాండ్లు నిర్మాత. రామానాయుడు స్టూడియోలో అత్యంత కోలాహలంగా జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో తెలంగాణ సాంస్కృతిక సారధి మామిడి హరికృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాభినందనలు తెలిపారు. ఈ చిత్రం ద్వారా అవకాశం కల్పించిన నిర్మాతకు.. దర్శకుడు, నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతంః అగస్త్యన్, సినిమాటోగ్రఫిః మాదేష్, ఎడిటర్ః నందమూరి హరి!!

పైరసీ నేపథ్యంలో ప్రేమకథ



ఇప్పటివరకు తెలుగు సినీ పరిశ్రమలో పలు విభిన్న నేపథ్యాల్లో ప్రేమకథలు వచ్చాయి. కానీ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సినిమా పైరసీ నేపథ్యంలో హీరో హీరోయిన్ పేరుతో ఓ వైవిధ్యమైన ప్రేమకథ రాబోతుంది. అడ్డా ఫేం జీయస్ కార్తీక్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో నవీన్‌చంద్ర కథానాయకుడిగా, గాయత్రి సురేష్, పూజా జవేరి నాయికలు నటిస్తున్నారు. ఏ పైరెటెడ్ లవ్‌స్టోరీ అనే ఉపశీర్షికతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని స్వాతి పిక్చర్స్ పతాకంపై భార్గవ్ మన్నె నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

అభిమన్యు సింగ్, కబీర్‌సింగ్, జయప్రకాష్ రెడ్డి, షేకింగ్ శేషూ, రణధీర్, గౌతంరాజు, శివన్నారాయణ, బమ్‌చిక్ బబ్లూ, సారిక రామచంద్రరావు తదితరులు నటిసున్న ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, ఆర్ట్: కిరణ్‌కుమార్ మన్నె, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: వెంకట్ గంగాధరీ, ఎడిటర్: జునైద్ సిద్ధికి, ఫైట్స్: రియల్ సతీష్!!

సల్మాన్–షారుక్ కలయికలో





సల్మాన్‌ఖాన్–షారుక్‌ఖాన్ ఇద్దరూ కలిసి కరణ్–అర్జున్, హమ్ తుమ్హారే హై సనమ్, కుచ్‌కుచ్ హోతాహై వంటి మూడు నాలుగు చిత్రాల్లో నటించారు. ఇవి కాకుండా ఒకరు హీరోగా నటించిన చిత్రాల్లో మరొకరు అతిధి పాత్రలు పోషించారు. కానీ ఇద్దరూ సూపర్‌స్టార్స్‌గా ఎదిగాక కలిసి నటించలేదు. అయితే వీరిద్దరినీ కలిపి తాజాగా ఓ చిత్రంలో నటింపజేసేందుకు బాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇద్దరు హీరోలు ఇందుకు సానుకూలంగా ఉన్నారని.. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం. ఇండియన్ సినిమా మార్కెట్ రోజురోజుకూ అనూహ్యంగా పెరిగిపోతున్నందున.. సల్మాన్‌ఖాన్–షారుక్ ఖాన్‌లను ఒకే సినిమాలో ఎకామిడేట్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని బాలీవుడ్ ట్రేడ్ పండిట్స్ వ్యాఖ్యానిస్తున్నారు!!

ఏజెంట్ వెర్సస్ ఏంజెల్



నవీన్ పొలిశెట్టి, శృతి శర్మ జంటగా నటిస్తున్న ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. దర్శకుడు స్వరూప్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. మార్చిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మార్క్ రాబిన్ సంగీతం అందిస్తుండగా.. సన్నీ కురపాటి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మళ్లీ రావా లాంటి చిత్రాన్ని నిర్మించిన రాహుల్ యాదవ్ నక్క స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు!!

స్వార్థం సరికాదని సరికొత్తగా చెప్పే చిత్రం



స్వలాభం కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చే రాజకీయ నాయకులను మాత్రమే మనం ఎన్నుకోవాలనే కథాంశంతో 'నేనే ముఖ్యమంత్రి' చిత్రం నిర్మించాం. విద్యార్థులే దేశ భవిష్యత్తు కాబట్టి , వారు భవిష్యత్తులో ఎలాంటి నాయకుణ్ని ఎన్నుకోవాలి? ఎలాంటి నాయకుణ్ని ఎన్నుకోవద్దు అని మా సినిమా చూసి తెలుసుకుంటారని వారి సమక్షంలో నందిగామలోని చైతన్య కాలేజ్‌లో మా చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు 'నేనే ముఖ్యమంత్రి' నిర్మాతల్లో ఒకరైన అట్లూరి నారాయణరావు. శ్రీ వైష్ణవి ఫిలింస్, ఆలూరి క్రియేషన్స్ పతాకాలపై అట్లూరి నారాయణరావు, ఆలూరి సాంబశివరావు సంయుక్తంగా 'నేనే ముఖ్యమంత్రి' చిత్రాన్ని నిర్మించారు. దేవిప్రసాద్, వాయు తనయ్, శశి, సుచిత్ర ప్రధాన పాత్రల్లో మోహన్ రావిపాటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈరోజు విడుదవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ నందిగామలోని చైతన్య కాలేజ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు!!



షెల్టర్ హోమ్ కేసు : ఢిల్లీ కోర్టుకు బదలాయించిన సుప్రీం

న్యూఢిల్లీ : షెల్టర్ హోమ్‌ల నిర్వహణ పట్ల బీహార్ ప్రభుత్వం తీరును సుప్రీం కోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. ముజఫర్‌పూర్ షెల్టర్ హోమ్‌లో బాలికలపై లైంగిక వేధింపుల కేసును ఢిల్లీ కోర్టుకు బదలాయించాలని ఆదేశించింది. షెల్టర్ హోమ్ కేసుల న్నింటినీ బీహార్ సీబీఐ కోర్టు నుంచి ఢిల్లీలోని పోక్సో సాకేత్ ట్రయల్ కోర్టుకు రెండు వారాల్లోగా తరలించాలని ఆదేశించింది. ఆరు నెలల్లోగా షెల్టర్ హోమ్ కేసుల విచారణను ముగించాలని సాకేత్ కోర్టును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ నేతృత్వంలోని సుప్రీం బెంచ్ ఆదేశించింది. గత ఏడాది ముజఫర్‌పూర్ వసతి గృహంలో దాదాపు 40 మందికి పైగా బాలికలపై అఘాయిత్యాలు జరిగిన వార్త బయట పడడంతో దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. బ్రజేష్ ఠాకూర్ అనే వ్యక్తి నడుపుతున్న ఎన్జీవో ఆధ్వర్యంలోని వసతి గృహంలో ఈ దారుణాలు చోటు చేసుకున్నాయి. కాగా, కేసు రికార్డుల తరలింపు, సాక్షుల హాజరు వంటి అంశాల్లో సీబీఐకి సహకరించాలని బీహార్ ప్రభుత్వాన్ని కోరింది. దేశవ్యాప్తంగా కలకలం రేపిన ముజఫర్‌పూర్ షెల్టర్ హోమ్ కేసులో గత ఏడాది డిసెంబర్ 19న సీబీఐ చార్జిషీట్ నమోదు చేసింది. దీనిపై వివరణ ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని దర్యాప్తు ఏజెన్సీని సుప్రీం బెంచ్ ఆదేశించింది. షెల్టర్ హోమ్‌లో చిన్నారు లపై లైంగిక అకృత్యాలు సాగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని బీహార్ ప్రభుత్వాన్ని కోర్టు నిలదీసింది. ఈ కేసులకు సంబంధించిన సమాచారాన్ని అందించని పక్షంలో ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి కోర్టు సమన్లు జారీ చేస్తుందని స్పష్టం చేసింది. ముజఫర్‌పూర్‌లో ఓ ఎన్జీవో నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్‌లో పలువురు బాలికలపై హోమ్ నిర్వాహకులు లైంగిక దాడి జరిపారనే ఆరోపణలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నివేదిక ద్వారా షెల్టర్ హోమ్ బాలికలపై లైంగిక వేధింపుల ఉదంతం గత ఏడాది మేలో వెలుగు చూసింది.

రాబర్ట్ వాద్రాకు దీదీ ఆపన్నహస్తం



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్‌కతా పోలీసు కమిషనర్‌పై సీబీఐ దాడి, విదేశీ ఆస్తులకు సంబంధించి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ విచారణ సంఘటనలు కాంగ్రెస్ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలను మరింత దగ్గర చేశాయి. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు మొదటి నుంచి ఐక్యతా రాగాన్ని ఆలపిస్తున్నప్పటికీ ఢిల్లీ పీఠాన్ని ఎవరు అధిష్ఠించాలన్న అంశంలో రాజీ కుదరక ఈ ఇరు పార్టీలు కాస్త దూరంగానే ఉంటూ వచ్చాయి. గత ఆదివారం సీబీఐకి చెందిన 40 మంది అధికారులు కోల్‌కతా పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ నివాసాన్ని ముట్టడించడం, అందుకు నిరసనగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధర్నా చేపట్టడం తెలిసిందే. ఈ వార్త తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మమతకు ఫోన్ చేసి పార్టీ మద్దతు ప్రకటించారు. రాహుల్ గాంధీ బావ రాబర్ట్ వాద్రాకు బ్రిటన్‌లో అక్రమంగా ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలపై ఈడీ అధికారులు బుధవారం, గురువారం ఆయనను విచారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మమత కూడా స్పందించి రాహుల్‌కు మద్దతుగా నిలిచారు. వాద్రాకు కేవలం షోకాజ్ నోటీసు జారీ చేసి విచారణ పేరుతో హంగామా చేస్తున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. మనమంతా ఐక్యంగా ఉన్నంత కాలం మనల్ని ఎవరు, ఏమీ చేయలేరు అని ఆమె బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'బీజేపీకే పాస్ సీబీఐ హై తో హమారే పాస్ ఘట్‌బంధన్ హై' అని ఉత్తర ప్రదేశ్ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేస్తామని ప్రకటించిన అఖిలేష్ యాదవ్, మాయావతి సంయుక్తంగా నినదించారు. వారు కూడా ఇప్పుడు వాద్రా విషయంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. అఖిలేష్, మాయావతిలపై కూడా సీబీఐ దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షాలు లక్ష్యంగా సీబీఐ దాడులు జరిగితే ఆ పార్టీలు కకావికలంగా విచ్ఛిన్నం అవుతాయని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ ఈ సీబీఐ దాడుల కారణంగా ప్రతిపక్షాల మధ్య ఐక్యత మరింత బలపడే సూచనలు కనిపిస్తున్నాయి.

మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను విచారిస్తుండడంపై మమత స్పందన

ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది



కోల్‌కతా : మనీ లాండరింగ్ కేసులో ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను అధికారులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందించాల్సిందిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీని మీడియా కోరగా త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆమె అన్నారు. రాబర్ట్ వాద్రా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ పంపినట్టే ఆయనకు కూడా నోటీసులు పంపారని, విచారణకు ఆయన హాజరయ్యారని చెప్పారు. కేంద్రాన్ని ఎదుర్కొనే విషయంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైనే ఉంటాయని అన్నారు. యూకేలో ఆస్తులను కొన్న అంశానికి సంబంధించి రాబర్ట్ వాద్రా విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ, అసమంజసమైన, అన్యాయమైన, హానికరమైన క్రిమినల్ ప్రాసిక్యూషన్‌ను తాను ఎదుర్కొంటున్నానని చెప్పారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే తనపై ఇదంతా జరుగుతోందని విమర్శించారు.

నితిన్ గడ్కరీకి సోనియా ప్రశంసలు

- లోక్ సభలో ఆసక్తికర సన్నివేశం
- గడ్కరీని అభినందిస్తూ బల్లను చరిచిన సోనియా
- ప్రశ్నోత్తరాల సమయంలో గడ్కరీ శాఖ పని తీరుపై చర్చ
- పార్టీలకతీతంగా ఎంపీలందరూ తన శాఖ పని తీరును ప్రశంసిస్తున్నారన్న గడ్కరీ
- బల్ల చరిచి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సభ్యులు



న్యూఢిల్లీ : కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పని తీరుపై లోక్ సభలో గురువారం ప్రశంసలు కురిశాయి. ప్రశ్నోత్తరాల సమయంలో గడ్కరీ శాఖపై రెండు ప్రశ్నలను స్పీకర్ చర్చకు స్వీకరించారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ, 'పార్టీలతో సంబంధం లేకుండా ఇక్కడ ఉన్న అందరు ఎంపీలు వారి నియోజకవర్గాల్లో మా శాఖ ద్వారా జరిగిన పనులపై ప్రశంసిస్తున్నారు' అని తెలిపారు. వెంటనే బీజేపీ సభ్యులంగా బల్లలను చరుస్తూ అభినందలను తెలిపారు. ఈ సందర్భంగా మధ్య ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ లేచి నిలబడి గడ్కరీ కృషికి సభ అభినందనలు తెలపాలని స్పీకర్ సుమిత్ర మహాజన్‌ను కోరారు. వెంటనే లోక్ సభలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. అప్పటి వరకు గడ్కరీ చెబుతున్న విషయాలను ఎంతో ఓపిగగా వింటున్న యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ... గడ్కరీని అభినందిస్తూ బల్లను చరిచారు. ఆ తరువాత లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీలు అందరూ బల్లను చరుస్తూ గడ్కరీని అభినందించారు. ఉత్తర ప్రదేశ్‌లోని తన నియోజకవర్గంలో ఉన్న రహదారుల సమస్యపై సానుకూలంగా స్పందించారని గత ఆగస్టులో ధన్యవాదాలు తెలుపుతూ గడ్కరీకి సోనియా లేఖ రాశారు. 'ఇంటిని సరిగా చూసుకోలేనివారు దేశాన్ని ఎలా మేనేజ్ చేస్తారు' అంటూ ఇటీవల గడ్కరీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ కూడా ప్రశంసించిన సంగతి తెలిసిందే. బీజేపీలో గట్స్ ఉన్న నేత మీరు మాత్రమేనని గడ్కరీని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలోని మౌలిక వసతులను అభివృద్ధి చేయడంలో ఆయన అద్భుతంగా కృషి చేశారన్న దానిపై ఆమె ఏకీభవించారు. లోక్‌సభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో గడ్కరీ మంత్రిత్వశాఖకు సంబంధించిన రెండు ప్రశ్నలపై చర్చ జరిగింది. దేశంలోని రహదారుల విస్తరణపై అమలు చేసిన పథకాలు, చేపట్టనున్న పనులపై ఆయన పూర్తి వివరణ ఇచ్చారు. 'తమ తమ నియోజకవర్గాల్లో నా మంత్రిత్వశాఖ చేపడుతున్న పనులపై పార్టీలకు అతీతంగా ఎంపీలు నన్ను మెచ్చుకుంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు. గడ్కరీ మాట్లాడుతున్నంత సేపు సోనియా గాంధీ నవ్వుతూ, తల ఊపుతూ కనిపించడం విశేషం. బీజేపీ సభ్యుల హర్షధ్వానాల మధ్య గడ్కరీ తన ప్రసంగాన్ని ముగించగానే మధ్య ప్రదేశ్ బీజేపీ ఎంపీ గణేశ్ సింగ్ లేచి నిలబడి ఓ ప్రతిపాదన చేశారు. 'కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి చేపట్టిన అద్భుతమైన పనులను సభలోని సభ్యులంతా మెచ్చుకోవాలి' అంటూ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు విన్నవించారు. దీంతో సోనియా కూడా మెచ్చుకోలుగా బల్లలు చరవడం మొదలు పెట్టారు. ఆమెను చూసి లోక్‌సభలో కాంగ్రెస్ సభా పక్ష నేత మల్లికార్జున ఖర్గే సహా ఆ పార్టీ ఎంపీలు అంతా గడ్కరీ సేవలను మెచ్చుకుంటూ బల్లలు చరిచారు. కాగా, రాయ్‌బరేలీ నియోజకవర్గ సమస్యలపై సానుకూలంగా స్పందించినందుకు గత ఏడాది ఆగస్టులో సోనియా గాంధీ నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు చెబుతూ లేఖ రాసినట్టు వార్తలు వచ్చాయి. ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి సోనియా గాంధీ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

వారం రోజుల్లో సిరియాలో ఐసిస్ పూర్తిగా అంతమవుతుంది



వాషింగ్టన్ : మరో వారం రోజుల్లో సిరియాలో ఉగ్ర సంస్థ ఐసిస్ పూర్తిగా కనుమరుగవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇప్పటికే ఆ దేశంలో ఐసిస్‌ను భారీ ఎత్తున దెబ్బ తీశామని, మిగిలిన స్థావరాలను కూడా వారం రోజుల్లో ఐసిస్ కోల్పోనుందని చెప్పారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కాన్ఫరెన్స్‌కు 70కి పైగా దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. సిరియా, ఇరాక్‌లలో యూఎస్ మిలిటరీ, తమ భాగస్వాములు, సిరియన్ డెమోక్రాటిక్ బలగాలు కలసి ఐసిస్ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాయని ఈ సందర్భంగా ట్రంప్ చెప్పారు. వారం రోజుల్లో సిరియాలో ఇస్లామిక్ టెర్రరిజాన్ని పూర్తిగా అంతమొందించామనే విషయాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించే విధానానికి అమెరికా కట్టుబడి ఉంటుందని చెప్పారు.

స్టింగ్ ఆపరేషన్ తాలూకు పూర్తి వివరాలు వెల్లడించండి



వాషింగ్టన్ : అమెరికాలోని నకిలీ విశ్వ విద్యాలయ వ్యవహారంలో యుఎస్ హోమ్ లాండ్ సెక్యూరిటీ చేపట్టిన స్టింగ్ ఆపరేషన్ తాలూకు పూర్తి వివరాలు వెల్లడించాలని ఆ దేశ చట్ట సభ్యులు డిమాండ్ చేశారు. భారతీయ అమెరికన్ రాజా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రిపబ్లిక్, డెమోక్రట్ల బృందం ఈ మేరకు హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం, యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) విభాగాలకు లేఖ రాసింది. నిర్బంధంలో ఉన్న విద్యార్థుల విచారణ సరైన రీతిలో జరుగుతుందా లేదా అనే విషయాన్ని వాకబు చేసిన చట్ట సభ్యులు న్యాయపరంగా దక్కాల్సి అన్ని హక్కులు వారికి కల్పిస్తున్నారా లేదా అన్నదానిపై వివరాలు కోరారు. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలు సహా తాజా సమాచారం ఎప్పటికప్పుడు తెలియజేయాల్సిందిగా లేఖలో కోరారు.


నకిలీ విశ్వవిద్యాలయం పేరుతో 130 మంది విదేశీ విద్యార్థుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి అక్రమ వీసాలు ఇప్పించారన్న ఆరోపణలపై అమెరికన్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం 8 మంది భారతీయ విద్యార్థులను అరెస్టు చేసింది. పే అండ్ స్టే రాకెట్ గుట్టు రట్టు చేసేందుకు భాగంగా డెట్రాయిట్‌లో ఫార్మింగ్టన్ విశ్వవిద్యాలయం పేరుతో హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగమే ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఈ అంశంలో వారు దోషులుగా తేలితే గరిష్ఠంగా ఐదేళ్లు శిక్ష పడనున్నది.

గో సంరక్షణ, అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్



న్యూఢిల్లీ : గో సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం వాటి సంరక్షణ, అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం రాష్ట్రీయ కామధేను ఆయోగ్ పథకాన్ని ప్రకటించింది. గోవులను పెంచడం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఆదాయం పెంచేందుకు ఈ కమిషన్ కృషి చేయనుంది. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి రాష్ట్రీయ కామధేను ఆయోగ్‌కు ఆమోదం తెలిపింది. 2019-20 మధ్యంతర బడ్జెట్‌లో రూ. 750 కోట్లు కేటాయించాలని కేంద్రం నిర్ణయించినట్టు న్యాయ, ఐటీ శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్ తెలిపారు. పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం లేదంటే యానిమల్స్ సైన్సెస్‌తో పాటు కేంద్ర, రాష్ట్రాలకు చెందిన ఇతర సంస్థలతో రాష్ట్రీయ కామధేను ఆయోగ్ కలసి పని చేయనుందని మంత్రి పేర్కొన్నారు.

'మీటూ'లో నా పేరు రాకపోవడం అదృష్టం



ముంబయి : 'మీటూ' ఉద్యమం సినీ సెలబ్రిటీలు, రాజకీయవేత్తలతో పాటు పలువురు ప్రముఖుల వెన్నులో చలి పుట్టించిన సంగతి తెలిసిందే. దీని దెబ్బకు ఎంతో మంది పరువు బజారున పడింది. దీనిపై భారతీయ జనతా పార్టీ నేత, సినీ నటుడు శత్రుఘ్న సిన్హా తనదైన శైలిలో చమత్కరించారు. విజయవంతమైన వ్యక్తి పతనం కావడం వెనుక కూడా ఓ మహిళ ఉంటుందని చెప్పారు. తాను 'మీటూ' ఉద్యమాన్ని కించపరచడం లేదని ఆయన స్పష్టం చేస్తూ, తన వ్యాఖ్యల్లో ఉన్న చమత్కారాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 'మీటూ' కాలం నడుస్తోందని, విజయవంతమైన వ్యక్తి పతనం వెనుక కూడా ఓ మహిళ ఉంటుందనే నిజాన్ని చెప్పడానికి సిగ్గు పడకూడదని సిన్హా తెలిపారు. పురుషుడి పతనం వెనుక మహిళ ఉంటుందనే విషయం 'మీటూ' ఉద్యమం ద్వారా తనకు అర్థమయిందని చెప్పారు. 'మీటూ'లో తన పేరు రాకపోవడం తన అదృష్టమని అన్నారు. తన భార్య మాటను తాను వింటానని, ఆమెను రక్షణ కవచంగా వాడుకుంటానని చెప్పారు. తన జీవితం ఎలాంటి ఇబ్బందులూ లేకుండా హాయిగా సాగిపోతోందని దీని ద్వారా బయటి ప్రపంచానికి చూపించగలనని అన్నారు. తన భార్య పూనమ్ తన ప్రపంచమని, తన దేవత అని కొనియాడారు. తన గురించి ఎవరైనా ఏదైనా చెప్పాలనుకుంటున్నా ఏదీ చెప్పవద్దని కోరారు. మహిళల ధైర్యానికి తాను శాల్యూట్ చేస్తున్నానని సిన్హా చెప్పారు. తమకు జరిగిన అన్యాయం గురించి మహిళలు ధైర్యంగా చెబుతుండడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

మమత ధర్నాలో పాల్గొన్న పోలీస్ బాస్‌లకు కేంద్రం షాక్!



న్యూఢిల్లీ : ఇటీవల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఐపీఎస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఊహించని షాక్ ఇవ్వనున్నదా? వారికి బహూకరించిన పతకాలను సైతం వెనక్కి తీసుకోనున్నదా? అవుననే అంటున్నాయి కేంద్ర ప్రభుత్వ వర్గాలు. సీబీఐ విచారణ పేరుతో కేంద్రం తమపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపిస్తూ మూడు రోజుల పాటు సీఎం మమత కోల్‌కతా వేదికగా భారీ ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ధర్నాలో పశ్చిమ బెంగాల్ డీజీపీ వీరేం ద్ర సహా పలువురు ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. యూనీ ఫామ్ సర్వీసుల్లో సేవలు అందిస్తున్న అధికారులు ఓ రాజకీ య పార్టీ నిర్వహించే ధర్నాలో పాల్గొనడంపై కేంద్రం తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి లేఖ రాసిన కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ మమత ధర్నాలో పాల్గొన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు సమాచారం. సదరు ఐపీఎస్ అధికారులకు ప్రదానం చేసిన పతకాలను ఉపసంహరించుకోవడంతో పాటు కేంద్ర డిప్యూటేషన్ నుంచి కూడా వీరిని దూరం పెట్టాలని కేంద్రం నిర్ణయించింది. పశ్చిమ బెంగాల్ డీజీపీ వీరేంద్రతో పాటు వినీత్ కుమార్ గోయల్ (ఏడీజీ, డైరెక్టర్, సెక్యూరిటీ), అనూజ్ శర్మ (ఏడీజీ లా అండ్ ఆర్డర్), గ్యాన్‌వంత్ సింగ్ (సీపీ, విధాన్ నగర్), సుప్రతిమ్ సర్కార్ (సీపీ) తదితరులపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైనట్టు వినిపిస్తోంది. కాగా, కోల్‌కతా సీపీ రాజీవ్ కుమార్ అఖిల భారత సర్వీసు (ప్రవర్తనావళి) నిబంధనలు ఉల్లంఘించారనీ, ఆయనపై చర్యలు తీసుకోవాలపి కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఇంతకు ముందే లేఖ రాసినట్టు వార్తలు వచ్చాయి. అయితే, కేంద్రం నుంచి తనకు ఎలాంటి అభ్యర్థనా రాలేదంటూ సీఎం మమత తోసిపుచ్చారు. చిట్ ఫండ్ కుంభకోణం కేసుల్లో సిట్ బృందానికి సారథ్యం వహిస్తున్న సీపీ కీలక సాక్ష్యాధారాలు మాయం చేశారని సీబీఐ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.

సప్నా చౌదరి డ్యాన్స్ కార్యక్రమంలో తొక్కిసలాట



న్యూఢిల్లీ : సప్నా చౌదరి... దక్షిణ భారతావనికి ఈ పేరు పెద్దగా పరిచయం లేదు గానీ, ఉత్తర భారతదేశంలో మాత్రం కుర్రకారుకు నిద్ర పట్టనీయదు. ఏ పెద్ద కార్యక్రమం జరిగినా ఆమె నృత్య కార్యక్రమం ఉండాల్సిందే. హర్యానాకు చెందిన సప్న స్వయంగా పాడుతూ చేసే డ్యాన్సులకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఆమె రాజ్‌గఢ్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన వేళ, ఇసుకేస్తే రాలనంత మంది అభిమానులు రాగా, తొక్కిసలాట జరిగింది. ఈ ఘటన బుధవారం రాత్రి జరగగా, ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్టేజ్ పైకి సప్న రాగానే, తమ సీట్లపై నుంచి లేచిన అభిమానులు ముందుకు తోసుకు వచ్చారని, నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయని కారణంగా తొక్కిసలాట జరిగిందని పోలీసులు తెలిపారు.

అంచనాలకు మించి అభిమానులు రావడంతో కార్యక్రమం ప్రారంభం నుంచే వారిని అదుపు చేయడం కష్టమైందని, ఓ దశలో పోలీసులతో ఫ్యాన్స్ వాగ్వాదానికి దిగారని తెలిపారు. పోలీసులపై రాళ్లు పడడంతో, ఆందోళనకారులపై లాఠీచార్జ్ చేయాల్సి వచ్చిందని అన్నారు. తొక్కిసలాట జరుగుతున్న విషయాన్ని గమనించిన పోలీసులు సప్నా చౌదరిని క్షేమంగా వేదికపై నుంచి దించి, సురక్షిత ప్రాంతానికి చేర్చారు. కాగా, గత సంవత్సరం నవంబర్‌లో బెగూసరాయ్‌లో జరిగిన ఛాత్ పూజలో డ్యాన్స్ చేసేందుకు సప్న వచ్చిన వేళ కూడా ఇదే తరహా ఘటన జరగగా, ఒకరు మరణించారు. మరి ఏడుగురికి గాయాలు అయ్యాయి.

రాజకీయాల్లోకి టీవీ రాముడు


- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న అరుణ్ గోవిల్
- కాంగ్రెస్‌లో చేరికకు సర్వం సిద్ధం
- వచ్చే ఎన్నికల్లో ఇండోర్ నుంచి పోటీ
- ఇండోర్‌లో బీజేపీకి చెక్ చెప్పేందుకు కాంగ్రెస్ వ్యూహం



ఇండోర్ : ఎనభయ్యో దశకంలో దేశ ప్రజలను విశేషంగా ఆకర్షించిన రామానంద్ సాగర్ 'రామాయణం'లో నటించిన అరుణ్ గోవిల్ ఎంతో పేరు సంపాదించుకున్నాడు. రాముడిగా అరుణ్ నటకు దేశం ఫిదా అయింది. ఇప్పుడీ రాముడు రాజకీయాల్లోకి రాబోతున్నాడు. త్వరలోనే కాంగ్రెస్‌లో చేరబోతున్న అరుణ్ గోవిల్ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి బరిలోకి దిగబోతున్నట్టు సమాచారం. భారతీయ జనతా పార్టీకి కంచుకోట అయిన ఇండోర్‌లో పాగా వేయాలని ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ అక్కడి నుంచి అరుణ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. బీజేపీ ఎంపీ, ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ అయిన సుమిత్రా మహాజన్‌కు ఇండోర్‌లో గట్టి పట్టు ఉంది.

అక్కడ ఆమెను ఢీకొట్టి గెలవడం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. ఇప్పటికి ఎనిమిది సార్లు అక్కడ కాంగ్రెస్ పరాజయం పాలైంది. దీంతో ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలగా ఉన్న హస్తం పార్టీ అరుణ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.

అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టడం లేదు? : సిద్ధరామయ్య



బెంగళూరు : భారతీయ జనతా పార్టీకి గురువారం కాంగ్రెస్ గట్టి సవాల్ విసిరింది. కర్నాటక ప్రభుత్వాన్ని నడిపేందుకు తగిన ఆధిక్యం జేడీఎస్- కాంగ్రెస్ కూటమికి లేదని బీజేపీ భావిస్తే, అవిశ్వాస తీర్మానం ఎందుకు ప్రవేశపెట్టడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రశ్నించారు. గురువారం శాసన సభ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి కుమార స్వామి ప్రభుత్వం మైనారిటీలో పడిందని ఆరోపించారు. సభలో గందరగోళం సద్దుమణగకపోవడంతో శుక్రవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. సిద్ధరామయ్య మాట్లాడుతూ, 'అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించనివ్వండి. వారిని నిరోధిస్తున్నది ఏమిటి? మేము శాసన సభ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. వారందరూ (నలుగురు అసమ్మతి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు) శుక్రవారం వస్తారు. బడ్జెట్‌ను శుక్రవారం ప్రవేశపెడతాం. ప్రభుత్వానికి ఆధిక్యం ఉంది' అని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా పాల్గొనాలని సిద్ధరామయ్య విప్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యద్యూరప్ప మాట్లాడుతూ, వారికి (కుమార స్వామి నేతృత్వంలోని జేడీఎస్-కాంగ్రెస్ కూటమికి) ఆధిక్యం లేదు.

ప్రభుత్వంలో కొనసాగే నైతిక హక్కు వారికి లేదు. మా నిరసనను శుక్రవారం కొనసాగిస్తాం' అని చెప్పారు.


వోట్ల కోసం పాట్లు

అసోంలో వరాల వర్షం కురిపించిన బీజేపీ



గువాహటి : త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ వోటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడుతూ, తాయిలాలను ప్రకటిస్తుంటే, అసోం భారతీయ జనతా పార్టీ మరో అడుగు ముందుకు వేసి వరాల వర్షం కురిపించింది. పేద అమ్మాయి పెళ్లికి రూ. 38 వేలు విలువ చేసే బంగారాన్ని కానుకగా ఇస్తామని పార్టీ రాష్ట్ర నేత, ఆర్థిక శాఖ మంత్రి హిమంత బిశ్వ శర్మ తెలిపారు. టెన్త్‌లో ఫస్ట్ క్లాస్ సాధించిన అమ్మాయిలకు ఈ-బైక్‌లను కానుకగా ఇస్తామని తెలిపారు. అమ్మాయి చదువు కోసం రూ. 50 వేలు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలోని కళాకారులు, క్రీడాకారులకు ఒక్కొక్కరికీ రూ. 50 వేల ఇన్సెంటివ్‌ను, 45 ఏళ్ల లోపు వయసున్న వితంతువులకు రూ. 25 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చారు. పాడుబడిన ఆలయాల మరమ్మతులకు రూ. 10 లక్షల చొప్పున గ్రాంట్ ఇస్తామని కూడా వరమిచ్చారు.

థ్యాంక్యూ మోడీజీ : అనిల్ కపూర్



ముంబయి : సినీ పరిశ్రమను ముప్పుతిప్పలు పెడుతున్న పైరసీని మట్టుబెట్టేందుకు సినిమాటోగ్రఫీ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల బాలీవుడ్ హర్షం వ్యక్తం చేసింది. సినిమాలను అనధికారికంగా రికార్డు చేయడం, డూప్లికేషన్‌కు పాల్పడడంపై కఠిన చర్యలు తీసుకునేలా సవరణ బిల్లును కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని పలువురు బాలీవుడ్ ప్రముఖులు, ఇతర సినీ పరిశ్రమలకు చెందిన సెలబ్రిటీలు స్వాగతిస్తున్నారు. సినిమాటోగ్రఫీ చట్టానికి ప్రతిపాదిత సవరణలతో పరిశ్రమ రాబడి పెరిగి, పెద్ద ఎత్తున పరిశ్రమలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పైరసీకి వ్యతిరేకంగా కీలక అడుగులు పడతాయని బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ ట్వీట్ చేశారు. ఈ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేయడంపై అనిల్ కపూర్ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ గతంలో తాను ప్రధానితో భేటీ అయిన ఫోటోను పోస్ట్ చేశారు.

'కొన్ని సందర్భాల్లో ఓటమి కూడా అవసరమే'

న్యూఢిల్లీ : మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా కివీస్‌తో జరిగిన తొలి టీ20లో భారత్ ఓటమి పాలవడంపై టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ స్పందించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 80 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేయగా, భారత్ 139 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత్ ఓటమిపై గవాస్కర్ మాట్లాడుతూ.. భారత్ జట్టు గెలుపునకు ఓటమి కూడా అవసరమేనన్నాడు. అప్పుడే వాటి నుంచి పాఠాలు నేర్చుకుంటారని పేర్కొన్నాడు. టీ20లో న్యూజిలాండ్ ఎలా ఆడుతుందో భారత్ ఇప్పటికే ఓ అంచనాకు వచ్చింది కాబట్టి ప్రపంచకప్‌లో ఆ జట్టుతో ఆడేటప్పుడు భారత్ అప్రమత్తంగా ఉంటుందన్నాడు. టీ20 సిరీస్‌ను కూడా టీమిండియా గెలుచుకోవాల్సిన అవసరం ఉందన్న గవాస్కర్.. అలా జరగకున్నా తాను నిరుత్సాహపడబోనన్నాడు.



గెలిస్తే.. సమం
ఓడితే సమర్పణం...



- న్యూజిలాండ్‌తో నేడు రెండో టీ20 ఆడనున్న భారత్
- ఖలీల్ అహ్మద్, కృనాల్ పాండ్యాలపై వేటుకు ఛాన్స్
- సిద్ధార్థ్ కౌల్, కుల్దీప్‌లకు చోటుపై సమాలోచనలు
- ఈ రోజు ఉదయం 11.30కి మ్యాచ్ ప్రారంభం



ఆక్లాండ్ : న్యూజిలాండ్‌తో తొలి టీ20లో ఘోర పరాభవాన్ని చవిచూసిన టీమిండియా.. ఇప్పుడు రెండో టీ20 పోరుకు సిద్ధమైంది. న్యూజిలాండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ సాధించాలనే లక్ష్యంతో పోరుకు సమాయత్తమైన భారత్ జట్టుకు శుభారంభం లభించలేదు. తొలి మ్యాచ్‌లో 80 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలై సిరీస్‌లో వెనుకబడింది. ఇది మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కావడంతో టీమిండియా బరిలో ఉండాలంటే కచ్చితంగా రెండో మ్యాచ్‌లో గెలవాల్సిన పరిస్థితి. రేపు(శుక్రవారం) భారతకాలమాన ప్రకారం ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఉదయం గం.11.30ని.లకు ఆరంభం కానుంది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా జరుగనున్న రేపటి మ్యాచ్‌లో ఇరు జట్లు గెలుపుపై దృ‌ష్టి సారించాయి. ఒకవైపు సిరీస్‌ను ఇక్కడ కొట్టేయాలనే కసితో కివీస్ సిద్ధమవుతుండగా, మ్యాచ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ కోల్పోకూడదనే భారత్ భావిస్తోంది.

మార్పులు తప్పవా?

తొలి టీ20లో ఎనిమిది మంది బ్యాట్స్‌మెన్‌తో భారత్ పోరుకు సిద్ధమైనప్పటికీ కనీసం పోరాడటంలో విఫలమైంది. కివీస్ సాధించిన స్కోరును చూసి భయపడ్డారో లేక బ్యాటింగ్ విభాగం బలంగా ఉందని ఎవరికి వారే భావించారో కానీ ఓవరాల్‌గా చేతులెత్తేశారు భారత క్రికెటర్లు. దీనిపై కెప్టెన్ రోహిత్ శర్మ సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు కూడా. తుది 11మందిలో 8 మంది బ్యాట్స్‌మెన్ ఉండటాన్ని ప్రధానంగా ప్రస్తావించాడు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో కొండంత లక్ష్యాన్ని కూడా సునాయాసంగా ఛేదించవచ్చు అనుకుంటే మొత్తంగా విఫలం కావడంపై రోహిత్ ఆందోళన వ్యక్తం చేశాడు. దాంతో రెండో టీ20కి భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఖలీల్ అహ్మద్, కృనాల్ పాండ్యాలను తప్పించే అవకాశాలు కనబడుతున్నాయి. వీరి స్థానాల్లో చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, సిద్ధార్థ్ కౌల్‌ను టీమిండియా మరొకసారి పరీక్షించనుంది. ఈ ముగ్గురిలో సిద్ధార్థ్ కౌల్, కుల్దీప్ యాదవ్‌లు తుది జట్టులో ఆడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

సీఫెర్ట్‌కు వ్యూహ రచన చేశారా?

కివీస్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ ఈ సిరీస్‌కు దూరం కావడంతో తుది జట్టులో చోటు దక్కించుకున్న టీమ్ సీఫెర్ట్... ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. 43 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్‌లతో 84 పరుగులు చేసి కివీస్ భారీ స్కోరు బాటలు వేశాడు. ఈ తరుణంలో రేపటి మ్యాచ్‌కు సీఫెర్ట్‌ను తొందరగా పెవిలియన్‌కు పంపించకపోతే భారత్ మరొకసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. కాగా, ఈ సిరీస్‌లో మ్యాచ్‌కు మ్యాచ్‌కు మధ్య సమయం తక్కువగా ఉండటంతో కివీస్ బ్యాటింగ్ ఆర్డర్‌పై భారత్ ఎంతవరకూ కసరత్తు చేసిందనేది ప్రధానమైన ప్రశ్న. ఒకవైపు ఒత్తిడిలో భారత్ మ్యాచ్‌కు సిద్ధమవుతుండగా, ఫుల్ జోష్‌తో కివీస్ బరిలోకి దిగుతుంది. మరి టీమిండియా గెలిచి సిరీస్‌పై ఆశలు నిలువుకుంటుందా.. లేక ముందుగానే కివీస్‌కు సిరీస్‌ను సమర్పించుకుంటుందో చూడాలి.

తుది జట్ల వివారలు (అంచనా) – భారత్ : రోహిత్ శర్మ(కెప్టెన్), శిఖర్ ధావన్, రిషభ్ పంత్, దినేశ్ కార్తీక్, ఎంఎస్ ధోని, హార్దిక్ పాండ్యా, విజయ్ శంకర్, భువనేశ్వర్ కుమార్, చహల్, కుల్దీప్ యాదవ్, సిద్దార్థ్ కౌల్.

న్యూజిలాండ్ : కేన్ విలియమ్సన్ (కెప్టెన్), టీమ్ సీఫెర్ట్, కొలిన్ మున్రో, డార్లీ మిచెల్, రాస్ టేలర్, గ్రాండ్‌హోమ్, సాన్‌ట్నర్, స్కాట్ కుగ్లేన్, టిమ్ సౌథీ, ఇష్ సోధీ, ఫెర్గూసన్.

ఆసీస్ బౌలింగ్ కోచ్ డేవిడ్ సాకర్ రాజీనామా



సిడ్నీ : గత కొన్నేళ్లుగా ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న డేవిడ్ సాకర్ తన పదవికి రాజీనామా చేశాడు. దాదావు మూడు సీజన్ల నుంచి ఆసీస్ బౌలింగ్ కోచ్‌గా సేవలందించిన సాకర్.. జట్టును వీడే సమయం ఇదేనని భావించి వైదొలుగుతున్నట్లు తాజాగా ప్రకటించాడు. నేను ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు సేవలందించే క్రమంలో చాలా ఎంజాయ్ చేశా. మేటి బౌలర్లు ఉన్న జట్టుతో కలిసి పని చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అని సాకర్ తెలిపాడు. ఇక ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్ మాట్లాడుతూ.. తొమ్మిది నెలల నుంచి డేవిడ్ సాకర్‌తో కలిసి పని చేస్తున్నా. డేవిడ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. జట్టులో చెరగని ముద్ర వేసిన సాకర్‌కు ధన్యవా దాలు. ఆసీస్ పేస్ బౌలింగ్‌ను మరింత పటిష్టం చేయడంలో సాకర్ పాత్ర వెలకట్టలేదని. ఆసీస్ జట్టు సభ్యులతో కలిసి ఎంజాయ్ చేస్తూ అతని సుదీర్ఘ పయనం చేశాడు అని లాంగర్ తెలిపాడు. వరల్డ్‌కప్‌కు మరికొన్న నెలల సమయం మాత్రమే ఉన్న తరుణంలో డేవిడ్ సాకర్ ఆకస్మిక నిర్ణయం క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ)ను ఒక్కసారిగా డైలమాలో పడేసింది. అయితే గతంతలో ఇంగ్లండ్ బౌలింగ్ కోచ్‌గా పని చేసిన అనుభవం ఉన్న ట్రాయ్ కూలీని భారత్, పాకిస్తాన్‌లతో సిరీస్‌లకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరి ట్రాయ్ కూలీనే వరల్డ్‌కప్ వరకూ కోచ్‌గా బౌలింగ్ కొనసాగిస్తుందా..లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

అందువల్లే ఘోర పరాజయం : కృనాల్



వెల్లింగ్టన్ : మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 80 పరుగుల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిం దే. న్యూజిలాండ్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 139 పరుగులకే కుప్పకూలింది. ఈ ఓటమి తర్వాత కెప్టెన్ రోహి త్ శర్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా, బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కృనాల్ పాం డ్యా సైతం నిరాశ వ్యక్తం చేశాడు. కివీస్ బ్యాటింగ్, బౌలింగ్ ముందు సమష్టిగా విఫలమయ్యామన్నాడు. మా ఓటమికి ప్రధాన కారణం ఒత్తిడి. ప్రధానంగా న్యూజిలాండ్ స్కోరు బోర్డును చూసిన తర్వాత మాపై ఒత్తిడి నెలకొంది. ఆ ఒత్తి డితోనే బ్యాటింగ్‌లో ఘోర వైఫల్యం చవిచూశాం. ఇక్కడ క్రెడిట్ అంతా న్యూజిలాండ్‌కే ఇవ్వాలి. వారు బ్యాటింగ్‌లోనూ బౌలింగ్‌లోనూ విపరీతంగా ఆకట్టుకున్నారు. మేము వేసిన కొన్ని లూజ్ డెలివరీలు కివీస్ భారీ స్కోరు చేయ డానికి దోహదం చేశాయి అని కృనాల్ పేర్కొన్నాడు. ఇక ఫీల్డింగ్ చేస్తున్న సమ యంలో ఇక్కడ వాతావరణంతో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడ గ్గా, అటువంటిది ఏమీ లేదని కృనాల్ తెలిపాడు. వెల్లింగ్టన్ మైదానంలో ఎటు వంటి ఇబ్బందులు ఎదురు కాలేదన్నాడు. ఆడటానికి అనుకూలమైన వాతావర ణమే ఇక్కడ ఉంది. మాకు క్యాచ్‌లు పట్టే విషయంలో కూడా ఎటువంటి సమస్యలూ తలెత్త లేదు. ఆటలో క్యాచ్‌లు జారవిడచడం అనేది గేమ్‌లో భాగమే. అంతేకానీ వాతావరణం కారణం కాదు అని స్పష్టం చేశాడు. కివీస్‌తో తొలి టీ20లో ఒక వికెట్ తీసిన కృనాల్.. బ్యాటింగ్‌లో 20 పరుగులు చేశాడు.

నువ్వే నాకు స్ఫూర్తి
యజ్వేంద్ర చహల్‌తో మంధాన



వెల్లింగ్టన్ : ఇటీవల కాలంలో భారత క్రికెట్ జట్టు మ్యాచ్ ఆడిన తర్వాత స్పిన్నర్ యజ్వేంద్ర చహల్ క్రీడాకారులతో ముచ్చటిస్తున్న సంగతి తెలిసిందే. చహల్ టీవీ పేరుతో యాంకర్ పాత్ర పోషిస్తూ భారత క్రికెటర్ల ఇంటర్వ్యూలో తీసుకుంటున్నాడు. న్యూజిలాండ్‌తో నాల్గో వన్డే తర్వాత రోహిత్ శర్మను ఇంటర్వ్యూ చేసే క్రమంలో తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చమంటూ విజ్ఞప్తి చేసిన చహల్ అభిమాను ల్లో నవ్వులు పూయించాడు. నాల్గో వన్డేలో భారత్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచిన చహల్.. కోహ్లి స్థానంలో తనను పంపాలంటూ రోహిత్‌ను ఇంటర్వ్యూలో అడిగాడు. ఇదిలా ఉంచితే, తాజాగా భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెన ర్ స్మృతి మంధానాను చహల్ ఇంటర్వ్యూ చేశాడు. ప్రస్తు తం భారత మహిళల జట్టు న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో మంధానతో ముచ్చటించాడు చహల్. న్యూజి లాండ్ మహిళలతో జరిగిన తొలి టీ20లో ఓటమి పాలైన తర్వాత మంధానా బ్యాటింగ్‌పై విశ్లేషించాడు. ఈ క్రమం లోనే నా బ్యాటింగ్‌కు నువ్వే స్ఫూర్తి అంటూ చహల్‌తో మంధాన జోక్ పేల్చారు. తన బ్యాటింగ్‌ను చూసిన ఏమైనా నేర్చుకున్నారా అని చహల్ అడగగా, తడుముకోకుండా సమాధానం చెప్పారు మంధాన. అవును.. నా బ్యాటింగ్ తీరుకు నువ్వే స్ఫూర్తి. హామిల్టన్‌లో న్యూజిలాండ్ జట్టుపై నువ్వు బ్యాటింగ్ చేసిన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుం ది. నేను అప్పుడే నా గేమ్‌ను ఇంకా మెరుగుపరుచుకోవాల నుకున్నా. నేను స్ఫూర్తి పొందే క్రికెటర్లలో నువ్వు ఒకడివి. నేను బ్యాటింగ్‌కు వెళ్లే క్రమంలో నీ ఆట తీరును గుర్తు చేసుకుంటున్నా అంటూ మంధాన నవ్వులు పూయించారు.

ఐపీఎల్‌కు టీమిండియా ప్రధాన బౌలర్లలను దూరం పెట్టాలి
భారత క్రికెట్ జట్టు కోచ్ రవిశాస్త్రి కీలక నిర్ణయం



బెంగళూరు : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 12వ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సీజన్ కోసం వేలం కూడా నిర్వహించారు. కానీ బీసీసీఐ ఇంకా పూర్తి షెడ్యూల్ వివరాలను వెల్లడించలేదు. అయితే ఈ ఏడాది మే 30 వ తేదీ నుంచి ఇంగ్లండ్, వేల్స్ వేదికగా జరిగే ప్రపంచకప్‌ని దృష్టిలో పెట్టుకొని టీం ఇండియా కోచ్ రవిశాస్త్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. టీం ఇండియా ప్రధాన బౌలర్లలను ఈ ఐపీఎల్ సీజన్ నుంచి దూరం పెట్టాలని అనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటన నుంచి భారత్ తిరిగి వచ్చాక.. భారత్ మళ్లీ ఆస్ట్రేలియాతో స్వదేశంలో తలపడనుంది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఐపీఎల్ ప్రారంభమవుతుంది. అయితే ప్రపంచకప్‌కి ముందు జరిగే ఈ లీగ్‌లో పాల్గొని ఆటగాళ్లు గాయాలపాలు అయితే.. ప్రపంచకప్‌లో జట్టు ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుంది. దీంతో ఐపీఎల్ ఫ్రాంచైజీలతో చర్చలు జరిపి.. కొందరు ఆటగాళ్లను ఐపీఎల్‌లో కొన్ని మ్యాచుల్లోనే పాల్గొనేలా ఒప్పించేందుకు శాస్త్రి చర్యలు మొదలుపెట్టారు. ముఖ్యంగా విదేశాల్లో అద్భుతంగా రాణిస్తున్నపేసర్లు భువనేశ్వర్, బుమ్రా, షమీలను ప్రపంచకప్‌కి కీలకంగా భావిస్తున్నారు. ఐపీఎల్ భారత ఆటగాళ్లు ఫాం కోల్పోకుండా.. కొన్ని మ్యాచుల్లోనే పాల్గొనేలా మేం ఫ్రాంచైజీలు, కెప్టెన్ల ఒప్పించే ప్రయత్నం చేస్తాము. ప్రపంచకప్‌లో రాణించాలంటే.. ఆటగాళ్లకి కచ్చితంగా విశ్రాంతి అవసరము. ఫ్రాంచైజీలకు ఆటగాళ్లపై పడుతున్న ఒత్తిడి గురించి వివరిస్తాం. ఆటగాళ్లని కూడా కొన్ని మ్యాచుల్లోనే పాల్గొని.. తగిన విశ్రాంతి తీసుకోమని మేం చెబుతాము అని శాస్త్రి తెలిపారు.

విండీస్ విధ్వంసకారి మళ్లీ వస్తున్నాడు



కింగ్‌స్టన్ : వెస్టిండీస్ డాషింగ్ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ మళ్లీ తమ దేశ జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. వన్డే జట్టుకు విండీస్ బోర్డు అతడిని ఎంపిక చేసిం ది. ఇంగ్లండ్‌తో జరగనున్న మొదటి రెండు వన్డేల్లో అతడికి చోటు దక్కింది. గేల్ చివరిసారిగా గతేడాది జూలైలో బంగ్లా దేశ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఆడాడు. తర్వాత మళ్లీ ఇప్పుడు జట్టులో స్థానం సంపాదించాడు. టి20ల్లో రాణించిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ తొలిసారిగా వన్డే సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఈ నెల 20 నుంచి బార్బడోస్‌లో విండీస్– ఇం గ్లండ్ వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. దాదావు ఏడు నెలల త ర్వాత వన్డే జట్టులో ఆడనున్న గేల్‌పైనే అందరి దృష్టి నెలకొంది.

విండీస్ వన్డే జట్టు వివరాలు

జాసన్ హోల్డర్ (కెప్టెన్), ఫాబియల్ అలెన్, దేవేంద్ర బిషూ, డారెన్ బ్రావో, క్రిస్ గేల్, హేట్‌మేయర్, షాయ్ హోప్, ఎవిన్ లూయిస్, ఆష్లే నర్స్, కీమో పాల్, నికోలస్ పూరన్, రొవ్‌మాన్ పావెల్, కీమర్ రోచ్, ఒషానె థామస్.



దినేశ కార్తీక్‌ను ఓపెనర్‌గా తీసుకోండి

న్యూఢిల్లీ : ఇప్పటికే భారత క్రికెట్ జట్టు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లకు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌లు ఓపెనర్లగా సేవలందిస్తుండగా, మూడో ఓపెనర్‌గా దినేశ్ కార్తీక్‌ను పరీక్షించాలని దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. అది కూడా వరల్డ్‌కప్‌లో మూడో ఓపెనర్‌గా దినేశ్ కార్తీక్‌కు అవకాశం ఇవ్వాలని సూచించాడు. ప్రస్తుతం పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రెగ్యులర్ కీపర్‌గా ఎంఎస్ ధోని ఉన్న నేపథ్యంలో దినేశ్ కార్తీక్ వరల్డ్‌కప్ స్థానం అంతంత మాత్రంగా ఉంది. ఒకవైపు రిషభ్ పంత్ నుంచి కూడా పోటీ నెలకొన్న తరుణంలో దినేశ్ వరల్డ్‌కప్ బెర్తుపై టీమిండియా తర్జన భర్జనలు పడుతోంది. అయితే దినేశ్ కార్తీక్‌ను వరల్డ్‌కప్ జట్టులో చోటు కల్పిస్తూనే ఓపెనర్‌గా పరీక్షించాలని గావస్కర్ పేర్కొన్నాడు. నేను వరల్డ్‌కప్‌లో దినేశ్ కార్తీక్‌ను మూడో ఓపెనర్‌గా చూడాలనుకుంటున్నా. వరల్డ్‌కప్‌లో ఇద్దరు రెగ్యులర్ ఓపెనర్లకు సాయంగా మరొకర్ని జట్టు అట్టిపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు దినేశ్ కార్తీక్ సరైన వాడనేది నా అభిప్రాయం. టెస్టుల్లో ఓపెనర్‌గా దినేశ్ సేవలందించడాన్ని గతంలో చూశాం. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పలు సందర్భాల్లో మ్యాచ్ ఫినిషర్‌గా దినేశ్ ఆట తీరును కూడా వీక్షించాం. వీటిని దృ‌ష్టిల్లో పెట్టుకుని వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నీలో దినేశ్ కార్తీక్‌ను మూడో ఓపెనర్‌గా రిజర్వ్‌లో పెట్టుకోవడమే ఉత్తమం అని గావస్కర్ తెలిపాడు.

హైదరాబాద్‌లో ఇద్దరు క్రికెట్ బుకీల అరెస్టు

హైదరాబాద్ : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు బుకీలను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 3.83 లక్షలు స్వా దీనం చేసుకున్నారు. కొంపల్లికి చెందిన ఓ ఎలక్ట్రీషియన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నాడు.

ఈ నెల 3న ఆస్ట్రేలియాలో జరిగి న టీ20 క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి బెట్టింగ్ నిర్వహించారు. అందులో రావాల్సిన డబ్బు కోసం మంగళవారం రాత్రి చిరాగ్ అలీలేన్‌లోని గ్రీన్‌బావర్చి హోటల్ వద్ద వేచి ఉన్నాడు. సమాచా రం అందుకున్న పోలీసులు దాడిచేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ. 2 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కాప్రాలో బేకరీ నిర్వహిస్తూ సికింద్రాబాద్‌లో నివసిస్తున్న రోమిత్ ఉమాని (25) వద్ద తాను సబ్ బుకీగా పనిచేస్తున్నట్లు విచారణలో అజీజ్ అలీ తెలిపాడు. పోలీసులు రోమిత్ ఉమానిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి రూ.1.83 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన బుకీ బోయిన్‌పల్లికి చెందిన హాఫీజ్ అని, అతడు పరారీలో ఉన్నాడని ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.